విద్ధసాలభంజిక.

(రాజశేఖర కవికృతము.)

కైలాసవాసి

జనమంచి వేంకటరామయ్యశాస్త్రికర్తృకము.

మొదటికూర్పు
2000 ప్రతులు.

Prescribed as Part II Drama for Intermediate Examination 1942 by the Andhra University, Vide fort st George Gazette dated 26-3-40.

***Sole Agent*·**
K. SUBRAHMANYAM.
Rajahmundry.

అ 15.

ఓమ్!

నమయనుచు మ్రొక్కి యిటు పూ
ర్వమహాకవులకుఁ బడయఁగఁ బ్రార్థింతుమిఁకన్
విమలయును, నాత్మకళయును
నమృతాకృతియు నయి యొప్పు నవ్వాణీకృపన్!

విద్ధసాలభంజిక

—: ఈ నాటికలోని పాత్రలు :—

విద్యాధరమల్లుడు—రాజు
భాగురాయణుడు—మంత్రి
చారాయణుడు—విదూషకుడు
హరదాసుడు—మంత్రిశిష్యుడు
దూత. ప్రతీహారి. మొదలైనవారు



దేవి—పట్టమహిషి
మేఖల—దేవిపరిచారిక
మృగాంకావళి, కువలయమాల } నాయికలు
బ్రాహ్మణి—విదూషకునిభార్య
కురంగిక, తరంగిక, విచక్షణ, సులక్షణ } చేటికలు

ప్రవేశిక



ప్రసిద్ధకవులున్నూ, యశశ్శరీరులున్నూ, అయిన శ్రీ జనమంచి వేంకటరామయ్యగారు, ఆంధ్రీకరించిన విద్ధసాలభంజికను గీర్వాణభాషలో రచించినకవి రాజశేఖరుడు ఇతడు సంస్కృత వాఙ్మయంలో రూపక రచయితగానేకాక కావ్యమీమాంస అనే ప్రసిద్ధ సాహిత్యగ్రంథం రచించి, విఖ్యాతాలంకారికులలో పరిగణింపబడినవాడు <u>బాలరామాయణము బాలభారతము కర్పూరమంజరి విద్ధసాలభంజిక అనేవి ఇతని రూపకాలు</u> ఈరూపకాలలో "<u>విద్ధసాలభంజిక</u>" నాటిక నాటికలో ధీరలలితుడు నాయకుడుగా ఉండవలెననీ, శృంగారము ప్రధాన రసముగా వర్ణించవలెననీ, నాలుగంకములే ఉండవలెననిన్నీ ముగ్ధను నాయికగా కూర్చవలెననీ — ఇంకా ఇత్యాది లక్షణాలు కొన్ని ముఖ్యముగా వర్ణించవలసినవనీ, లక్షణకర్తలైన ఆలంకారికులు నిర్ణయించారు

రాజశేఖరుడు క్రైస్తవశకం ౯ వ శతాబ్ది అంత్యభాగంలోనూ, ౧౦ శతాబ్ది ప్రారంభంలోనూ, జీవించిఉన్నవాడు ఈకవి కర్పూరమంజరిలో తాను కన్యాకుబ్జ ప్రభువైన మహేంద్రపాలునికి ఆచార్యత్వం వహించినట్లు వర్ణించుకొన్నాడు మహేంద్రపాలుడు క్రైస్తవశకం ౯౦౭ ప్రాంతంలో రాజ్యం పరిపాలించినట్లు చరిత్ర నిదర్శనాలు ఉన్నాయి తరువాత కలచురివంశీయుడున్నూ, త్రిపురీ ప్రభువున్నూ, అయిన యువరాజ కేయూరవర్షుని సభలో విద్ధసాలభంజిక ప్రదర్శింపయినట్లు తెలుస్తుంది. పిమ్మట, అసమగ్రంగా లభించిన బాలభారతంలో, మహేంద్రపాలుని అనంతరం రాజ్యంచేసిన మహీపాలుని ఆజ్ఞానుసారం ఆనాటకం రచించినట్లు, కవి ప్రకటించుకొన్నాడు ఈమహీపాలుని శాసనాలు క్రైస్తవశకం ౯౧౪ నుండి మనకు లభిస్తున్నాయి కాబట్టి, పైకారణాలచేత, రాజశేఖరుడు ౧౦ వ శతాబ్ది ఆరంభంలో జీవించి ఉండవచ్చునని సంస్కృత

వాఙ్మయ * చరిత్రకారుడైన A. Berriedale keith పండితుని అభిప్రాయము.

మనకు తెలిసినంతవరకు, అశ్వఘోష మహాకవి మొదలు "అనర్ఘరాఘవము" వరకూ, సంస్కృతవాఙ్మయంలో ఉత్కృష్ట రూపకాలు వెలిశాయి తరువాత దేశభాషల అభివృద్ధి వల్లగాని, విదేశీయాక్రమణవల్ల దేశంలో ఏర్పడిన అశాంతివల్లగాని, క్రమంగా సంస్కృతరూపకాలలో జీవం సన్నగిల్లిన ౯ వ శతాబ్దం మధ్యభాగంలో ఉన్న మురారికవి అనర్ఘరాఘవం తోనే, అనుకరణమూ, కేవల పాండిత్య ప్రదర్శనమూ రూపకాలలో ప్రారంభమైనాయి కవులు రూపక స్వరూపమూ, ఆదర్శమూ మరచి, అలంకార గ్రంథాలే లక్ష్యంగా ఉంచుకొని, నిర్జీవమైన రూపక రచన ప్రారంభించారు.

మురారికవి తరువాత ఉద్భవించిన రాజశేఖరుని రూపకాలలో కూడా కథా సంవిధానంలోనూ, కూర్పులోనూ, ఉత్కృష్టనైపుణి ఏమీ గోచరించదు మొత్తంమీద రూపకరచనలో అతనికి స్వాతంత్ర్యప్రతిభ లేదన్నమాట వాస్తవము విద్ధసాలభంజికలో అంతటా రత్నావళీ మాళవికాగ్నిమిత్రాల అనుకరణాలు అన్ని విషయాలలోనూ, గోచరిస్తాయి పాత్రస్వభావోన్మీలనము అతనికి తెలియదన్నా సాహసంకాదు నాటికలో పాత్రలన్నీ, సామాన్యంగా, యంత్రప్రతిమలవలె చైతన్యరహితంగా కదులుతూ ఉంటాయి కవిమాత్రం ఆలంకారికుల నాటికాలక్షణం ఏమరకుండా అనుసరించినమాట నిశ్చయము

కాని రాజశేఖరకవి కవనంలోమాత్రం సౌందర్యం లేదనలేము. శైలి లలితలలితంగా ఒయ్యారంతోనూ తూగుతోనూ, నడుస్తుంది. వర్ణనలు మనోహరంగానూ కొన్నిపట్ల సహజంగానూ ఉంటాయి.

* "Sanskrit Drama" Page 232.

క్షేమేంద్రకవి అన్నట్లు శార్దూలవిక్రీడితం నడిపించడంలో అతడు సిద్ధహస్తుడు ఇంకా వసంతతిలకాదివృత్తాలలో కూడా అతని ప్రత్యేక పుణ్యం కనబడుతుంది క్వాచిత్కంగా పాత్రమనోవృత్తికూడా విస్పష్టంగా వర్ణించగలడు ప్రధానంగా కావ్యమీమాంసా రచనవల్ల అతనికి స్థిర యశస్సు లభించినా, రూపకాలలోని కవితాసౌందర్యంచేత, సంస్కృతవాఙ్మయంలో కవికి ఒకవిశిష్టస్థానం ఏర్పడినదని మనం అంగీకరించకతప్పదు.

అనువాదకులు శ్రీజనమంచి వేంకటరామయ్యగారు. ౧౮౭౩వ సంవత్సరంలో జన్మించినవారు వారికవితారీతి ముఖ్యంగా నవయుగం వైపు అభిమానించినా వీరేశలింగయుగచిహ్నాలముద్ర వారిలో గోచరిస్తుంది వీరేశలింగయుగంలోని కొందరుప్రఖ్యాతకవులవలెనే. ఆయన కూడా మొదట అనువాదరచనతో తమయశోహర్మ్యం నిర్మించదలచి నట్లు కనబడుతుంది మొట్టమొదట వారిలేఖిని భవభూతిమహాకవి మాలతీ మాధవం అనువాదంలో ఆరితేరింది పిమ్మట ౧౯౦౬లో—'ప్రౌఢనిర్భర వయఃపరిపాకంలో'—వారు రాజశేఖరుని విద్ధసాలభంజిక అనువదించారు. ప్రథమముద్రిత ఈ నాటికానువాదము బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహ పంతులుగారి "[illegible]" పత్రికలో ప్రకటింపబడ్డది వెంటనే భవభూతి మహాకవి "ఉత్తరరామచరితము" ఆంధ్రీకరణం ప్రారంభించినట్లున్నూ అనువాదరచనలో క్రమంగా అరుచిజనించ అదితాత్కాలికంగా విరమించు కొని తరువాత అనువదించినట్లున్నూ ౧౯౨౩లో ప్రకటించిన "నవ కుసుమాంజలి" పీఠికవల్ల మనకు తెలుస్తూ ఉంది

సరిగా ఆకాలంలోనే వారిలేఖిని ఎక్కువగా నవ్యవైఖరిలో నృత్యం చేసినట్లు కనబడుతుంది "నవకుసుమాంజలి"లో ఖండకావ్యాలన్నీ క్రమ క్రమంగా ఆకాలానికి సమీపంలో వ్రాసినవే ఆసమయంలోనే సమగ్రంగా అనువదించిన వారి "ఉత్తరరామచరితము" ఇప్పటికీ అప్రకటితంగానే ఉండిపోయింది ఆ ఆంధ్రీకరణం వారు చదువుతూవుండగా వినేభాగ్యం ఒకప్పుడు నాకు కలిగింది. అది ఈ పాటికే ప్రకటింపవలసిన ఆంధ్రీ

కరణము అప్పుడే వారు "మేఘదూతం" కూడా భాషాంతరీకరించారు అప్రకటితంగానే ఉండిపోయింది. ఆసమీపకాలంలోనే నూతనఫణితిలో కావ్యమార్గంలోను, రూపకమార్గంలోనూ. వారు స్వతంత్రకృతినిర్మాణం చేయువలెనని సంకల్పించి, కొన్నిరచనలు కూర్చి. ధన్యులైనారు. కాని ంకాశలోనే కైలాసవాసులయిన వారి వాఙ్మయమనోరథాలు, చాలావరకు సంకల్పాకారంలోనే ఉండిపోయాయి

సామాన్యంగా కవులలోనైనా వ్యక్తులలోనైనా, నలభై సంవత్సరాల వయఃపరిమితివరకు స్వీకరించిన సంస్కారాల ప్రతిముద్రలే ఆజీవితాంతమూ, గోచరిస్తూ ఉంటాయి ఆయనవార్ధక్యంలో కొన్నిపట్ల వాఙ్మయ విప్లవవాదులైనధీరులు వీరేకయుగంలో జన్మించినవారైనా, తమయుగంలోనూ, నవ్యయుగంలోనూ, ఉండేగుణాగుణాలను విశతంగా గ్రహించిన ద్రష్టలు "నవకుసుమాంజలి"లో వారి అమూల్యవాఙ్మయాభిప్రాయాలన్నీ ఆటవెలదులలోనూ, మధురగీతికలోనూ, ఏర్చి కూర్చారు ఆఅభిప్రాయాలతోఅన్నింటితోనూ మనం ఏకీభవించలేకపోయినా వానిలో అంతటా వారి సునిశితకవితాదృష్టి గోచరిస్తుంది

అన్యభాషచదివి ఆనందించలేని చదువరులకు మూలకావ్యంలోని సౌందర్యం సాక్షాత్కరింపచేయడమే అనువాదకుని ఆదర్శధర్మము. నేటి కాలపు ఆంగ్లేయభాషలోని భాషాంతరీకరణాలన్నీ ఈఆదర్శంకలవే. కాని ఆంధ్రుల పురాణానువాదాలు సగంఅనుకరణాలు, సగం స్వీయకృతులున్నూ దీనివల్ల మూలకారుని గుణాగుణాలనూ, అనువాదకుని గుణాగుణాలనూ తూచి నిర్ణయించడం దుష్కరం అవుతుంది కనుకనే ముఖ్యంగా భారతాంధ్రీకరణంలో ఈసమస్య మరీక్లిష్టతరమైపోయింది మూలకారుడున్నూ, అనువాదకుడున్నూ, సమానమైన కవితా సామర్థ్యం కలవారైనప్పుడు ఇక చెప్పనే అక్కరలేదు.

సుప్రసిద్ధ సంస్కృతనాటకాలను అనువదించిన ప్రబుద్ధకవుల ఆంధ్రీకరణాలు మూలదృష్టితో విమర్శించి నప్పుడు కేవలం ఛాయా మాత్రంగానే ఉంటాయి అభిజ్ఞానశాకుంతలం అనువదించిన పిల్లల మర్రి పినవీరభద్రకవి కాళిదాసకృతినుండీ, వ్యాసమహాభారతంలోనుండీ, ఇష్టమువచ్చిన కథాభాగాలు సేకరించుకొని తనప్రబంధం కలగూరగంపగా కూర్చుకొన్నాడు. "విద్ధసాలభంజిక" ౧౪వ శతాబ్దంలో మంచన రచించిన ఆంధ్రీకరణంకూడా పైతరగతికే చెందుతుంది కేయూరబాహుచరిత్ర లో మంచన పాత్రల నామరూపాలు పూర్తిగా మార్చివేసి, తన ప్రబంధం, మననాటికను ఆంధ్రీకరణం అవును కాదో అన్నంతవరకు ప్రబంధ మార్గంలో కావ్యం కూర్చుకొన్నాడు. అయితే ప్రబంధకవులు తమరచన లను కేవలానువాదాలుగా ఉద్దేశింపలేదేమో అని అనుకోవలసి ఉంది. కాని ఆ ఆంధ్రీకరణం ఎంతవరకు సముచితమైనది అన్నప్రశ్న అప్పటికీ నిలిచేఉంటుంది.

సంస్కృతరూపకాలలో కవులు పాత్రోచితములైనభాషలు వాడే వారు కానిప్రబంధకవుల అనువాదాలలోనూ, ఇటీవల వీరేశలింగయుగం లోవారి కొన్ని ఆంధ్రీకరణాలలోనూ, అనువాదకులు ఈపాత్రోచితభాష వాడవలెనని ఉద్దేశించినట్లే కనబడదు. కారణము వారిగ్రాంధికభాషా"వే శమేమో' శ్రీ వేంకటరామయ్యగారుకూడా, పాత్రోచితభాషాంతరీకరణం చేయలేదుగాని ప్రాకృతానువాదాలపట్ల వ్యావహారికభాషాసమీపంలో ఉన్న గ్రాంధికభాషవాడవలెనని ప్రయత్నించినట్లు కనబడుతుంది,

కాని మూలనాటికలో ఉన్న రెండువాక్యాలుమాత్రం ఆయనఆంధ్రీ కరించకుండానే విడిచివేశారు. మూలంలో ప్రథమాంకములోని ౨౬ వ -శ్లోకం పిమ్మట—

* రాజా। సఖే! సంస్కృతేపి ప్రగల్భసే,
విదూషక తుమంపి అహ్మారిస జణ జోగ్గే
పాఠ ఉగ్గాగ్గే పవృత్తోసి"

అనే వాక్యాలకు అనువాదం కనబడదు వారు పాత్రోచిత భాషాను వాదం చేయకపోవడమే దీనికి కారణమని మనం ఊహించవలసి ఉం టుంది ఇంకా కొన్నిపదాలకు ఆంధ్రంలో అనుయోవమైన పదాలు దొరకక పోవడం వలనే కాబోలు— దుర్గ్రాహ్యములయినా కొన్నిమూల పదాలే ఆయన అనువాదంలో వ్యవహరించారు

ఈలాంటివే ఇంకా ఒకటో రెండో పదాల అనువాదంలో ఉన్న దొస గులు విడిచివేస్తేమొత్తంమీదఅయిన నాటికానువదం సర్వాంగసుందరంగా రచించి కృతార్థులైనారు శ్రీవేంకటరామయ్యగారు తమ ఆంధ్రీకరణానికి ప్రబంధకవులను గాక— పాశ్చాత్యులనే ఆదర్శంగా స్వీకరించి ఉందడం వల్ల, సంస్కృతానభిజ్ఞులకుకూడా రాజశేఖరుని కవితామాధుర్యం రుచి చూపించి కృతకృత్యులైనారు. ఒకప్పుడు మూలశ్లోకాల రసమాధుర్యం నాలుగుపాదముల పద్యాలలో రావడం దుష్కరమైనప్పుడు ౫వ పాదం వ్రాయడానికి కూడా వారువెనుదీయలేదు.

రాజశేఖరకవి సంస్కృతవాఙ్మయం చరమావస్థలో ఉదయిం చినవాడు శ్రీజనమంచి వేంకటరామయ్యగారు ఆంధ్రవాఙ్మయంలో నవ్య వసంతోదయ ప్రారంభంలో ఉద్భవించినవారు. అందుచేతనే సంస్కృత నాటికలో లేని ఒకవిధమైన నవ్యసౌందర్యం వీరి అనువాదంలో అంతటా

* అనువాదం రాజు చెలికాడా! నీవు సంస్కృతమందును ప్రగ ల్భుడవే సుమా!

విదూషకుడు నీవున్నూ మావంటివారికి తగిఉన్న ప్రాకృతమార్గ లోనే ప్రవర్తించితివే!

మెరుస్తూ ఉంటుంది లలితపదబంధంలో మేటియైన రాజశేఖరుని కవి
తకుకూడా ఆయన, సున్నితమైనశైలిలో మెరుగుపెట్టినట్లు విస్పష్టంగా
గోచరిస్తుంది ముఖ్యంగా రాజశేఖరుని మధురప్రాకృత వృత్తాలకు వాడు
తీయని ఉత్సాహాదివృత్తాలు వాడి ఎన్నోతెచ్చారు మృదులమైన సంస్కృత
రచనలోనూ అచ్చతెనుగుఛందాలకూర్పులోనూ కొన్నిపట్ల సంస్కృ
తాంధ్ర మిశ్రశైలిలోనూ వారిరచనం నన్నయభట్టారకుని శైలినిస్మరింప
జేస్తుంది

ఉదాహరణకుమాత్రం రెండు మూడుపద్యాలు

"ఆమందమణినూపుర క్వణన చారుచారక్రమం
ఝణఝ్ఝణిత మేఖలాక్వణిత తారహారచ్ఛటం
ఇదం తరళకంకణావళి విశేష వాచాలితం
మనోహరతి సుభ్రువః కిమపి కందుక క్రీడితమ్"

అం ౨ శ్లో ౭

కవిరాజ విరాజితము

మణిమయనూపుర ఝల్లిలశబ్దిత మంజులచారిపదక్రమముం
ఝణఝణనాద వినోదలసద్రశనాగళదుజ్జ్వలహారమునున్
ప్రణుత తరోచ్చల కంకణఘల్లిల రావవిశేషమనోజ్ఞమునై
ప్రణయిని కందుకకేళి హరించెడు బట్టి మదీయమనంబునహో.

కథం 'తలతాస్ఫాలిత శుక్తిసంపుటోన్ముక్త మౌక్తికచ్ఛాయాః
విరమంతు తవధౌతాంజనా నయనయోః బాష్పకణాః

అం ౨ శ్లో ౧౫

"చెలువలో కొత్తగాఁ జటిలింపఁబడిన
చెలువంపు ముత్తెంపుఁ జిప్పలనుండి
రాలు ముత్తెములట్లు గ్రాలునశ్రువుల
వాలుగన్నులనుండి వలదు రాల్పంగ"

"సౌధాదుద్విజతే, త్యజత్యుపవనం, ద్వేష్టి ప్రభామైందవీం
ద్వారాత్త్రస్యతి చిత్రకేళిసదనో వేషం విషం మన్యతే
ఆస్తే కేవలమబ్జినీకిసలయప్రస్తారశయ్యాతలం
సంకల్పోపనమత్త్వదాకృతిరసాయత్తేన చిత్తేన సా॥

అం ౩ శ్లో ౨

ఉ "ఆడదు పూవుఁదోఁట గొనియాడదు వెన్నెలతేట బోటులం
గూడదు కేళిమండపము గుమ్మమువంకను దొంగిచూడమన్,
వేడదు వేషపోషణము, వీడదు కెంజిగురాకుపాన్పు, బూఁ
బోఁడి తదీయనవ్యమృదుమోహనవేషవిభావనారతిన్"

ఇంకా వారివృత్తవైచిత్రికి సంస్కృతాంధ్ర శైలీమాధుర్యానికీ ఉదాహరణలు ఈయవచ్చును, గాని కేవలం విస్తరభీతివల్ల విరమింప వలసివచ్చింది

ఇటువంటి సుందరనాటికను కళాశాలాచ్ఛాత్రులకు పాఠ్యగ్రంథంగా నియమించిఆంధ్రవిశ్వకళాపరిషత్తువారు నాటికఅర్హతను గురుతించడమే కాకుండా శ్రీవేంకటరామయ్యగారిని గౌరవించి తమగుణగ్రహణచాతురిని ఆంధ్రదేశానికి విశదీకరించారు

శ్రీవీరేశలింగఉన్నతోన్నతపాఠశాల,
రాజమహేంద్రవరము
౨౫–౬–౪౦

పి. గణపతి శాస్త్రి
పండితుడు.



ఓమ్

శ్రీపరమాత్మనేనమః

విద్ధసాలభంజిక

ప్రథమాంకము

శా. ఆ[illegible]టకేళిం దిరుం గులగిరుం
  ద్దైకేళిగేహాపిధుం,
బ్రిబలస్నేహాను రోహింబ్రియుపయుం
  బాటించు నెవ్వాండు, చె
ల్లుబడిం గెల్చె సుహ్మత్రపుల్ వయిచినో
  లోకేశు నెవ్వాండు, కొ
ల్వాంబడుంగా కల మన్మథుండు రతిలీ
  లానాటికాసూత్రియై.

మఱియు

గీ. అల విరూపాక్షు నాంపుచేం బొలిసిన మన
  సిజునిం జూపుతనే పునర్జీవితునింగం
  జేయ వలంతులై తజయశీల లైన
  నామళ్లోచనల నెపుడు ప్రస్తుతింతు.

(తదేకాగ్రచిత్తతతో)

మ. ప్రియుగోనాసుని పేరిదండకడెపుం
బెన్బాముకై వేరుము
క్కఁయుఁ, దత్కంఠవిషంబుకై పటుమణుల్
కైకేఁ దాల్చి, తదుద్భూతశాం
తియునుం గోరి షరించి గోత్రజరతీని
ర్దిష్టమత్రింబుఁ,' బీరి
తియు సంభీతియుఁ బెండ్లివేళఁ గమస
ద్గిట్సుత్రి మిమ్మోముతన్.

(నాంద్యంతమున)

సూత్రధారుఁడు. (తెరవంకఁ జూచి) ఇప్పుడు శ్రీయువ రాజదేవ
పరిషదాజ్ఞ యేమో నాకుఁ దెలియకున్నది.

[తెరలోఁ బాడుచున్నారు]

ఉత్సాహావృత్తములు

వలపుగొలుపు టుడిగి రసము వట్టిపోయినట్టి కుం
దలత నిపుడునుం దలంచి దనకు దానికైన యా
చెలిమి బలిమివలనఁ గలుగు చిరతరానురాగసం
కలన మెచటఁ జెడునో యనుచుఁ గలఁగుచుండి యాత్మలో
పలను, దేఁటి దనదుప్రియను బలెను బరువపున్ హాయల్
గలిగి యలరు చూతయష్టి లలితసూనదృష్టినిం

జెలఁగి కనులఁ గప్పుకొనెడుఁ జేర్చికొనెడు మెల్లఁ గం
పిలఁగఁ జేయుఁ గౌఁగిలించు వేడ్క ముద్దు వెట్టెడున్.

సూత్ర. (విని) ఓహో! షట్కర్మనిరతుఁడును, దాహికకుల
సంజాతుఁడును అగు రాజశేఖరకవిచే విరచింపఁబడిన
విద్ధసాలభంజిక యనునాటికలోని వస్తూపక్షేపము
పాడఁబడుచున్నది! (ఆలోచించి) సరే యిప్పుడుశ్రీయు
వరాజదేవవిద్వత్సభవారి సెలవు దానినిఁ బ్రయోగిం
పవలసిన దని కాబోలు. అటయిన నేనుగూడ శిష్యు
లచే బాహ్యావేషమునుబట్టి హరదాసుఁడని పేర్కొనఁ
బడెడి మహామంత్రిభాగురాయణ శిష్యుని వేషమును
సిద్ధపఱచెదను)
(ఆకాశమునందు) చెలికాఁడా! సోమదత్తా! ఏమంటివి?
"అకాలజలదుని ముమ్మనుమనిగుణగణ మేల కొని
యాడుచుండ లే"దనియా? విను,

క. ప్రకటరఘువంశమణి స
ర్వకలానిలయుఁడు మహేంద్ర పాలుం డెవ్వా
నికి శిష్యుఁ డట్టి పరహిత
సుకృతి నితని నేల యొరులు స్తుతి యొనరింపన్?

(గోష్ఠీగరిష్ఠుఁ డగుకృష్ణశంకరశర్మవాక్యము లాలకించి)

చ. శ్రవణరసాయనంబు గొని
త్రావను, గోవిదు లిచ్చ మెచ్చ మే
ల్కానిపి సేయనున్, రసత
రంగిణి యవ్వలియొడ్డుఁ జేరనున్.
భవవిటపిసారసత్ఫలము
బట్ట భుజంపను గోర్కె యేని, యో
యి వినుఁడు రాజశేఖర క
వీంద్రసుధామధురోక్తు లాదటన్.

(నిష్క్రమించుచున్నాఁడు)

ఇది ప్రస్తావన.

ప్రథమాంకము.

[తరువాత హారదాసుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

హార. (శిరఃకంపము చేసి) అహాహా! ప్రజ్ఞాప్రకర్షము సర్వో
త్కృష్టమైనది గదా!

ఉత్సాహ. సిరుల నొసఁగు, దోసఁగు లడఁచుఁ
జిరయశంబుఁ గూర్చెడున్,
మఱియు సంశయంబు వేరు
పొలిస మెల్లఁ జెఱిచెడుం,
గరిమ సంస్కరించి శౌచ
కలన శుద్ధుఁ జేసెడున్,

ప్రథమాంకము

సారిదిఁ గామధేనువౌ వి
శుద్ధబుద్ధి యెన్నఁగన్.
ఈయంశము విశేషించి మాగురువుగారిచర్యలవల్లఁ
దెలియఁబడుచున్నది. ఏమంటేని,

చ. కొడుకులు లేక లాటపతి
కూఁతునె కొండొకకారణంబుచేఁ
గొడు కని చెప్పుకొంట విని,
గూఢముగా నల రాజపుత్త్రి ని
వ్వొడు ప్రభుదర్శనార్థ మయి
పుత్త్రిమిషంబునఁ దోడి తెచ్చి ని
య్యెడకును మంత్రి నిష్కపట
వృత్తిని, బుద్ధివిశేష మేమనన్

(ఆకాశమునందు) అయ్యా! చారాయణ! యేమంటివి?
"అంతఃపురములో వేలకొలఁది నాయికలు పడియుం
డఁగా మహారాజున కిప్పుడా మె లేదని ఖేదముగా
నున్నదా యేమి?" అనియా? అట్లుగా దట్లుగాదు.
దీని కొక్కరహస్యముకారణమున్నది. అది కార్యము
సిద్ధించినవెనుకఁ దెలియఁబడఁగలదు

[తెరలో]

ప్రత్యూషముఖప్రతిబుద్ధు లగుదేవరకు సుప్రభాతము!
ఇప్పుడు,

చ. తళతళ విచ్చుఁగత్తుల వి
ధంబునఁ గ్రాల్ నెలవెల్గు లేరిపే
రలుకలఁ జెండివేయ నన
మర్థము లయ్యెనొ, యేరియందుఁ గో
యిలల కుహూరవంబు లవి
యెందులకుం గొఱగాకపోయె, న
మ్మొలఁతలు కమ్మదెమ్మరలు
మెల్ల నొడళ్ళను సోఁక వేఁకువన్
గలఁతలు దీఱి వల్లభుల
కౌఁగిలి పయిం బడుచున్నవా రహో!

[మరలఁ దెరలో]

ఓహో! వందిబృందారకులారా! మంత్రిగారిచే మహా రాజుగారికొఱకు నిర్మింపఁబడిన వాసభవనముచేరువ నంతఃపురమునందలి సుందరీమణులు మిమ్ముగూర్చి యిట్లు పలుకుచున్నారు. "శ్రీవిద్యాధరమల్లదేవుఁడు పడక విడిచి తడవయినను మీ రిప్పుడు ప్రభాతభోగావళిం బాడక యూరకున్నవా రేమి" అని (అందే) జయజయ! ఉజ్జయినీభుజంగ! దేవరవారికి సుప్రభాతము! ఇప్పుడు,

చ. నిలిచెఁ బురాణమూర్తిమ
ణిచ్ఛవిఁ జుక్కలు గెండుమూడు, వె
న్నెల కడుఁగ్రోలి మైమఱచి
నిద్దురఁ జెందెఁ జకోరభామినుల్,
వడిచిన తేనెపట్టు భలె
వాడిశశాంకుఁడు గ్రుంకె వారుణిన్,
బలపడెఁ దూరుపుం దెసను
బాలబిడాలవిలోచనప్రభల్. 9

మఱియు

చ. మెలఁతలయల్కఁ దీర్చుచును,
మేడలయందుఁ గపోతహుంకృతుల్
బలియఁగఁ జేయుచున్, సుకవి
వర్యులకుం బ్రతిభల్ ఘటించుచున్
జెలఁగుఁ బ్రభాతతూర్యపటు
నిస్వన మంబరవీథిఁ, బాంసుశ
య్యలపయినుండి యుల్కిపడి
యప్పుడె లేచు నృపాల సామజం
బుల పదశృంఖలాధ్వనులఁ
బుష్టి వహించినదై మహోద్ధతిన్. 10

హర. దేవరవారు జేపకడనే మేలుకొనుటకూడ మంత్రిగారి మంత్రిప్రిధాన మహిమే తలఁచుచున్నాను. ఎందు వలన ననఁగా,

క. కారువులం బిలిపించి ధ
నారమణునిమిత్తము సుషిర స్తంభ ఘనం
చారముఁ గృత్రిమశయనా
గారముఁ గట్టించె మంత్రి కౌశల మొసఁగన్. |

కాఁబట్టి నేనుగూడ సుషిర స్తంభసంచార మగుశయనా గారమును నిర్మించినవారికిని, అనిర్వచనీయమైన రామణీయకమున కాస్పదమగురత్నాలచవికెను విరచింపఁగల యితరశిల్పులకును మంత్రిగారిసెలవుచొప్పునఁ గనకరత్నాదిక మిప్పించుటకు మహారాజుగారి భాండాగారమునొద్దకుఁ బోయెదను. ✓

(నిష్క్రమించుచున్నాఁడు.)

ఇది విష్కంభము.

[తరువాత సోత్కంఠుఁడై రాజును, గుమ్మములో నిలుచుండి
విదూషకుఁడును, బ్రవేశించుచున్నారు.]

రాజు. (ఒడలు విఱుచుకొనుచు లేచి)

సీ. అది ముద్దుమొగమేని హరిణాంకకథలెల్ల
దుదముట్టు నేఁటితో ధ్రువముగాను,
అది మేనిజిగియేని యలమెఱుంగుపసిండి
హా! యెంతతపియింపఁజేయఁబడునో!
అది కన్నుఁగవయేని విదితంబు
నల్లగల్వలు పన్నిదంబోడి పఱచు టింక
అది మొల్కనగవుతీరగునేని
యమృతంబు నెవ్వరైన మూచూతురేయెఱింగి?
యేల మరువిండ్లు కన్బొమలేని యవ్వి?
యేల బహుభాష లాడంగ? నిపుడు నిక్క
వముగఁ జెప్పంగవచ్చును బ్రహ్మసృష్టి
క్రమము పునరుక్తిదోషవిరహిత మనుచు.

12

విదూ. (చేరఁబోయి) దేవరకు స్వస్తి!

రాజు. (పయిపద్యమునే చదువుచున్నాఁడు.)

విదూ: హిహీ! ప్రియవయస్యుని ప్రాభాతికపఠనక్రమము పూ
ర్వకముగా నున్నది!

రాజు (వినిపించుకొనక మరల నట్లు చేయుచున్నాఁడు.)

విదూ. ఓహో! ఏమి యితనిహృదయము బొత్తుగాఁ జెదరి పోయినది! ఇది యేమయి యుండును? (ఆలోచించి) కానిమ్ము. అడిగి సదుత్తరము చెప్పెడి నటకును వదలి పెట్టను. ముచ్చికగిల్లి పిండకుండిన మామిడిపండులో నుండి రసమురాదుగదా! పండి పగులనున్న దానిమ్మ పండువలెనే తెలిసికోవలె నన్నకుతూహలముచే నా హృదయము పట్టరాకున్నది. (ఎదుటికివచ్చి ప్రకాశముగా) కార్యరహస్యమ దేదియో యున్నదియున్నట్టు నాకుఁ జెప్పి ప్రియవయస్యుఁడు నన్నుమన్నించును గాక!

రాజు: (అతని కభిముఖుఁడై చూచి) ఓహో! మిత్రుఁడా చారాయణ! ఏలచెప్పను? రహస్యమును సుహృత్తులతోఁ జెప్పుకొన్నప్పుడు చింతాభరము పంచుకొనఁబడుటచేతనో యనునట్లు హృదయము చులకఁబడును.

విదూ: అవహితుఁడనై యున్నాఁడను.

రాజు: -మ. పరివేషంబును బోలె వెన్నెలల శో

భందూల్చి, ప్రత్యూషమం

దటచేగుంటెడు వెల్గొకండు కలలో

నమ్యోంగ నంగం, దదం

తరమందున్ నఖనిస్తుషీకృతశర

చ్చంద్రప్రభాంగంబుతోఁ

దరుణీరత్న మొకర్తు కానఁబడి కం
దర్పాగ్ని కొప్పించె నన్. 13

విదూ: నీవు కేవలము స్త్రీలోలుఁడవు. నిన్నఁ గాక మొన్నను గదా నర్మదాతీరమునఁ గువలయమాల యనుకన్నియను జూచితివి? అందు నిమిత్తము నే నివ్వా డేదో యనుసంధానము చేయుచుండఁగాఁ దిరిగి యింతలోనే పుంసుమీఁద పెలయన్నట్లిది యొకటా? బాగున్నది! ఊఁ తరువాత తరువాత,

రాజు. తరువాత.

క. తలఁపుం బలపము గొని హృ
త్ఫలకమునన్ మరుఁడు దిద్ది వ్రాసె ననంగన్
బొలుచు నల చెలువఁ బలుమఱుఁ
దిలకించుచు దానికే విధేయుఁడ నైతిన్. 14

(అని "అది ముద్దు మొగమేని" యను పూర్వోక్తపద్యమును జదువుచున్నాఁడు.)

విదూ. తరువాత, తరువాత,

రాజు. శ్రవణామృతమును వినుము. తేనియను జుఱ్ఱుము. నయనామృతమును గ్రోలుము.

సీ. చారుకేరళవధూ స్మేరావదాతముల్,
షాణ్మాసికప్రౌఢసారములును,

నగు గోవము త్తెంబు లప్పుడె
చంద్రోదయుం డైనచందాన నవిరళముగఁ
బండు వెన్నెల గాయుచుండంగఁ
దటుకున బటువుగుబ్బలమీఁద నటనమాడు
నీహారమును దీసి యేమని తెల్పుదు?
మదిరాక్షి "యోం నమో మన్మథాయ"
యనుచు నుత్కంఠ మత్కంఠమందు నునిచెఁ
జోద్య మయ్యెడు నీవంకఁ జూడుసఖుఁడ
మధ్యరత్నం బిదే కుంకుమంపుఁ బ్రభలఁ
బూయు జేగురు దిక్కుడ్యములకు నెల్ల. 15

విదూ. (యజ్ఞోపవీతమును చేతితోఁ బట్టుకొని) ఎండుదర్భల పేరును ధరించిన మహాబ్రాహ్మణుఁడను. నావాక్యము తప్పదు. స్వప్నము సత్యమగును. (తనలో) ఓరి! నీయాసలుడిగిపోను! తొత్తుకొడకా! స్వప్నేంద్రజాలిక! మహాబుద్ధిమంతులనునయితము భ్రమపెట్టుచున్నావు (ప్రకాశముగా) తరువాత, తరువాత,

రాజు. తరువాత,

చ. ఎవ తెవు నీవు బాల! యిట
కేటికి వచ్చినదానవంచు న
వ్యవధిగఁ గొంగువట్టి తనుఁ
బట్టఁగ నేఁ గమకించుడున్ వెసన్

భవనమునుండి యేకడకో
పైదలి యట్టె వినిర్గమించె నన్
దవిలిన చూపులం గలువ
దండలతో రణముల్ ఘటించుచున్.

విదూ. అప్పు డేకశయ్యాగతురా లైనదేవి యేమిచేసినది?

రాజు. చెదరినహారవల్లరులు
చిక్కువడంగ నితంబసీమపైఁ
బదములు తొట్రుపాటొనయఁ
బ్రన్ననిమేను వడంకు నొందఁగాఁ
గదిరినకోపభావమునఁ
గాంత గిరాలునఁ బాన్పు డిగ్గి య
య్యదనను గంచుకుల్ గొలువ
నంతిపురంబున కేగె మిత్రుఁడా!

17

విదూ. ఓహో యేమి నీనాగరికత! ఆమట్టుగ నెదురఁబడి దేవిని బుజ్జగింపనక్కరలేదా? చంద్రుఁడు కరములు చాఁచుచుండఁగావికాసము నొందకకలువతీఁగ యెంత సేపని యూరకుండఁగలదు?

రాజు. (ఖేదముతోఁగూడిన చిరునగవుతో) ధ్యానమంతయు నాచానమీఁదనే యుండుటచే దేవినిఁబట్టుకొనే లేక పోతిని. ఇంక నామెను బుజ్జగించుటయెట్లు?

విదూ: అలంకృతుఁడైన నటునిఁ జూచి యొకయిల్లాలు దగ్గఱి నున్నతనభర్తకు ముండనము చేయించినదఁట! ఈ మాట నేఁడు నీయెడ సత్యమైనది.

రాజు. (ఖేదముతోఁ గూడిన చిఱునగవుతో) ఓయాశాదేవీ! నీకేదు రేదియు లేదుగదా? బాగుగా నాలోచింపుము,

చ. దగగొని త్రావిరే నవసు
ధారసబిందులఁ జిందువెన్నెలం?
దగుదు మటంచు సన్నబిస
తంతుల నేసిరె మేలిపట్టముల్?
పొగడల కమ్మతావి కొలఁ
బోసిరె యెవ్వరుఁ గాని? స్వప్నమం
దగపడినట్టి యాకువల
యాక్షిని నేఁ గనులారఁ గంటకున్.

18

(స్మృతి నభినయించి వక్షస్థలమునుజూచుకొని)

క. కలయో నిక్కువమో యిది
తెలియంగా రాదు; రెండుతెఱఁగులు గలదో
చెలి గానిపింప దది య
ర్మిలి నొసఁగినహారవల్లి వ్రేలున్ మెడలోన్.

విదూ. ఒకవేళ నీకుఁ దెలియకుండ నేరాత్రివేళనో దేవియే తనహారమును దీసి నీమెడలో వైచి నిన్ను మోసపుచ్చినదేమో?

రాజు. (మదనాకూతము నభినయించి) స్వామీ! కామదేవ

మ. వదలంబోకు శరంబు, వి ల్విడువుమీ,
ఫాలాక్షు లక్షింపుమీ,
కదియన్ రాకు మమున్ శిరీషకలికా
కల్పంబు మా మానసం
బు, దయాబుద్ధి పరిగ్రహించి కృపణున్
బ్రోవంగదే, చూపఁగాఁ
గదె తత్స్వప్నమహాద్భుతంబు మరలఁ,
గన్గొందు నోమన్మథా! 20

విదూ: నీవు కలలో దొరకిన లడ్డుకములు పెట్టి యూరివారందఱకు విందుసేయఁ జూచుచున్నాఁడవు. చాలు నీపాటికి రమ్ము. పోయి దేవినిఁ బ్రసన్నురాలినిఁగాఁ జేయుదము. ఎప్పుడో దొరకఁ బోయెడి నెమలికంటెఁ బ్రస్తుతము చేఁజిక్కిన తిత్తిరి మేలు.

రాజు. సరే నీయిష్టము.

విదూ. ఆస్థానమంటపమార్గ మంతయు నీకుఁ బ్రణయప్రణామములు సేయవచ్చిన సామంతరాజమండలిచేఁ గిక్కి-

జేసియున్నది. కాఁబట్టి యీపరిక్రగుమ్మమున మక
రందోద్యానమును బ్రవేశించి పోదము. (అట్లు చేయు
చున్నారు.)

[తెరలో]

దేవరవారికి యవతరించుచున్న వసంతఋతువు సుఖ
ప్రదమగుఁగాక! ఇప్పుడు

చ. అలరులు గ్రంథిగర్భముల,

నంకురమధ్యమునం జివుళ్లుఁ, గా
వలసిన యప్డు సిద్ధముగఁ

బంచమముం గలకంఠికంఠపుం
బిలమున నున్న వన్నియును,

వెండియు విల్గొని రెండుమూఁడుప్రొ
ద్దులు గనెనేని సాధకము

తోన జగంబు జయించుఁ గాముఁడున్.

క. మునుమున్న విరహవతులను
మనుపను బ్రియసఖులు చూతమంజరుల వెసన్
మొన లెత్తకుండఁ గ్రమ్మఱ
సనసన్నం ద్రుంచుచున్న జాడలు గననా.

రాజు: ఓహో! సురభిసమయ మారంభ మైనది. ఇదిగో నిది
యెల్ల మన్మథసైన్యసామగ్రియే!

విదూ. ఇదియేమి? వందిజనుల వచనమును బట్టి శిశుభావమును, నుపవనమునఁదోఁచు దానిం బట్టి స్తోకవిస్తారము గల యీవసంతారంభ మనవరతసారణీసేక మృదులము లగు కేళివన స్థలముల నధికవిస్తారముగాఁ గానఁబడుచున్నది.

రాజు. మ. ఇదె పాణ్మాసికమా క్తికాళి కెనయై
యింపొందెడున్ మల్లెపూ
లిదె తేఁటుల్ పయి వ్రాలఁ గింశుకసుమం
బీషద్వివృంతం బగున్
ఇదె బాహ్లీకిరదచ్ఛదారుణములై
యేపారుఁగంకేళి కా
చ్ఛదముల్, రక్తగుళుచ్ఛముల్ ననరుచిన్
సంధించెడుం బాటలిన్.

23

(ఆలోచించి)

గీ. కలను దత్కాంతఁ గనినట్టికనులతోడఁ
దలుముకొని వచ్చు నీవసంతమును గంటిఁ,
దియ్యఁదియ్యఁగఁ దేనియ తేటఁ గ్రోలు
నోట నుడుకుఁబాల్ గ్రోలినపాటి గాఁగ.

విదూ: (ఇటునటు నడచి) నాదృష్టి యిప్పుడు తక్కినపుష్ప వర్గము నంతయు డిగ్గ విడిచి కలమాంకురకూశ్మాండ

పాండరంబులగు సిందువారపుష్పములయందును, తత్కా లకృతమాంజిష్ఠములగునశోకపల్లవములయందును, నిర్జితమంజిష్ఠాధూసరితమనోహరంబులగు మాధవీసుమంబులయందును, దధిశరసదృశంబు లగునవమాలికాముకుళంబుల యందును, ఇంచుకంత కలఁపంబడు దుగ్ధంబు చందంబున ముగ్ధంబు లగువిచికిలప్రసూనములయందును దగిలి కలఁత నొందుచున్నది.

రాజు. ఇప్పుడు నీజిహ్వాయం దన్నియు నుచితోపమానములే పుట్టుచున్నవి!

విదూ. (ఎదుట నిరూపించి) ఈప్రమదవనంబు తీఁగయాటకత్తెలకు రంగస్థలంబును, మలయమారుత సైంధవంబునకు స్వారిపట్టును, స్మరకిరాతునకు ఘోరారణ్యంబును, సమస్తకుసుమ సంతానంబునకు సంకేతస్థానంబును, హృదయంబున కమృతవర్షంబును, నగుచున్నది. ప్రియవయస్యుఁడిది యెల్లఁ జూచువాఁడై యిటు వచ్చుఁగాక!

రాజు: (పవనస్పర్శము నభినయించి)

చ. ఎవి పువుదీఁగ లూఁచు, నెవి
యింతులగుబ్బలు నళ్ళఁబెట్టు; నె

Omit.

య్యావి భువనత్రయిన్ గురువు
 లై యనురాగరసంబుఁ దెల్పు; న
య్యావి కలకంఠకంఠములఁ
 బస్తుచుఁ బంచనురాగరాజమున్
సవరగ వీచుఁ గాడ ఁదు
 సాక్షులు దక్షిణగంధవాహముల్.

మఱియు

క. కలయిక యలయిక లడఁగఁగ
నలినలి గావించి తన్ను నానులు గ్రోలన్
మలయానిలుఁడు వెడఁయు
బలుపుం గను, విరహిజనుల శ్వాసము పేర్మిన్.

విదూ. అవు నివి యిల్లు,

శా. లంకాతోరణమాల లూఁచి యవలీలన్,
 సింహళ స్త్రీల యా
టంకం బెట్ల సడల్చి, ద్రావిడి స్మరా
 వేశంబు నొందించి, యా
వంకన్ ముంగురు లొత్తి కన్నడికి,
 నాపై లాటిఁ గుల్కించియున్,
సంకల్పించి మరాటి శూన్యహృదయన్,
 జైత్రానిలుం డాడెడున్.

రాజు. ఈవసంతారంభ వేళను,

క. తుమ్మెదలు దిమ్మ సేయుచుఁ
గమ్మినపుష్పాదుల ధవళగాత్రము లలరన్
గమ్మనిపరిమళమ్ముల
కిమ్మగు నీసిందువార మిమ్ముగ నెనయున్.

విదూ: వయస్యా! ఈవింత లెంతసేపు చూచినను ఇంకను జూడనే మనసగు చుండును. కావున రమ్ము. పోయి మహామంత్రిగారు కట్టించియున్న 'కేళికైలాస' మను స్ఫటికశిలామందిరముం జూతము. (ఇటునటు నడచు చున్నారు.)

విదూ: ఎక్కడఁ జెపుమా క్రోంచీకేంకార సుందరమయిన శబ్దమువలె వినఁబడుచున్నది!

రాజు: (వినుచు నాదిక్కు మొగముగాఁ బైకిఁ జూచి) సఖుఁడా!

శా. ప్రాకారాగ్రసమీపమందుఁ బరికిం
పం దోఁచు నీ కిప్పు డ
య్యాకాశంబును నేణముం దొఱఁగి శీ
తాంశుండు దోతెంచి స
ట్లాఁకొన్నట్టిచకోరపాళి కమృతా
హారంబుఁ గల్పించుచుం
బాక శ్రీలవళీవిపాండురరుచిం
బ్రాకించుచున్ వెన్నెలన్.

విదూ: వయస్యా! పేడీయెక్కడ?

రాజు: అదిగోనదిగో! (వెఱఁగుపాటుతోఁ జూచి) పోనీ నీకిది యైనను గనఁబడుచుండలేదా? (వితర్కించి)

చ. వినఁబడు నిందు వీనులకు
 విం దగుచున్ మణిమేఖలాధ్వనుల్,
మునుకొను నూర్పుతావికిని
 మూఁగెడు జుమ్మని గండుతుమ్మెదల్
దనరెడుగీతికల్ స్థలద
 లంకృతులై, యటుగాన దోలికా
ఘనతర కేళికాతరళ
 క్రమము ఖైందవబింబమే సుమీ.

విదూ. నీవు చక్కఁగాఁ గనిపెట్టితివి. హిందోళదండికాశిఖ రము లిక్కడకుఁ గనఁబడుచున్నవి.

రాజు. (మరలఁ జూచి) మిత్రుఁడా! ఈచంద్రుఁడాశ్చర్య చంద్రుఁడు సుమీ!

విదూ. ఏమిది! యీచందు్రఁడు మనలతోఁదొంగిదోఁబూఁచు లాడుచున్నాఁడు

రాజు (నిపుణముగా నిరూపించి) సఖుఁడా! ఏమి యదృష్టము! ఈచంద్రుని లావణ్యలక్ష్మిస్వప్నమందుఁ జూడఁ బడిన యాముఖపద్మము ననుకరించు చున్నది.

విదూ. ఆలావణ్యలక్ష్మి యెవ్వతె?

రాజు: పరివాకపాం [illegible] త్రి[illegible]ంచునో,

విదూ ఏనికగున్నల [illegible] యుండును. ఇప్పుడు హిందోళరాగధ్వని [illegible] పొండమింజేసి యాభానురాంగి [illegible] పిలఁబడెను. గనుక రమ్ము. మిందుకు పోదము. (ఇటునటు నడచుచున్నారు)

విదూ. ఇదిగో 'కేళి కైలాసము.' [illegible] 'కేళికైలాసము' (అట్లు చేయుచున్నారు)

రాజు: ఇది యుద్దండడిండిరపిండపరిపాండురతేజోనివాసమగు కేవలకైలసముం బోలియున్నది.

విదూ: ఇదిగో నీగర్భభవనంబునఁ బటికంపురాతిగోడలపయి నెఱపంబడిన చిత్రకళాకౌశలము వంకఁ జూడుము. ఇదిగో నిక్కడ దేవితోఁగూడి పాచిక లాడుచున్నట్లు దేవర లిఖింపఁ బడినారు. ఇది 'నాగవల్లి' యనునడప కత్తె. ఇది 'ప్రభంజనిక' యను పీచోపుకత్తె. వీఁడు 'నగరకంఠ'కుఁ డనువామనకుఁడు. ఇది మన గుఱ్ఱపు సాలయందలి 'టప్పరకర్ణ' మనుమర్కటము.

రాజు: సఖుఁడా! ఇదిగో నీవును వ్రాయఁబడితివి!

విదూ: (క్రోధముతో) నాయాకారమును లిఖించుటకు నన్నెవ్వ రెఱుఁగుదురు? నే నెట్లుందునో మాయింటి యాబిడకుఁ దెలియును. ఆమె నన్ను సాక్షాత్పరమే శ్వరుఁ డనిచెప్పు చుండును.

రాజు. ఉపవనమునందలి చిలుక యేమో పలుకుచున్నది. వినుము.

విదూ. ఏమని?

రాజు: "నీవు పరమేశ్వరుఁడవే కాని మఱి నందీశ్వరుఁ డెవఁడు"

విదూ. దుర్జనాలాపముల కెవఁడు వీను లొగ్గును? (వ్రేలితో జూపించి) దాని కేమి గాని యీవంకఁ జూడుము. ఈమె యెవ్వతయో కాని కాంతి విశేషముచే దేవిని ధిక్కరించుచు నపూర్వరాలుగా లిఖింపఁబడినది.

రాజు. ఈమె మన కపూర్వరాలు గాని మన్మధునికిఁ గాదు. (లెస్సగాఁ బరికించి) నామనస్సాగరచంద్ర రేఖ యదియే యిది. ఓహో! యీమెరూపసంపద!

మహాక్కర

కలికికన్గవ నల్లగల్వలఁ గెల్చుఁ;
గాంతముఖము చంద్రసఖము చూడఁ
బాలఁతుకబొమలు వల తేని వింటితమ్ములు,
నిగనిగల సొమ్మింతి నెమ్మె
నలరుఁ గొండొక రేఖవా తెఱయందు,

నంగవల్లికయందు, నట్టిదీని
చెలువ మభివర్ణనము సేయఁ జాలునే
చిత్తజన్ముఁడుం జిరశిక్ష లేక?

విదూ. (తనలో) దేవిగారి పరివారము నడుమ నీమె యెవ్వరు చెప్పుమా? (ఆలోచించి) తెలిసినది. కిప్పముగట్టి నంతకుఁ బూఁటకాఁపుగా నిందుఁ గొలువసేయ వచ్చి యుండిన మృగాంకవర్మ యను దేవిగారి మాతుల పుత్రుఁడు. స్త్రీవేషధారియై యెప్పుడును ఆమెచే మిక్కిలి గారవముతోఁ జూడఁబడుచున్నాఁడు. ఈష మార్ధము నెఱుఁగక చిత్రకారులు తాము చూచి రీతిగా నామె నిందు లిఖించిరని తలఁచెదను. ఈరహస్యము నిప్పుడు బయలుపుచ్చఁ గూడదు ప్రియవయస్యుఁడు కొంత విస్మయమునొందనీ. (ప్రకాశముగా) ఓహో! మిత్రుఁడా! అదృష్టవంతుఁడవు. ఈచిన్నది కన్నియసుమీ! దీనివేషరచనవలనఁ దెలియఁబడు చున్నది.

రాజు. ప్రియవయస్యుఁడు చెప్పినది నిజమే!

గీ. కన్నె యని వేషమే తెల్పు చున్న దిటను
వ్రాయఁబడుటను నీలిపావడ ధరించి
[illegible], సతులకుఁ బాణిగ్రహంబు మొదలు
పోఁక ముడుపు లోప్ప నొప్పారుఁ గోరకలు

(విమర్శించి)

ఉత్సాహవృత్తము

ఔర! మేనియొప్పహా! మహావిచిత్ర బిందుగాం
కేరుహాస్య తన్నుఁ దా లిఖించుకొనియె నేమొ స్వా
కార మన్పుపడఁగ ననుచుఁ గలుగు సందియం
ధారగా గచించఁబుట్టఁ దప్పులేక నేకలున్!

(తెస్సగాఁ బరికించి) సందేహము లేదు మకరధ్వజ
వైజయంతి యగు నియింతి యెవ్వతెయో కాని తన్నుఁ
దానే లిఖించుకొన్నది.

విదూ అవును రసగ్రహణపారీణు లగుపెద్దలు గూడ నిట్లు
సెలవిచ్చారు—చిత్రకారులిం దట్టి చిత్రకర్మహూప
రేఖయు, కవులిట్టి కావ్యబంధనైపుణియు.

రాజు నీవు చెప్పినది యుక్తముగా నున్నది గుణము లాకా
రము నాశ్రయించియుండును మరియు, సఖుఁడా!
చారాయణా!

చ. క్రమతఁ బరిస్ఫుటంబు లయి
గ్రాలె రేఖలు దేహసూక్ష్మ సం
గములను బ్రాహ్మమూర్తి యయి
కన్పడెన్ లఘురూపమందునున్
గలదకళాక్షి నాళ్కికవి
కారి వయంబు విశేషంబుగూడ భా

వము బ్రకటించెడు మృ ల
వైఖరి నేర్పు దలిర్ప నొప్పుగను.

విదూ. ఇందుగూడ మనసవతీవ ఫలిచా కా త్రరాత్రై
దేవి లిఖింపబడినది.

రాజు: ముందీ హాపనేన్నమునే మన ం ం ం ం ము.

విదూ అటయిన నాసుందరి యిం న అ పడు మన్న ది

రాజు (తనలో) కన్నొకచోటను ''ప ా్ హ ''
(విదూషకునితో) ఏగి ా ా

విదూ. ఇదిగో నిదిగో!

రాజు. (చూచి సోత్కంఠముగా)

గీ. కలువపూలం, గలువ చెలి, మృణాళములను
గదలి కాండములను గమలముల నె
వంపు సెసెం జలి కతంజెపో నిరాన్తత
మేకరీతి మనికి సృష్టిక్రమము

35

విదూ (స్తంభమునందు సాలభంజికనుజూచి) ఇదిగో నిదియు
నదియే.

రాజు. నా నేత్రచకోరచంద్రిక యిదియు నదియే. (చూచి
సాభిలాషముగా)

గీ. అదియె పాల్గారుమేని సౌ, రవియె మించి
కన్నె గేదంగి రేకులం గ్రాలు, వాలుం

గను, లనేడి శ్లోకము సుందరముగ గద్యము
చేయన జూచెదరికి [illegible]. ౩౬

[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
చెలివాల్గన్నుల [illegible]
[illegible]

(చూచి) — [illegible]
[illegible]
వేలుంగాక! [illegible] యలంకారముగా మొగ్గ
దాపుగుండాక! (అట్లు చేయుచున్నాడు.)

విదూ. [illegible] మామిడి [illegible]
చున్నది. (ప్రకాశముగా) ఈ మృగాంక ప్రతిబింబ
మాలికలచే మోసపోతిని. ఇక్కడ బ్రాహ్మణుడం
[illegible] మగుచున్నాడు

రాజు — నా [illegible]

విదూ: ఇదిగో నిదిగో! చంద్రికాయితహాసంబు లయి తిర్య క్ప్రసారితంబు లగు కటాక్షవీక్షణంబులచే దిఙ్ముఖం బుల సుముఖంబులుగాఁ జేయుచు, పాణితలంబుల నశోకపల్లవంబుల రాగరంజితంబులుగా నొనర్చుచు, చరణవిన్యాసంబుల భృంగకులంబును బంధశంకాసమా కులంబుఁగావించుచు చిగురో యమ్మ గనుపట్టుచున్నది

రాజు: సకలరంజనగుణ ప్రసన్నముఖ (... ...చు) యిదియె సహాసం కుసుమశరుని ... ప్రతిష్ఠించిన సంజీవనౌ షధ మిది యేమొ యీమె! ... వ్యాపించు నది ...ంచు విశల్యకరణౌషధియు నదియో? (పరికించి)

ఉ. ఇంచుక భ్రూవిలాస, మొక
యించుక యంత ప్రగల్భవీక్షణం
బించుక గుబ్బచన్నులకు
లించుకఁ లేఁగసుమున్ స్మితంబమున్
నించుకరంబు గాఁగి నెలజ
వ్వన మన్మథమూర్తిచెల్మిగాఁ
గుంచె ననంగఁ బొల్చెడుఁ ద
లోదరి కయ్యెయి యంగకంబులన్.

విదూ: విప్పొందిన కనుబొమలును, ఉదంగుళీక మగుహస్త నాళీకమును గల యీయువతికి చూడ నిప్పు డేమో యేమో చేయుచున్నదానివలె నున్నది.

[illegible]ాంకము

రాజు: [illegible], [illegible] గుబ్బ
పదలి[illegible] యుం, [illegible] [illegible] (వ్రేళ్ళన్,
[illegible]యు,
[illegible] సేయుచున్న యిమ్మృగ[illegible]గించున్.

విదూ: అవును. ఈమె యెదుట సగము వ్రాసినయొక పత్రిక కన[illegible]చున్నది.

రాజు. (చదువుచున్నాఁడు.)

గీ. "లవముఁ బరువంబు సకలాంగకములయందు"
(నిరూపించి) ఆహా! గీతపాదము! ఓహో! సూక్త
యుక్తి! ఔరా! వైదగ్ధ్యకీర్తి! ఆహా! మాధురీధురీణత!
అదిరా! పరిపాదనిష్ప్రమాదత!

విదూ. ఈసుందరి పటిమ యించుకతడవబినయింపంబడుఁగాక!
ఈపున్నమచందురుఁడు నేత్రాంజలిపుటంబులచే పాన
ము చేయఁబడుఁగాక! అలాపసాగరము కిర్ణరంధ్రముల
వెల్లివిరియుఁ గాక! మన్మథనాట్యాచార్యుండు సంతో
షముతోఁ జేతులెత్తి గంతులిడుఁగాక!

రాజు (మఱియొక యడుగు నడచి నలుదెసలు పరికించి)
ఓహో! యెందుఁజూచినను బ్రియురాలే!

క. ఇటుదెలిఁ గయి చిత్తరువున,
బరఁగు నిటన్ విద్ధసాలభంజికమై, సుం

దరిసెమై యిట నిజముగ, స్మర
పరితాపము నాస్వప్నఫలము భరియించుటకో.

కనుక రమ్ము. దాపునఁ జేరి యాలాపరసముచే నీ కర్ణములను కృతార్థములం గావించుకొందము. ముత్తెపుఁజిప్ప యామెచేత నున్న నెపమున ఉపాయము చేయకుండ ముత్యములు చేతఁ జిక్కవుగదా! (ఇద్దఱు నిటు నటు నడచుచున్నారు.)

విదూ. (ముందు నడచి భీతిచే వెనుకకు వచ్చి యభినయించి) హాహాత్! పోపో! తొలఁగు! తొలఁగు! ఇది యేదో పెనుభూతము, కుపితురాలైన దేవి పాముగ నవతరించిన సేవకి యయిన యీ దండకాష్ఠము తో, పెను నిప్పుకు గట్టిగా నోరెరచి చూచి నాపైఁ బడుచున్నది.

రాజు. కాదు వలదు. జాజిపువ్వులు చూచి సంపెంగకు వ్యర్థము కొను మహాధైర్యశాలివి!

విదూ: అటయిన నిది యేమి?

రాజు: మిత్రుఁడా! మఱేమియు లేదు. స్వచ్ఛభావము గల యీ స్ఫటికపు రాతిగోడ కవ్వలివైపున నున్న యిక్కలికియే యీవలి ప్రక్కకుఁ గూడ స్పష్టముగాఁ గన్పడుచున్న దని తలఁచెదను. రమ్ము. పోయి కేళికై

నము వెనుకవైపునుండి యామెను సంభావింతము.
(అట్లు చేయుచున్నారు.)

విదూ: ఇంకను ఆమె యెక్కడం తూనిగలాగున నప్పుడే తుఱ్ఱుమన్నది. ఇదిగో నెగుచుదిగు డయి దేవిగారి భవనమున కభిముఖముగా నడుగుజాడ గనఁబడుచున్నది.

రాజు: హృదయమా! నీకు స్వస్తి యయ్యెడును! ప్రియురాలి ననుసరించి పోవుచున్న నీవు మమ్ములను మఱచిపోఁదగ్గదికాదు సఖా!

[తెరలో]

జయజయ! త్రిభువన చేంద్రాధీశ్వరా! దేవరవారి కీమధ్యాందినసంధ్య సుఖావాసమై యగునుగాక! ఇప్పుడు,

చ. కఱవయి తాపురాకు తలఁ
గప్పికొనుం గరి వీనుదొప్పలన్,
బురినడుమన్ శిరంబుఁ దృణ
పుంజరసంబున్న జేర్చు నెమ్మి, సూ
కరము బిసాంకురంపుఁ దమ
కంబునఁ గోఱను నాకు లేకితమై,
పొరలఁగఁ గోరుచుండు నెను
బోతును దాఁ దనసీడఁ గ్రొంపిలోన్.

42

పిడ నాలభటంఒక

సీ. లకేల ౧౩ నాలుగ జగుగ
పిన్న౦బుచేసి౦ గళా
మీసి ంటియు నింగి మోకి మెగినిం
గాలంకిమంటై వెళస్
దలిదుంబోంద్లగ నీరనాళికుహార
ద్వారంబులం బాఱుచున్
సలుపన్ స్ఫురిక హంకృతంబు మఱియున్
సమ్మిగ్నముం బొందెడున్

విదూ: ఓహో! మిత్రుడా! దేవిగారి భవనము నకుం బోయి మాధ్యాహ్నిక సంధ్యాదికమును నిర్వర్తించుకొందము. పిమ్మట నామె సమాచారముం దెలిసికొందం బ్రియా

(అందరు నిష్క్రమించుచున్నారు.)

2 7 12

ద్వితీయాంకము

[తరువాత నొకనాటి కేమిని నా నిద్రితయుచేటికలు ప్రవేశించుచున్నారు]

ప్రథమ. (ఒకతె కెదురుగా వెనుకనుండి పోయి కన్నులు మూసికొని) చెలీ! తరంగికా! నీ కిప్పుడు మహారాజుగారిమాట తప్ప యున్నదేమి? లేనియెడల నెదుట దాపు నున్న నన్ను పలుకరించక కదలిపోదువా?

ద్వితీయ. (కౌగిలించుకొని) సఖీ! కురంగికా! కోపపడకే! పర ధ్యానముచే నిన్నుఁ గానకపోతిని. అసత్యమేమి యమ్మ వారి యాగ్రహమునకు నేను పాత్ర మయినట్టు.

కురం. ఓసీ! నీకు పరధ్యాన మెందుచేత?

తరం: ఏదో యాలోచించుకొనుచు, నీవు నాకంటఁబడగానే నాహృదయ మెందుచేతనో దడదడఁ గొట్టుకో మొద లు పెట్టినది. అందుచేత.

కురం. ఓసీ! హృదయసదృశురాలి విషయమునఁ గూడ శంకించుచున్నా వని నాకుఁ దెలియును. కాని కౌతూహలము నన్నడిగించుచున్నది.

తరం: ఏమైననఁగానీ! చెప్పివేసెదను, స్నేహము యుక్తాయుక్త విచారషు చేయదుగదా?

కురం ఇష్టము నామన సెంతో బాగున్నది. కోయిలముద్దు గుమ్మకుఁ దీయమామిడికొమ్మవయిఁ గూరిమి తగ్గునది కాదు గదా!

తరం: అవును నిజమే, కాని,రహస్యరక్షణము కార్యసిద్ధికి లక్షణమని చెప్పుదురు.

కురం అట్లనబోకు. తొండ జీవించియుండఁగా దానిశిరస్సువర్ణమెట్లు లభింపగలము?

తరం అటయిన వినుము. కుంతలదేశాధీశ్వరుఁ డగు చండమహాసేనుఁ డనురాజు రాజ్యభ్రష్టుఁడై యిప్పు డిందులకు కువలయమాల యను తనతనూజను వెంటబెట్టుకొని వచ్చి యున్నాఁడు. ఒకనాఁ డాసుందరి నర్మదానదిలోఁ దానమాడి వచ్చుచుండఁగా, ప్రభువా గామెను జూచి మోహించిరి.ఇది యిట్లుండఁగా, తమ మేనమామ చంద్రవర్మగారి కొమారుఁడగు మృగాంకవర్మ కిచ్చి పెండ్లిచేయవలయునన్న తలంపుతో దేవిగా

[illegible]

[illegible] బిగింపబడి యున్నవి. ఇప[illegible]
[illegible] ఏర్పాట్లు [illegible] లన్నియు
[illegible] చేయవలెనని [illegible] బంపినారు. బుద్ధిరాం
[illegible] వినున్నారు కూడక పోవలెను.

[illegible] బుద్ధికుశలతో [illegible] చేసినయెడల
[illegible] సపత్నీక [illegible] పూనవలెను [illegible]
చెంది [illegible] కాపురము చేసినట్లైన అగు నని!

[illegible]

[illegible] వెంట్లే
[illegible] కలపెట్టినది. అందుకు
[illegible] సామగ్రి నాయుడులు చేయుటకయి
[illegible] బడితిని. కనుక [illegible] వారు నెర
[illegible] పోదము. 21.7.47.

(నిష్క్రమించుచున్నారు)

ఇది ప్రవేశకము.

[ససంతాప సోత్కంఠుఁడైన రాజును, విశేషభూషితుండై విదూషకుండును ప్రవేశించుచున్నారు.]

రాజు (సగర్వాకూతము నభినయించి)

ఉ. పలవించినన్ సుగన్ హరుఁడు
భగ్నముసేయు నిరించి వేగ ని
ర్మించె నటంచు నెంచెద న
మేయ పరాభవ్య గాఅలోకి కాముని
గొంచెక సింజసించె నను
గొంచును గాండివాఁడితూపులన్
ముంచి దళత్కడంబముల
పోలికమై గతిపారఁ జేయుటన్.

(సంతాపము నభినయించి)

సీ. అమృతంపున్నడబావి యే కరఁగి
శీతాంశుఁడు దా నయ్యె నేఁ,
గ్రమతన్ ప్రుల్లసితేతరోత్పలములే
కాఁజాలె నేఁ దత్కళం
కము, సర్వాంగములున్ జడంబులుగ ము
న్గంగందునే నందులో,
శమియింపం గలదేమొ యించుక మనో
జవ్యగ్రతాపం బికన్.

మఱియు, సఖుఁడా! చారాయణా!

ద్వితీయాంకము

వ. [illegible]ము మేల యివ్వి యని

యవ్వాలఁ బ్రోచి సహస్రముస్ తో మనం

[illegible] బట్టి నిప్పు పవ

నా[illegible] నిక్కు[illegible] గాని కో

[illegible]వల్లరుల

[illegible] [illegible]

[illegible] [illegible]గుర

[illegible] మను [illegible]

కావ్యసమాసనిలతావరిస్మృత మయి తుషారపుంజ మను

[illegible] చూచుచున్నాఁడు.

[illegible] ([illegible]చుచు[illegible])

రాజు. ప్రొ[illegible]గా [illegible]పముదగ్రి [illegible]?

[illegible] (నేలమీఁద [illegible]ములు వ్రాయుచున్నాఁడు.)

రాజు. పదునెనిమిదిభాషలను జదువనేర్చిన మాకు ని లిపి [illegible]లిపిగా నున్నది. [illegible]

విదూ. ([illegible]తో నాలుకను బిగఁబట్టి) నేను మహా[illegible] చియున్నాను. [illegible]

రాజు ఏమది?

విదూ నా కిష్టుఁడు పెండ్లి— [illegible] చేయుచున్నాడు.

రాజు: ఆవృద్ధ బ్రాహ్మణుండెవరు?

విదూ: ఎవ్వఁడో! ఏమో!

రాజు: మఱి యిం కెవ్వరైన?

విదూ. ఓల్లాగతుం [illegible] కొముకాసరంటీ!

రాజు: పురోహితుని పేరు?

విదూ. శశశృంగుఁడు. మఱి తల్లి [illegible] కూఁతురే అనఁగా నాకుఁ [illegible] అంబరపూల.

రాజు. (స్వ. లో) దేవి కొంచెము పరిహాసముగా సతని నాడిం చుఁదలఁచినది కాఁబోలు! నే నిప్పు డేమియుఁ బలుక కుండెదను; పరిహాసలతిక కోసనాఁగని!

[తపనాంతక చేటకి ప్రవేశించుచున్నది.]

చేటి. (ఇటు నటు నడచి యెదుటఁ జూచి) ఏమిగో! మహా రాజుగారు చారాయణయ్యవారితోఁగూడ వేడుక కై నిర్మింపఁబడిన మాతుమారపుంజము చెంతనే యున్న వారు. గనుక దేవిగారి సందేశమును విన్నవించెదను. (చేరఁబోయి) దేవరకు జయమగుఁగాక! "చారాయణు నకు మరల నింకొకవివాహము చేయఁ దలఁచినారము. దేవర పెండ్లివారయి దయచేయఁగోరుచున్నాను."

అని దేవిగారు మనవి చేయుచున్నారు. అవును. ఈ
రుసగారికో [illegible]ము పెండ్లామేమిటి? కనుక దేవర
వారు కన్యాగృహంబునకు బ్రవేశింపవలయును. పరిజన
ముతో దేవి, [illegible] వేచియుండును. (ప్రవేశము
[illegible])

[తరువాత సేవికలు వెంట ధ్రువుని [illegible] చేటుడును [illegible]
విభవానుసారముగా [illegible] గానము ప్రవేశించుచున్నారు.]

దేవి సఖీ! మేఖలా! అల్లుడుగారిముఖమును జూడుము.

మేఖల. (చూచి శిరసు మూర్కొని) అమ్మా! నారాయణా!
ఈయెన్నె శిరః దీసి వైచి తారామేళకము చేయుము.

విదూ (అట్లు చేయుచున్నాడు.)

దేవి మేఖలా! స్వగృహముగా బెండ్లికూతుచే లాజల నిప్పిం
పుము. జ్వలించుచున్న యీ యగ్నిహోత్రమునందు
లాజాంజలులు హోమము చేయవలసి యున్నది.

విదూ: (అట్లు చేసి) ఓద్వితీయబ్రాహ్మణి! ధ్రువుని, సప్తర్షి మండ
లమును జూడుము

చేటుడు. (చూచి) ధ్రువుని సప్తర్షిమండలమును జూచినవాడ
నైతిని.

విదూ. ఓసిముద్దరాలా! ధ్రువుని సప్తర్షిమండలమును జూచిన
దాననైతి ననుము. (చేట విదూషకులు మరల మరల
నవ్వుచున్నారు.)

[illegible]. అయ్యో! చారాయణా! నేను బంధులుఁడను దేవి
గారి సేవకుఁడను. నన్నుఁ బెండ్లాడెద వేమి? పురు
షుఁడు [illegible], స్త్రీ స్త్రీని, పెండ్లి [illegible] వైపరీత్యము
ద్వీపాంతరములయందును వినలేదు. అంబరమాల
అంబరమాలయే!

విదూ. (పక్కలను జూచి) ఓరీ! గోసకాడి [illegible]! గమ్మా[illegible]
గండా! పంకసహోదరుండా! దుంపులపెద్దా! [illegible]
దారిపలుగా! బూబకొలబుట్టా! నాకు గోడిమెలుకట్టి
నన్ను వంచించితివిగాదు? మఱి చూచుకో! కాచుకో!
(అందరు నవ్వుచున్నారు)

విదూ. (ఇటునిటు తిరుగుచున్నాఁడు)

రాజు. దేవీ! చారాయణుఁడు క్రోధముచే రూపు మారిన
వాఁడై పోగడతోఁ బురుగబడిపోవుచున్నాఁడు. మేమును
వెళ్ళవలయును. కర్పూరద్వీపమునుండివచ్చి యొకవిష
వైద్యుఁడు తనసిద్ధౌషధసంభావముచే మాధవీలతా
మండప మంతయు నెట్టినిప్పూలగుత్తులతో విఱ్ఱవీఁగు
నట్లు చేసినాఁడు. అదృష్టపూర్వ మయినయీ అద్భుత
విధానమును జూచుటకును ప్రియవయస్యుని మరలించు
టకును మేము పోవుచున్నారము. కాఁగా నీ వాయద్భు
తమును సాయంకాలము చూతువుగాక.

దేవి: కురంగికా! దేవతాద్వితీయుఁడగు జేపరకుఁ బార్శ్వవర్తినివి కమ్ము. (పరివారముతో సహ నిష్క్రమించుచున్నది.)

కురం. (ఇటు నటు దిరిగి) ఏఁగో! చారాయణయ్యవారు! ఈవిరజాజిపూఁబొదరింటిలో నెమలిపెట్టవలె ముఖము మాత్రము గనఁబడకుండ డాఁగినారు.

రాజు అటయిన వెళ్లి యాయనను దీసికొనిరమ్ము.

కురం (ఇంచుకంత సమీపించి) ఏమండోయంబరమాలా ప్రియుఁడుగారు! ప్రభువువారు సెలవైనది (దోవతి చెంగుపట్టి లాగుచున్నది)

విదూ. ఆఁ! చెడుగుతొత్తా! భవిష్యత్కుట్టనీ! నీవుకూడను న్నెగతాళి చేయుచున్నావే? ఇదిగో! చూడు! నీనడక వలెనే వంకరగనున్న యీదండకాష్ఠముతో నిన్నిప్పుడు మోదఁగలను!

రాజు. కురంగికా! పొమ్ము! పొమ్ము! దేవిగారివెంటఁబొమ్ము! ఆమె పరివారము కంటఁబడఁగానే చారాయణుఁడు మండిపడుచున్నాఁడు.

కురం. (ఇటునటు దిరిగి నిష్క్రమించుచున్నది)

విదూ. ప్రియవయస్యుని వినోదార్థము మహామాంత్రికుఁడు సృష్టించిన రత్నవతియనుచవికె యిది ఇం[illegible] దేవతవలె వెలుఁగొందుచున్నది? ఇది నాటక[illegible]

[illegible]

రాజు: (చూచి తనలో) ఓహృదయమా! సౌభాగ్యము నేమన
వచ్చును? స్వప్నదృష్టమగు వస్తువును బ్రత్యక్షముగాఁ
జూడఁగలిగితివి! (విదూషకునితో) సఖుఁడా! చారా
యణా! నా మనోమయమగు మును గల్పింపఁజేయుచున్న
వర్షాలక్ష్మిప్రియదేసుమీ యిది! ఇంకొక్కమాట చెప్పె
దను. ఇది యాపురాణబ్రహ్మ నిర్మాణము కాదు.

ఏమంటని,

మహాక్కర.

కలువఱేని యొడ పరిష్కృతిఁగఁ జేసి,
కదళికాండముల నకాండశీత
ములుగ నొనరించి, నీలోత్పలంబుల
ముద్రితవిభ్రమాస్పదములుగఁ
గలుగఁజేసిన ముదివేల్పు సలువ
కీ కళ్యాణగాత్రిని నిర్మింపఁగా
నలవియే! కంటిమే! వింటిమే! యెందు
నర్కుండు వెన్నెలల్ గాసెనంచు. 4

మఱియు నీమె నిప్పుడు రాత్రిందివము లలంకారవిశే
షవిరచనము దక్కఁ దక్కొండుతోఁచింపని వయోవస్థ
పయికొన్న దని తలంచెదను.

చ. పొరిఁబొరి దిద్దుకొంటయును
ముంగురులం గబరీభరంబుఁ, బ

ల్వారుసకఁ గప్పఁబూఁతయు, వి
లాసముగాఁ గులికించుటల్ గోముల్
సరసపుఁ జూపుకోపులుఁ, బ
వాళపుఁబల్కులు, సిగ్గుపుట్టుటల్
దమరుణము కివ్వి నా ప్రతిప
దంబు నగించనిట్టు పోనల్.

విదూ. (ఆకారమును బోల్చి చింతించి వృత్తి) రమ్ము. దేవి గారి యెదుటికిఁ బోదము.

రాజు. అక్కఱలేదు ఇందుండి చూతము.

విదూ. ఏమిది? మాలుగుఁ బోతుపెద్దువలె నీ వడుగడుగునకు నలసిపోవుచున్నావు. తిప్పతీఁగిలాగున నీ విక్కడనే ప్రాఁకులాడుచుండుము. నేను దేవిగారి యొద్దకుఁ బోయెదను.

రాజు. నీ వేమి చేసినను జేయఁగలవు ననుఁ తస్కరువు పూఁచిన దన్న నేరుపింగా

విదూ: (నవ్వి యెదుటఁ జూచి) మిత్రుఁడా! పుట మెగసిన బంతిలాగునఁ బడుచు లేచుచు నున్నది!

రాజు: (నవ్వి) అవును, చెండాడుచున్నది ✓ 24/10/42

కవిరాజవిరాజితము

మణిమయనూపుర ఝల్ఝలశబ్దిత మంజులచారిపదక్రమమున్
ఝణఝణనాద వినోదలసద్రశ నాగళదుజ్జ్వల హారమునున్

హరిణాక్షి తరోచ్చల కంకణఝుళ్ళుంకారావ విశేషమనోజ్ఞమునై
హరిణాయిని కందుకకేళి హరించెనుఁ జిత్తము నీ సుమనఃశరునహా!
విదూ. అవునవును.

గీతిక

బిజిబిజి నిటునటు నడుగిడఁ
బయ్యెద పెనఁగొని జీరాడంగ
గిరగిరఁ దిరిగెడు వేనలి పయి
విచికిలము లిలను రాలఁగ
గణగణ గంటల మొలనూల్
మ్రోయఁగఁ గంకణముల్ ఝుళుఝుళ్ళుమనఁ
హరిణతగాత్రి బంతులాడు నదె
వలరాచకోలువుకహ్యముగ.

రాజు. సీ. చెమటచిత్తడిచేతఁ జిత్రకంబు కరంగి
వదనచంద్రుని కాంతి వ్యక్తపఱుప
వనువెంబడిఁ గరప్రమాణసంబులు
పైకి లెక్కింపఁబడుచుండ గ్రుక్కఁగొనక
కఘకునిగ్రహముఁ జూపు తత్పతనోత్ప
తనముల ననుసరించి దుముకులాడఁ
గాలియందెలుఁ జేతికంకణంబులు
ఝుళ్ళుఝుళ్ళు మంచును దాళికలన నెఱపఁ
జెలఁగి చెండాడు చున్న యీ కలువకంటి
కరతలాఘాత లాలిత్యసరణివలన

ద్వితీయాంకము

సారెకును గోర్కె లువ్విళు లూరి మదికి
నతిశయానందపారవశ్యము ఘటిల్లె

(మరలఁ పరికించి) ఆహాహా! యేమితాండవవేగము!

గీ. వలిపె పావడకుచ్చెళ్లు వలదు దార
హారపల్లులు మేఘధిక్కారివేణి
బంధమును జుల్కమండలభ్రమణములను
దిరిగెడును మూడుగొడుగులు తిరుగుకరణి.

(మరల నిరూపించి)

మ. స్మరతూణీరనికాశమా శ్రవణపా
శం బందహో! లోచన
స్ఫురదిందీవరనాళమున్ వలయితం
బుం జేసెనోనా, మనో
హరముం దాల్చెఁ గృశాంగి కుంకుమరస
న్యాసాతిగౌరంబుఁ గే
లిరయోద్రేకముహుర్ముహుర్గళిత తా
ళీపత్రతాటంకమున్.

విదూ. ఇప్పుడు కందుకకేళి చాలించినది.

రాజు: చాలించి యూరకుండలేదు. చేతఁ జెయి చేర్చుకొని
యెటిఁగినట్లు మనవంకఁ జూచుచున్నది. చూడు,

చ. నెలత నిజాననద్యుతి వి
నిర్జిత జర్జరితేందుబింబ పం
కిల మగుచెందు కేలఁ గొని,
కేళితమిన్ వెనుకొంచుఁ గోరికల్
మొలవఁగఁ గావి మోమున, న
ఖుల్ తుకలం గదలించు కేతకీ
దళములఁ బోలు దీర్ఘసము
దంచదపాంగములం గనున్ ననున్.

విదూ: రమ్ము సుందరి ననుసరింతము. ప్రేమతటాకమునకు గండిపడుఁగాక! కన్నుల కమృతగండూషము కలుగుఁ గాక! మదనునకుఁ జేయూఁత యీయఁబడు గాక! పంచమఝుంకారముల యధికారమంతటను జెల్లుఁగాక! పరిచారికాజనము విరహవేదనాభాజన మగునుగాక! మన్మథసంధివిగ్రహ మతిశయించునుగాక! ఎడ తెగని చింతచే చారాయణ బ్రాహ్మణుఁడు కంఠగతప్రాణుఁ డగునుగాక!

(ఇటునటు నడచి మెట్లు దిగుట నభినయించుచున్నారు)

విదూ: దేవుఁడు లేని దేవాలయమువలెను, అక్షరము లేని యుత్తరమువలెను, ఆమె యెక్కడను గనఁబడుట లేదెందుచేత!

రాజు: గంధర్వనగరివలెఁ గనఁబడుటయుఁ గలదు, కనఁబడక పోవుటయుఁ గలదు.

విదూ: రమ్ము. నిపుణముగాఁ బరికింతము. ఎక్కడనో యేస్తంభముచాటుననో దాఁగియుండును. (నలుదిక్కులు కలయఁజూచుచున్నాఁడు.)

రాజు: (విషాదముతో నేలమీఁదఁ జూచి) ✓ 21/11/62

చ. అడుగుల లత్తుకల్ గలయ

నంటిన యీమణికుట్టిమస్థలం

12 బెడపక తెల్పెడున్ సుదతి

యియ్యెడఁ గందుకకేళి సల్పుటన్

బడఁతుక గానరా దహహా!

పాటిలె సద్భుత మేదొ! హా! స్ఫురిం

చెదుఁ బరికింప, దీనిని సృ

జించె మరుం డొక మోహమాయగా!

(సంతాపము నభినయించి యంతటను జూచి)

చ. చెలువుగఁ గ్రుచ్చి వేనలినిఁ

జెర్వినపూసరు లిందుఁ జిందెఁ, గెం

13 పులజడబిల్ల డుల్లి యిట

భూసతికిం దిలకంబుఁ గూర్చెడున్,

అభరద్వాజ శాస్త్రులు

గలయఁగ రాలె నిందుఁ దెగి
కన్నియహారమునుండి ముత్యముల్,
దలఁగుచుఁ గర్ణపాశమును
దానిదె దుద్ధొకఁ డిందుఁ దోఁచెడున్.

విదూ: మేలు! ఇదిగో నిక్కడ నంపవలయు నని యుంచి నట్టుగా తాలవృంత మొకటి యున్నది. (పుచ్చుకొని విప్పి) ఎట్లూ? అక్షరములా! ఓహో! ప్రియవయస్య! అక్షరమును దీయఁగలుగుదువేని యిది యేమో చదువుము.

రాజు: (చదువుచున్నాఁడు.)

14 గీ. "అమరుఁ బరువంబు సకలాంగకములయందు
గన్నఁగవ కొక్కవింత ప్రాగల్భ్యమందు"

(చూచి) రెండుచరణములే ఇప్పుడునునాలుగుచరణములులేవు.

విదూ: పార్శ్వవాతరోగులవలె నెంతసేపని నిలువుఁగాళ్ల మీఁద నిలుచుండఁ గలము? కనుక రమ్ము, మత్తవారణింబ్రవేశింతము. (అట్లుచేయుచున్నారు.)

[తెరలో]

15 శా. కట్టా! వెల్వెలఁబాఱె నెమ్మొగము, డి
గ్గన్ జాఱె నేత్రప్రభల్
నిట్టూర్పుల్ మితిమీఱె బిట్టదరఁ గే
ళీ పద్మపత్రాగ్రముల్

ఒట్టే సు మ్మిఁక నీమనోగతుఁ డెవం
డో తెల్పవేనిం జెలీ!
గుట్టేలే సహపాంసుఖేలనసఖీ
గోష్ఠీప్రసంగంబులన్.

విదూ. (చమత్కరించి) జడవేయవయ్యా! ఏదో అమానుష వాక్కు వినఁబడుచున్నది.

రాజు గోడచాటున నెవ్వరో మాటలాడుచున్నారు

విదూ. ఎవరో నాకుఁ జెప్పుము.

రాజు ఎవరినో వలచి సిగ్గుచేఁ జెప్ప కూరకున్న యొకకన్నియచేఁ దద్రహస్యమును దానిచెలికత్తె చెప్పించుకొనుచున్నది.

[తెరలో వాక్సంభముతో]

చెలులారా! యిందు మర్మ మేమున్నది?

రాజు: మిత్రుఁడా! వింటివా?

విదూ. హిహీ! తెలిసినది. ఏమున్నది? పండితులు శూన్యవాదములు పెట్టుకొని, ఫలముసంగతి మఱచిపోయిన కోఁతులవలె, మూలమును విడిచి పయిపయిని ఆకలములతోనే, యల్లాడుచుందురు. ఇంక మూర్ఖులో, పనసతోఁటకాపులవలె మూలమును విడిచిపెట్టక ఫలమును సంగ్రహింతురు. తెలిసినదా? తెలియకపోయినఁ

జలిఁగించి చెప్పెదను. నేఁ జెప్పుచున్న మాట లెవరినిఁ గూర్చియో కాదు. నిన్నుఁగూర్చియే! చంద్రదర్శనము కాకుండ చంద్రకాంతపుబొమ్మ జాలువాఱు నఁటయ్యా!

రాజు: అవును. కారణము లేకుండ నీ విట్లు పలుకవు. పద్మ రాగమునకు ఆకరము లేకుండునా?

[తిరిగి తెరలో]

ద్విపదలు.

చెలువరో! క్రొత్తగాఁ జటిలింపఁబడిన
చెలువంపు ముత్తెంపుఁ జిప్పలనుండి
రాలుముత్తెము లట్లు గ్రాలునశ్రువుల
వాలుఁగన్నులనుండి వలదు రాల్పంగఁ
గాటుక నీటెల్లఁ గరఁగి పాఱంగఁ;
బాటలాధరి! నీదు వరతనూకదళి
రససిక్తచామీక రచ్ఛాయ లెసఁగి
వసివాడి వెల్వెలఁ బాఱె నేమిటికి?
కెంగేలి కేలిపంకేరుహాగ్రములు
బంగారుబొమ్మ! కంపంబు నొందంగ
వెడలించె దేటికే వేఁడినిట్టూర్పు
ఁ డరించి నీహార యష్టిపాడవున?
పోఁకె ముడియు జైకముడియు జాఱంగఁ
బాకంబు దప్పి దుర్బల వైతి వేమి?

రమణి! యంగము దినరాజమండలము
క్రమమునఁ బరిపాండురం బయ్యె నేమె?
చెప్పకుండెదు గాక చెలి! యివి యెల్లఁ
దప్పక యగ్గి విద్యాధర మల్ల
సందర్శనంబున సంభవించినవి,
యెందైన వికసించునే మఱి నల్ల
వావిలిపూవులు వనజారి లేక?
యీ వెఱుంగవుగాక యెఱుఁగమే మేము? -

విదూ :కలలోఁ గానఁబడినదియు, నుయ్యెల యెక్కి యూఁగి -దియు, విద్ధసాలభంజికారూపమున వెలసిన దియు, కందుకకేళిసల్పినదియు, కావ్యబంధమును గల్పించినదియు, నిమ్మదితయే సుమీ! ఈ మెను జూచు చుండుటచేతనే నీహృదయము బొత్తుగాఁ జెదరిపోవు చున్నది. ఇదివరలో జరిగినదానికి [illegible]

[తెరలో]

కాఁబట్టి చెలీ! మృగాంకావళీ; నే నిప్పుడు నిసృష్టార్థ దూతీతంత్రము నడపెదను.

రాజు : అదియే యిది. ఇప్పుడు మన్మథుఁడు మృగాంకావళి యనుపంచాక్షరిని నామనసునం దెక్కించుచున్నాఁడు.
[illegible]

[మరలఁ దెరలో]

నీయవస్థను నివేదించుటకయి మహారాజుగారిసముఖ
మునఁ జదువఁదగి, రెండుపద్యములుకూడ రచియించి
నాను. ప్రియసఖి వినఁ గోరెదను.

ఉ. "చందనకర్దమోల్లిఖితుఁ
 జంద్రునిఁ బ్రామెడుఁ బండ్లు గీఁటుచుం
గందుని కివ్విటూపు లని
 కట్టలుకన్ విరు లెల్ల ద్రుంచెడున్
వందనయోగ్యు మన్మథునిఁ
 బట్టుకతిట్టెడు నెత్తిమొత్తుచున్
సుందరి వెఱ్ఱిగొన్నదయి
 శోభనమూర్తినిఁ గాంచి నిన్నగిన్."

మఱియు

సీ. "తెకతెక నడుకునంగకముల వేఁడిచేఁ
 గాఁగులతో నీరు గాఁచవచ్చుఁ,
గంటికి నేలకొక్కట్లై ధారగాఁ బాఱు
 కన్నీటఁగాలువల్ గట్టవచ్చు,
నిబడమై ప్రసరించు నిట్టూర్పుచే వీడ
 దీపవర్తిలతికల నార్పంగవచ్చుఁ
బాండిమం బన నొప్పుపాలవెల్లి మునింగి
 యంగలక్ష్మిని వెదకంగవచ్చు

నేమి చెప్పెదు దేవ! యింకీవు వచ్చు
తొలుత వాతాయనమునందుఁ దొంగి తొంగి
చూచుచుండును రేయెల్ల సుదతి వినుము
చంద్రకిరణమ్ములకుఁ జేయి చాటు చేసి."

విదూ. నాకుఁ జూడఁగా నెవ్వరో బ్రహ్మరాక్షసులు కుంజం గరుడవికెలోఁ బ్రవేశించి మనలను బట్టుకొని వంచించుటకయి యిట్లు పేర్కొనుచున్నారని తోఁచుచున్నది. ఇదిగాక సంధ్యాసమయము భూతములకుఁ బ్రీతికరము, కనుక దిగుదము

రాజ. సరే లెమ్ము (దిగుట నభినయించున్నారు.)

[తెరలో]

దేవరవారి కీసాయంతనసంధ్య సుఖదాయిని యగునుగాక!
ఇప్పుడు,

మ. దినజీవుండు గతింప నెంజిలి విర
క్తిం జెంది సూర్యుండు వే
చనె నస్తాద్రికిఁ దాల్చి కోష్ణకరకా
షాయాంబరంబుల్, మఱిన్
జొనఁగుంజీఁకటి నించుకంత నలుపుం
జేకొంచు లోకంబు వా

1947 18

ల్చు నిజే ధూమప్రస్ఫురాణచిత్రపటసం
శోభాస్పదంబై ప్రభూ!

మఱియు నిది

సీ. సైరంధ్రి లతివలఁ జక్కఁగా నైసేయుచోఁ
గంకణంబులు బోగు కిలఁగువేళ
చెప్పుమేఁ బొత్తొడఁ గూర్పంగ దూతికల్
సంధివిగ్రహవిధుల్ జరపువేళ,
బోగంపుటిగురాకుఁ బోండ్లు పోఁడిమిమీఱ
మల్లెపూబాన్పు లమర్చువేళ
నిదుర మేల్కని వెండి మదనుండు
సమరసన్నాహంబుఁ బూని యొనర్చువేళ,

గీ విమలసౌధాగ్రమణికుట్టిములఁ బయినిఁ
జల్లనిపటీర సలిలంబుఁ జల్లువేళ,
కొమరుఁబ్రాయంపు దంపతుల్ కోర్కెలూర
మించి యభిలాషముల సంభ్రమించువేళ.

రాజు సంధ్యోపాసనముఁ జేసికొనుటకు దేవిభవనమునకు బోవుదము.

(అందఱు నిష్క్రమించుచున్నారు)

ప్రవేశము
~~తృతీయాంకము~~

[తరువాత చేటి ప్రవేశించుచున్నది]

చేటి: (ఇటునటునడచి) ప్రియసఖి విచక్షణను జూచి నే నెన్నా ళ్ళోయైనది. దాని నెప్పుడు చూతునాయని యెక్కుడు తహతహచే నాహృదయ మెండఁబెట్టిన యేనుఁగుదంత మువలెఁ బగిలి పిగుల నున్నది. నా కిప్పుడది యెక్కడఁ గానఁబడును? (ఎదుటఁజూచి) ఏమీ! ఇదిగో ప్రియసఖి యేమో యాలోచించుకొనుచు నీ వంకనే వచ్చుచున్నది.

[తరువాత నట్టివైఖరిగల రెండవచేటి ప్రవేశించుచున్నది.]

చేటి. ఓహో! మహామంత్రిగారి స్వామికార్యభక్తి సాటిలేని దిగా నున్నది.

పరిభవ. ఏమీ! మహాభాగ్యసంపన్నుల కార్యసిద్ధివలెనే ప్రియ సఖి తలఁచినంతనే తారసిల్లినది! కనుక వెనుకపాటున వెళ్ళి కన్నులు మూసెదను. ప్రవేశించినది

(అట్లు చేయుచున్నది.)

ద్వితీయ ప్రియసఖియైన సులక్షణ చేతులతో నంటినట్లున్నది

(ప్రకాశముగా) చెలీ! సులక్షణా? తెలిసికొన్నానే! కన్నులు వదలు!

సుల (కన్నులువదలి చనువుతోఁగూడిన కోపముతో) తడిసి బిఱ్ఱబిగిసిన జనపనార త్రాటి ముడివలె మన స్నేహమెంతో గాఢమైనదిగదా! దాన్నైనను విచారింపక తోఁకదీసిన పిచ్చుకవలెఁ గనఁబడకుండఁ బోతివి నాకు నీమీఁద గోపము రాకుండునఁటే?

విచక్షణ (బతిమాలుచు) చెలీ! సులక్షణా! కోపపడకే! ఈ తప్పు మహామంత్రి భాగురాయణుని నియోగము చేసినది కాని నేను జేసినదికాదే!

సుల (చిరునగవుతో) మంత్రాంగశక్తియందు మాఱులేని దానవు.

విచ. ఇవియన్నియు అబలలు సేయఁదగిన యాఁడుమంత్రాంగములుగదా?

సుల ఆఁడుమంత్రాంగము లగుటచేతనే ఆఁడువాండ్రిగపడక పోవుట! అందుచేతనే మముబోంట్లను కన్నుల కడ్డమై గప్పుచు నాతోఁ దన్నుకొనిపోవుట!

విచ అయినచో నీవు నేయుచున్న మంత్రాంగమేమో కొంచెము చెప్పుము!

సుల. నీవు చెప్పినపిమ్మట నేను జెప్పెదను. ముందు నూవిమం త్రులను మేమి గదా [illegible] [illegible] మంత్రములను సంత లించుకొనుచున్నది?

విచ. అట్లయిన వినుము. [illegible] సంపన్నుం డైన భాగురాయణుండు నన్ను గౌరవముతోఁ జేరఁజీరి "విచక్షణా! నీవు నా కొక్క రాచకార్యమునందుఁ దోడుపడవలయును" అని సెలవిచ్చెను

సుల. ఏమే నీబుద్ధివిభవము! మహామంత్రిగారు సయితము నీవల్ల నొక మహత్కార్యము సాధింపఁ బడఁగలదని తలఁచుచున్నారు! వకుళావళీవాసనలు వలపు గొలుపు నని చెప్పవలయునా? తరువాత, తరువాత, [illegible]

విచ. తరువాత నేను మిగుల వినయముతోఁ జిత్తమంటిని. అప్పుడాయన "మృగాంకవర్మ మృగాంకావళి" యని సెలవిచ్చిరి.

సుల. తరువాత, తరువాత,

విచ. తరువాత "ఆవన్నెలాడిం బెండ్లియాడి మహారాజశ్రీ విద్యాధరమల్లదేవుఁడు మహాతల చక్రవర్తియగును గనుక, నీవెట్లయినను [illegible] [illegible] [illegible] కొనివచ్చి గోడలోని సందుత్రోవలగుండ [illegible] ప్రవేశపెట్టి, యందు మహారాజుగారు [illegible]

స్వప్నమని భ్రమనొందునట్లు సేయవలయును. ఆపిమ్మట నెప్పు డెప్పుడేమేమి చేయవలయునో యదియెల్ల నీకు హరదాసుఁడు తెలుపుచుండును" అనికూడ సెల విచ్చెను. నీవుకూడ నా ముఖ్యసఖులలోఁ ప్రియసఖివే కనుక ఈమహారాజకార్యరహస్యమునందుఁ దోడు చూపవలయునని వేఁడుచున్నాను. నొక్కరుండ మేడ యెక్కలేముగదా? తరువాత నేను హరదాసుఁడు చెప్పిన కార్యపద్ధతి ననుసరించి మృగాంకావళితో నమ్మకముపుట్ట నిట్లంటిని. "చెలీ! మృగాంకావళీ! యీ వాసభవనమునఁ బూవిలుతుఁడు వెలసియున్నాఁడు. నీవాతని దర్శించి నీమెడలోని హారము గానుకిచ్చి పూజింపుము. పూజింతువేని నీకట్టి కాంతుఁడు లభింపఁ గలఁడు" అని ఆమెయు నట్లుచేసెను. నేను అంతటితో నూరకుండలేదు. ఉయ్యాలయెక్కి యూఁగుచున్న యక్కలికిమిన్నను వెండియుం జూపించితిని. కేళీశైలా సములోని పటికపు టాతిగోడలపయి నామెరూపు నామె చేతనే స్ఫుటముగా వ్రాయించితిని. సారంగముల గుండెఁ గంబమునం బ్రవేశపెట్టి యామెచే రాజుగారు వినునట్లుగాఁ బలుకులు పలికించితిని, పదములు పాడించితిని.

సుల అచిన్నదాని చిన్నెలు వన్నెలు చిత్రగించినారుగదా.

ఇప్పుడు మహారాజుగా రేమగా నున్నారు?

విచ కేళీరణితోషి సయ్యాటలఁ బాలుపడి బేలుపడు నడవి

యేనుఁగు చందమున నున్నవారు మఱియు లేఁబోఁకి

పాత్తుల ధిక్కరించు చొక్కని ద్రావిడాంగనల పలు

వరుసలట్లు తెలివిమీఱు లేటవెన్నెలకు దద్దఱిలి

తబ్బిబ్బుగఁ బలుకుచున్నవారు అది యెట్లంటేని,

"మ. సనేకాంతం బొడిసేయుఁ డీ క్షణములోఁ

జంద్రున్, మషీకూర్చికల్

గొని రేబోటెమొగానఁ జక్కఁగ మసిం

గొట్టుండి నల్పెక్కఁ, బే

ర్చిన కిన్కన్ హరియింపుఁడీ కుముదల

క్ష్మిన్ మంత్రతంత్రంబులన్

గననోర్తున్ లలనాముఖాంకితసువి

గ్భాగంబు లక్షైనచోఁ!"

సుల. ఇంక నామెయవస్థ యెట్లున్నది?

విచ."ఉ. ఆడదు పూవుఁదోటఁ, గాని

యాడదు వెన్నెలతేట, బోటులం

గూడదు, కేళిమంటపము

గుమ్మమువంకను దొంగిచూడదున్

వేఁడదు వేషపోషణము,
వీడదు కెంజగురాకువాన్పుఁ, బూఁ-
బోఁడిఁ గలయ నవ్యుఁడు
మోహన రూపవిభావనా రతిన్."

మఱియిప్పుడు నీవు చేయుచున్న [illegible] త్రాంగమే మో
చెప్పఁగోరెదను.

సాల. విను చెప్పెదను. ఒకప్పుడు మహారాజుగారు నాయం
దలి యనుగ్రహముచే నాచెవిలో "నీకొక్క రహస్యము
చెప్పెదనుగాని దేవిగారికి మాత్రము తెలియనీయఁ
గూడదు" అని యానతిచ్చిరి.

విచ అది యెట్టిది?

సుల: ఎట్టిదా? "అబద్ధపుఁ బెండ్లిచే నటమటనొందిన యశకింపఁ
[illegible] దేవిగారి దాదికూఁతును జేలు
పుచ్చఁ గోరుచున్నవాఁడు. కావున నీవు పొద్దు
గ్రుంకిన వెనుక దట్టమ్ముగఁ గ్రమ్ము సంజెచీకటిలోఁ
బొగడమ్రానిపైనెక్కి, యుద్యానవీథి నొంటిగఁబోవు
మేఖలనుగూర్చి పుక్కిటిమాటలుగా ఓసీ! మేఖలా!
నీవీనై [illegible] నేఁడే ప్రదోషవేళను మరణము
నొందెదవు, అని చూడు" మనిరి నేను దానితో
నట్లె యాడితిని. ✓ 23/11/62

విచ. తరువాత, తరువాత

సుల తరువాత నేనప్పుఁడు భయముచే నొడలు వడవడ
వడంకఁ జెదరిన హృదయము నెట్టకేలకుఁ బదిలపఱచు
కొని, చెట్టుపైకిఁ దిరిగి చేతులుమోడ్చి, "భగవతీ!
అశరీరవాణీ! నీవు నాయందలి కరుణచే నాకుఁ గలుగఁ
బోవు మరణము నెఱింగించితివికదా! తల్లీ! యింక నే
నెట్లుబ్రతుకఁగలనో యదిసయితము నెఱింగింపుము."
అని వేఁడుకొనెను.

విచ: తరువాత, తరువాత.

సుల. తరువాత దానితో నిట్లంటిని. "గాంధర్వవేదవిచక్షణుఁ
డగు బ్రాహ్మణుని నొక్కని సమధికసత్కారములచే
సంప్రీతుఁ జేసి యాతని యడుగులవ్రాలి కార్యసందున
నిలిచి చరింతువేని నీవు బ్రతుకఁగలవు" అని

విచ: ఓహో! యేమే నీనేర్పు. మునులుగూడ బ్రాహ్మణునిపాద
ములవలనఁ బవిత్రత్వ మబ్బుచున్నదని చెప్పుచున్నారు.

సుల (ఆలోచించి) ఇది యంతయు ఆబ్రాహ్మణుని కపట
నాటక కపనమే!

విచ. తరువాత, తరువాత.

సుల. తరువాత నామాటలు విన్నదై కాటుకనీటను గడిగి
వేయుచున్న కన్నీటిధారలను మాటిమాటికిఁ దుడిచి

వైచికొనుచు మేఖల తిన్నగా మహారాజుగారి చేరువ నున్న దేవిగారి యొద్దకువచ్చి యామెతో నేను విను చుండఁగా నడచిన సర్వవృత్తాంతమును నివేదించెను. అప్పుడు దేవిగారినిఁ గలఁక దేర్చుటకును, చారాయణుని కోరిక నెరవేర్చుటకును వచ్చియుండిన ప్రభువువారు "సుందరీ! దిగులొందవలదు ఏమందువేని, గాంధర్వ వేద విచక్షణుఁడగు బ్రాహ్మణుఁడు మనకు స్వాధీనుఁడుగానే యున్నవాఁడు. కనుక నధరబింబము నశ్రు జలముచే నెందుకు తడిపెదవు" అని దేవిగారిని కుదురు కొల్పిరి. ఆవున్నను నే-డే-యని దేవిగారితో నేనుఁ జెప్పఁగా పూజాసంభారమును సిద్ధము చేయవలసినదని నన్నుఁ బంపినారు.

విచ సరే! రమ్ము, వారి సెలవుచొప్పున నడచుకొందము.

(ఇద్దఱు నిష్క్రమించుచున్నారు)

ఇది ప్రవేశకము.

తృతీయాంకము

[తరువాత గాఢోత్కంఠుఁడై రాజును, స్నానశుచియై విదూషకుఁడును బ్రవేశించుచున్నారు.]

రాజు: (అనుధ్యానము నభినయించి)

గీ. పాడుచుకొని గుబ్బచనుదోయి పొటమరింప
ముడిఁగి వళిరేఖలన్నియు నడఁగిమడఁగ
బోటికై దండ గొంచును బొట్టవ్రేళ్ళ
నిలిచి యత్తరి ననుఁజూచు నెలఁతదలఁతు.

విదూ: ఉండవయ్యా! నన్నిప్పుడు మాటాడించకు. దేవిగారి సన్నిధానమందు మేఖలను బ్రతికించవలెను. (తనలో) ఆఁ! దుష్టదాసి! దుర్బుద్ధుఁడైన చారాయణ బ్రాహ్మణుఁ డిప్పుడే మీఁదఁబడఁగలఁడు.

రాజు: (వినిపించుకొనక పయిపద్యమునే చదువుచున్నాఁడు.)

విదూ: అదేపనిగా నామెను దలఁచుకోకు. అగినిమంట లెగయించు నాఁడుపిశాచ మది.

రాజు: ఏమంటివి? అగినిమంట లెగయించునా? అటయిన నీచెవులకు కోకిలకాకలీకలగీతికలు చీఁదఱ గొలుప వలయును. నీకన్నుల కమృతవర్షముఁ గురిసెడి చంద్ర బింబము కాఁకచేయ వలయును. నీయొడలికి మంచి గందపుఁబూఁత మంటలెత్తింపవలయును.

విదూ: ఔనులే. నేను కేరడము లాడినాను. నీవు నీటినుండి క్షీరమును వేఱుపఱచు హంసవలెనే సర్వసత్పురుషుల యొక్కయు సారమును గ్రహించినాఁడవు. ఏమి చెప్ప దును? అలసుఁడు పద్యమువలెనే అయ్యగారమ్మగారిని మఱచినారు.

రాజు. ఎంతమాట! ఆబాల్యప్రవర్ధిత పరిరూఢప్రేమ యగు దేవిని మఱతునా? మఱేమన్న,

క. నెలఁతలతలఁ గడకాలిడి
వలఫులకాణాచి భుక్తపఱచుకొనియె దే
వి, లతాంతశరుని పనుపునఁ
జెలియుం బంచుకొనదయె చెఱిసగమయ్యెన్.

విదూ. అందుచేతనే కాఁబోలు నీహృదయ ముయ్యేలవలె ముం దుకు వెనుకకు నూఁగులాడుచున్నది.

రాజు. వయస్యా! నీవు చెప్పినమాటి యథార్థము. ఏమందు వేని,

గీ. అభినవానురాగ మపరాధ మోర్వదు
చనదు సలిపినైన జాజిసరము.
దేవితోడి చెలిమిఁ దెగింపఁ గూడదు, వాడె
ననుచు వకుళమాలఁ జనదువిడువ.

విదూ. అహ్హో! యెండుకు వచ్చిన యిచ్ఛకాలివి? ఇంతటి శాసు బడగొట్టకుండఁ దలిరుటాకు తలయెత్తగదు. ఇం తేగాక క్రొత్తగనుపులఁ బొటమరించి నిగనిగలాడు చిగురుమొటికల మేయ మరగి పోతరించు లేడిపోతు దవనపు మడియందుఁ దవిలి క్రీడింపదు.

రాజు మిత్రుఁడా! నీనోటి కడ్డులేదు. చేయరాని శంకలు చేయుచున్నాఁడవు.

విదూ ఈగొడవ నాకేల? ఇదిగో, చెప్పుచున్నాను విను. నన్ని ప్పుడేమియు మాటాడించవద్దు దేవిగారి సమక్షమున మేఖలను బ్రదికింపవలెను

[తరువాత దేవియు, సన్నగు రాలయి మేఖలయు, విభవానుసారముగాఁ బరివారమును బ్రవేశించుచున్నారు.]

దేవి. చెలీ!సులక్షణా! అంతఃపురము ముందటివసారలో నార్యపుత్రుఁడును చారాయణబ్రాహ్మణుఁడును ఉన్నారే?

సు॥ దేవితో నేను మఱియొకవిధముగా మనవిచేయుదునా?

విదూ వయస్యా! యీవసారాలోఁ గూర్చుందము (అట్లు చేయుచున్నారు.)

దేవి (చేరవచ్చి) జయము! ఆర్యపుత్రునికి జయము! అయ్యా! చారాయణా! మేఖలను బ్రదికించి నాకు ధాత్రేయికా భిక్షము పెట్టుము.

విదూ: ఇదిగో సిద్ధముగా నున్నాను.

మేఖల. (దోసిలియొగ్గి) అయ్యా! చారాయణ! ఈదాసురాలు మహాబ్రాహ్మణుఁడవైన నిన్ను శరణుచొచ్చుచున్నది. (అంతని యడుగులపయి శిరస్సుఁ జేర్చుచున్నది.)

[తెరలో]

ఏదీ యాచెడుగుదాసి? ఏదీ యెందున్నది? మేము కాల పురుషులము. మెదలకుండ మెడకు సంకిళ్ళు వేసి మేఖలను గట్టి యీడ్చుకొనిపోవవచ్చినారము

విదూ. (పలుతెఱఁగులఁ బాడుచు దండకాష్ఠము నెత్తిపట్టుకొని) పింగళికావల్లభుఁడను, గాంధర్వ పానిచతురుఁడను. నేను రక్షకుఁడనై నిలిచియుండఁగా కాలుఁ డనఁగా నెవఁడు? కాలపురుషులనఁగా నెవ్వరు? కాలశృంఖల యనఁగా నెట్టిది? (బహువిధముగా చిందులు త్రొక్కు-చున్నాఁడు)

మేఖ (కాళ్ళలో దూరి) రక్షింపుము, రక్షింపుము.

విదూ (గట్టిగాఁ బాడుచు, పెడమొగముగా) చూడు మహా రాజా! చూడు. విలాసినీ మన్మధరథాధిరూఢుఁడైన నీ ప్రియవయస్యునిఁ జూడు.(కొంచెము గట్టిగా)చూచితిరా నాబ్రాహ్మణత్వముయొక్క- మహిమ? కాలపురుషులు

గొలుసులు గలగలలాడ గోచులూడఁ బికాపికలయి
నాఁడు.

మేఖ. అప్పుడయినాఁ [illegible]గాను.

విదూ. (చఱచుకొనుచు [illegible]) ఆఁ! తొత్తుకొడుకురా! ఆబ
[illegible] పంక్తిచేఁ బీడించినందుకు ఆగ్రహాగ్రస్తుఁడయి
బారా[illegible]హ్మణుఁడు నీకు శాస్త్రి చేసినాఁడు
[illegible] బ్రాహ్మణాగ్రణులచే నాయింటిలోనావిడ నను
బొట్టునకుమాత్రము భంగము రాదనితలఁచుచున్నాను.

మేఖ. (పి[illegible]ంది యేడ్చుచున్నది.)

దేవి. ఆర్యపుత్రా! నాప్రియసఖియైన మేఖల నీపరిహాసముగా
[illegible]చుట తగినదిగాను సరిపోయినదిగాను ఉన్నది
గదా?

విదూ. మహారాజుగారి ప్రియవయస్యు నాపరిహాసముగా నుడి
కించుట దేవిగారికిఁ దగినదేమి? సరిపోయినదేమి?

దేవి. భర్తగారి బంధువుగదా యని యిది నీతోఁ గొంచెము
పరియాచకము చేసినది.

విదూ. దేవిగారి చుట్టముగదా యని దీనితో నేను గొంచెము
కోతిగ మాటాడినాను.

మేఖ. దేవి యిప్పుడు సమాధానము చెప్పనుగలదు, శాస్త్రి
చేయనుగలదు. మహారాజుగారెట్లాడించిన నట్లాడు

చున్నాఁడు. మొగలిపువ్వువాసన తుమ్మెదలకుఁ బ్రీతికారి,
చంద్ర మొద్దునకి సౌరభము కూడినా?

(దేవి పేరు నభినయించుచుఁ బరవశముతో నిట్టూర్పు విడుచుచున్నాఁడు.)

విదూ॰ వయస్యా! యిప్పు డీగన్నెను లేకుండఁ జేసినాను.

రాజు: దేవి మిక్కిలి చిన్నఁబుచ్చుకొని యేడ్చుచు వెడలి పోయినది

విదూ॰ ఏమవనీ! ఏమవనీ! యేడ్చినంతమాత్రమున ముత్యా లేమియు రాలిపోవులే. రమ్ము. ఎదుటియుద్యానము నకుఁ బోదము. (ఇటునటు నడచుచున్నారు.)

విదూ॰ ఇదిగో నాచేయిపట్టుకొని యడుగులు మెల్లగా నిడుచు నడువుము. ఏమంటేని లెక్కకుమీఱిన తుమ్మెద బారులచేఁ గూర్పఁబడినట్లును, కోయిలమూఁకలవలన గలిగింపబడినట్లును, చమురువయిచి మెదిచినపదను కాటుకముద్దలవలనఁ బుట్టింపబడినట్లును, ఇంద్రనీల మాణిక్యముల పొడులవలనఁ బొడమింపం బడినట్లును, గరళకంఠునికంఠకాంతులచే ఘటియింపఁ బడినట్లును, నీలవర్ణుని నెమ్మేనినుండి నిర్గమించినట్లును, విధుకళం కమువలన వెడలింపఁ బడినట్లును, నీలోత్పలదళములచే నిర్మింపఁబడినట్లును, కరిమదధారలచేఁ గల్పింపఁబడి

నాగాను, గ్రమ్మిచిమ్మచీకటి మిన్ను నిగిడ్చెడిది, దూరమిది
చేసవికి నలుపిది, తెలుపిది, కొంచెమిదిగొప్పయిది, యని
యేర్పరింపగ నీక లోకమును జీర్ణింపఁజూచుచున్నది.

ఇ. అవును నిజమే.

గీ. కిడిశిరంపఁదగిన చెంజీకటిని దిక్కు-
లొడలినోరసినట్టు లుండు, మఱియుఁ
గాలినడక కిముడు కరణి భూవలయంబు
దగును, నోసలి బంటి యగును నభము.

ఇప్పుడు కొంచెమూహచేసెదను.

సీ. చెవిసంది నెమిలిపించెముఁ జెర్వి
సందిళ్ళఁ బచ్చలకడియముల్ పరిఢవించి
యుదుటుగుబ్బలపైనిఁ ద్రిదశేంద్రు
మణిసాంద్ర హారవల్లరుల సొంపారఁదాల్చి
వదనమండలముపైఁ బదనుకస్తురితోడ
మకరికాపత్రసంపదలు నించి
సిగలచుట్టును నల్లదాగలదండలుచుట్టి
నీలికోకలుగట్టి వీంగులుకఁ
బ్రియుల నభిసరింపఁగఁగోరి వెడలుచున్న
విపులజఘనల శృంగారవేష లీల

చెలిమిఁ బాటించుఁ జీఁకట్లు కిమిమిత్రోడ
రంగురంగునఁ గలసె ననంగఁ గనుడు

[తెరలో]

సీ. మఱుఁగఁగాఁగినపాల మ ంచు
కరముల గిలిగింత [illegible]
భువనత్రితయదివ్యభవనం కెపుడు
నవసుధారసలేపనంపుఁ గుంచె
సిద్ధౌషధంబయి చెలఁగి యెవ్వనివెల్గు
మదనవల్లి నివుళ్ళు పొదలఁజేయుఁ
జివురువిల్తుని కేళి భవనాంగణమునకుఁ,
జారుచందనపంక చర్చ యెవఁడు
అతఁడు వెలుఁగొందుఁ గుంకుమన్యాసగౌర
మానినీరమ్య వదనోప మానమూర్తి
ఘటితచక్రవాకమిథున పటుతరార్తి
సాంద్రతరకీర్తి యామినీచక్రవర్తి.
మ. నలినంబుల్ మలినంబులయ్యెడు, జనా
నందాంశు చంద్రుండు క
ల్గుఁ నవ్వున్, రజనీరమావిమలము
క్తాహారతారాళి బి

ట్టలరున్ నల్దెసలన్, రథాంగములు ద
గ్గాంగంబులై పంగు వె
న్నెలకాఁకం గవపోకకున్ హతవిధిన్
నిందించుచుం గుందెఁడున్

[తిరిగి తెరలో]

మ. తొలుతన్ నివ్వెరిముల్లుల క్లైసఁగిఁ, తో
డ్తోఁ గేతకాగ్రిద్యుతుల్
దలఁపంజొప్పడి యంతటన్ బిసలతా
లావణ్యముందాల్చి, యా
వల ధారాంబువిడంబనంబులయి, యా
పైఁ దారహారప్రభా
నిలయంబై స్ఫటికంపు దండములనన్
వెల్గున్ సుధాంశుద్యుతుల్.

మఱియు దేవా! చిత్తగింపుము.

మ. సురదంతావళదంతఖండమునకున్
జోడైన యాకారమున్
బరఁగం దాలిచి, స్వచ్ఛహార్తికలతా
ప్రాలంబ లంబద్యుతుల్
నెరయం జందనపిచ్ఛిలంబుగ దివిన్
నిర్మించుచుం, బొల్చు జం

దురుడ్శింతుల్ స్మరలేఖలం జదువగం
దోడ్డైన దీపంబనన్

విదూ॰ ఇదిగో నిది కలకంఠి యను దేవిగారి నాగరిణి. పున్నమ చంద్రుడు పొడసూపగానే దానిమాట విని కర్పూర చందుర్డను మాగధుడు చంద్రోదయవర్ణనము చేయుచున్నాడు. నాకును నోరు గులగుల లాడు చున్నది. నేను గూడ వర్ణించెదను. చీకటి కాటుక జక్కగ బట్టించిన యాకసపు నల్లబల్లపయి దెల్లగ నొప్పు చుక్కల పేరి యక్కరములు జాబిలి బుడ్డి నుండి జాలువాఱు వెన్నెలసుద్ద పాలచే దద్దయు రూపు చెడుచున్నవి.

రాజు. మిత్రుడా! నీకిప్పటికిని జిన్నతనపు ధోరణి వదలినది కాదు.

విదూ: సందె వార్చుచున్నప్పుడు మాత్రము కోతి కోతిచేష్ట లను వినుచునా? పోనీలే. ప్రౌఢోక్తులతోనే వర్ణించెదను,

మ్రుది॰ అకలంకమౌ మకరందలం బగు దిగంగనాముఖనం
ఒకశంకను మచందనంబగు ధరాబ్ధ దృగ్భ్రమణం
ఒకంజము చూతమై తగుననంగి దివ్యాయుధం
ఒకల్పవటిని జిబిస్ శశిక శోభమె పారగన్

రాజు (అంతటను జూచి వలవంత నభినయించి) భగవంతుడ

10/12/62

వైన యామిసీనాఁ! ఇదియేమిః నివ్యాపారము విరుద్ధ
ముగా నున్నది!

శా. క్షీరాబ్ధిన్ జనుంబు, సోదరులు ల
స్శ్రీకౌస్తుభంబుల్, సుధా
ధారాపాతము లంకజాతము, సుహృ
ద్వర్గంబు నీలాబ్జముల్
వైరంబింతుల మోము దామరలతోఁ, భా
వింప సర్వజ్ఞ చూ
డారత్నం బవుచందు! నీకగునె సన్
దాయన్ శిఖిజ్వాలలన్?

12.

(నలుదెసలు చూచి)

ఉ. లంబుగఁ గేతకోదరద
ళంబులఁ బిండిన సారమట్లు నా
లంబయి, హారమౌక్తిక మ
ణిద్యుతి నెయ్యదియొప్పె, నిగ్గదే
చెంబుల ముంచి యెత్తనయి,
చేరల జుట్టఁగనై, మృణాళ ఖం
డంబులు గోసలనై, పొసఁగుఁ
జంద్రిక చందుఁడేఁపు సూపఁగన్.

(ఆలోచించి)

చంద్రునియొక్క స్వేచ్ఛభావమే మాబోంట్లకు
ప్రాణసంకటము. ప్రాణమును దీసెడివిషము స్వేచ్ఛ
ముగా నుండుటలేదా? (వేడుచు)

గీ. కళయుఁ గాంతిమాసి కలువరేఁడు చనంగ
విరహిజనులు వెతలు వీడి మనఁగఁ
జంచుపుటములను గ్రహించి వెన్నెలఁగుతి
యారఁ గ్రోలరే చకోరులార!
(ఎదుటఁజూచి)
అదే మృగాంకావళి!

విదూ. అవును. అది మృగాంకావళియే! ఒక్కచంద్రుని కింత
కాంతిసంపదయుండదు.

రాజు. కనుక మనమిప్పు డీయరఁటిచెట్లచాటుననుండి వీరి
విస్రంభాలాపములను వీనుల విందుగా తనివితీఱ
విందము.

(అట్లు చేయుచున్నారు.)

[తరువాత మృగాంకావళియు విచక్షణయుఁ
బ్రవేశించుచున్నారు.]

మృగాం: (అనుధ్యానము నభినయించి "చందనకర్దమోల్లిఖితు" అను వెనుకటి పద్యమును జదువుచున్నది.)

రాజు. (ఖేదముతో) ఓహో! ఈ కలికిపలుకులు మదన మం
త్రాక్షరములుగా నున్నవి!

విదూ అవేమో నాకు దెలియవుగాని, మన్మథహతకుని చేతి బల్లెములు నాఁడిగిలనని యెఱుఁగుదును.

రాజు మ. మెడముత్తెంపుసరుల్, చనుంగవపయిన్
మేలైనకర్పూరపుం
బొడియుం, గేలుఁగవన్ మృణాళవలయం
బుల్, మేనఁగందంబునున్
మెఱుగుం బట్టముఁ గల్గి భామిని సభా
మధ్యస్థుఁడౌ చంద్రుచే
విడువంబడ్డ నిజాధిదేవతయనన్
వెల్గొందెడున్ రాతిరిన్.

విదూ. అవునవును. పయినుండి యూడిపడిన చంద్రాధిదేవతయే యీమె. ఏమనఁగా నీయింతిచే నింతకుముందే విడువఁబడిన మృగలాంఛనుని మండలమధ్యప్రదేశ ము కందు నెపమున మాసి మచ్చపడిన ట్లున్నది.

రాజు: మిత్రుఁడా! పెంపునొందిన వెన్నెలవెలుఁగులో సైతము ఇవ్వేలఁదిమిన్న విరహపాండిమము విస్పష్టముగానే కనఁబడుచున్నదిసుమీ! ముత్యాలహారములో సంకు పూసలేవో సన్నముత్తెములేవో తెలియవుగనుక నా?

గీ. ఛాయపసుపుఁగొమ్మ చాయలీనెడు మేన
విరహపాండిమంబు విస్తరిల్లెఁ

గాంచనంబుతోఁడ గరఁగించి ...ంబుఁ
బడఁతి యొడలు సేయఁబడెనో యనఁగ.

విదూ: పాదరసము పోసిన బంగారముపలె నీపుపుఁబోఁడి లావణ్యము పచ్చపచ్చగను దెల్లతెల్లగను గనుపట్టు చున్నది.

మృగాం: అయ్యో! హృదయమా! చాలిం బూచిన వెమో కన్నులు! నగుమను నీవుతోటు ప్రియుచుఁడుట మిక్కలి యాశ్చర్యముగా నున్నదే! అవును. పుక్కిలించి కల్లుమి యుటయేమో పొగడమ్రాని మొదలను, కల్లువాసన గ్రక్కుట యేమో పువ్వులును.

విదూ. ఇట్లనుచున్న దేమికారణము!

రాజు: ఇదికారణము. దీనిహృదయము వలపుఁజెంది తగులు కొన్నది. అందుచేతనే దానితో వేఁగలేక (పిసిగి... చున్నది) ...

మృగాం: కర్పూరపుఁ గంకవలెఁ జలనివాఁడవైన యోవిద్యా ధరమల్ల నీవును దపించుచున్నాఁడవని నాకూఅట యెట్లుగలుగును? చంద్రకాంతమణి నిప్పులుగ్రక్కుచు న్నప్పుడు చేయుఁదగిన దేమున్నది?

రాజు. ధన్యుఁడను మృగాంకావళిచే నిపుణముగా నెత్తిపొ డువఁ దగినవాఁడవయినందున నే నిప్పు డెంతయు ధన్యుఁడను.

మృగాం. చెలీ! మన్మథుఁడు సామాన్యపుష్పబాణుఁడేయయిన అతనుఁడైన మముబోంట్ల నిట్లు బాధింపఁ గలుగునా? నిశ్చయముగా నతని బాణములు విషకుసుమమయము లయి యుండవలెను.

రాజు. సలిలరూపమయ్యును మంచు దహించుచుండుట లేదా? అటువలెనే కుసుమమయ మయ్యును మన్మథుని బాణపంచకము స్వభావముచేతనే తీక్ష్ణమయినది.

విదూ. వయస్యా! వానకాలపు టిసుకబొమ్మవలె క్షణక్షణమును గృశించుచున్న యీకన్నియను జూడ నెవనికి దుఃఖము కలుగకుండును? మ్లానమయ్యును మడువక కందళి పరిమళము గలదియేసుమీ! విరహభరమున సుక్కియు నీమెరూపము మనోహరముగానే యున్నది. పసివాడియు గోరంటపూదండవలె రక్తత్వము చక్కఁగాఁ బ్రకటనసేయుచున్నది.

మృగాం: చెలీ! యిప్పు డేమి చేయుదును? ప్రేమణటాకము కొట్టివేయ శక్యముగాకున్నది. (ఖేదముతో) సఖీ! ఆయనకు జాలి లేకున్నది. పరుల దుఃఖమునుజూచి దుఃఖపడెడు జనలు ప్రపంచమునందు లెక్కకు మిక్కిలి తక్కువగా నున్నారు. *కుసుమోత్పీడవిడం

* ఈవాక్యమునందలి యర్థము : చారణీయము

బనముచూపకుండ ఝుంకారములుచేయుతుమ్మెదలరు
దు గదా! ఓయీ! మన్మథ! ముజ్జగమునందును విలు
కాఁడవన్న నీవొక్కఁడవేసుమీ! చంద్రశేఖరునిచేఁ
బరీక్షింపఁబడిన తీక్ష్ణత్వముగల నీశరములచే నబలా
జనమును బ్రహరించుచు సిగ్గునొందకున్నాఁడవు!
అంతే! ఆఁడువాండ్రమీఁదనే నీ యారభటి?

రాజు ఓకుసుమకోమలీ! ఆర్భటి కాదు. ప్రచండార్భటియుఁ
వలయును

విదూ: (పక్కున నవ్వి) అనంగుని కారభటి యనఁగానే నాకు
నవ్వు పట్టరాకున్నది.

రాజు. ఇదియేమి? పెద్దనవ్వు నవ్వి దీనిని బెదరఁగొట్టినాఁడవు.

మృగాం. చెలీ! విచక్షణా! యిక్కడ నెవ్వరో యున్నట్లుగా
నున్నది.

విచక్షణ అట్లయిన మన మీ మరఁటి చెట్లచాటుననుండి
యదియేమో తెలిసికొందము.(అట్లు చేయుచున్నారు)

విదూ: రమ్ము. మన మందుఁ బ్రవేశింతము. (అట్లుచేయు
చున్నారు.)

రాజు: (శైత్యోపచారసామగ్రినిఁ జూచి చేతఁ బుచ్చుకొనుట
నభినయించి)

గీ. చేతి కడియమయ్యెఁ జెలికీమృణాళి మీ
చిగురు మగువచెవినిఁ జెరువఁ బడియె
నీయరంటియాకు నింతి యంశుకమయ్యె
నతను తాప మింఁదు నద్భుతముల్ల.

కాఁబట్టి ప్రియురాలిచే ననుభవింపఁబడి విడిచిపెట్టఁ బడిన యీశిశిరోపచారసామగ్రిచే నేనిప్పుడు తాప శాంతిఁ గావించుకొనియెదను (అట్లుచేయుచున్నాఁడు)

(యథోచితముగా రాజును విదూషకుఁడును గూర్చున్నారు.)

రాజు. (సంతాపము నభినయించి) అన్నన్నా! యెంత యాలోచన తక్కువపని చేసితిని.

సీ. శీతాంశుఁడని సంతసించుటయే కాని
విసముతోఁ బుట్టిన బెట్టిమందు
చందనంబని యాసఁజెందుటయేకాని
పాపజాతికినెల్లఁ బట్టుఁగొమ్మ
హారంబులనుటెల్లఁ బేరుమాత్రమెకాని
క్షారజలంబెకా జన్మభూమి
తమ్ములంచునుగూర్మి తబ్బిబ్బులేకాని
వేఁడివెల్లడరింపఁ బ్రీతియెపుడు

అకట! వీనియందు నొక్కసైన మదనాగ్ని
చల్లఁ బఱచి సుఖ మొసంగఁగలదె?
తెలియలేక వీని కలరూపుఁబయివన్ని
యలకు మోసపోతి మంతెగాక.

19

విచ. చెలీ! మృంగాకావలీ! నాదూతీత్వము ఫలించినది. మహా
రాజుకూడ నీవలెనే అపస్మారము పాలయినాఁడు.

రాజు: (సంతాపము నభినయించి)

గీ. వీవఁలువీవ నిట్టూర్పు విస్తరించె
గంధము నలంచఁ జెమ్మటల్ కాల్వలయ్యె
విరులపానుపు గామూత్ర వృద్ధిచేసె
ద్విగుణ మగుగాక స్మరపీడ విఱుగఁగుసె?

విదూ: అహా! ముద్ధరవయిచిన లేఖలాగున్నది.

రాజు: లేఖ మాత్రమేకాదు. మన్మథసంబంధమయిన సంధి
విగ్రహవ్యవహారము కూడనున్నది. ఏమంటేనిచూడు,

గీ. తరుణ తాళీదళంబుపైఁ దరుణిమోగ్గు
గుబ్బచనుదోయి గంధాన గుఱుతువెట్టి
తమ్మిలేఁదూఁటి దారానఁ దనరఁగట్టి
యనుపఁదలఁచిన స్మరలేఖ యగుటనిజము.

విదూ: అవును. ఈలేఖ యాచంద్రముఖిదే. కాని యామెను
బాసి యిందెందుకున్నదో చెప్పుదునా!

రాజు: (విదూషకుని తన చెవిచెంతకుఁజేర్చి) ఒక్కవైడూర్యపు గనిలోనే రత్నశిలాకలున్నవా? ఒక్క నీమాటలో నుండియే తేనెలుట్టిపడుచున్నవా? కాబట్టి పైపరు చూడనిమ్ము.

4143

విదూ. (చూపుచున్నాఁడు)

రాజు: (చదువుచున్నాఁడు) "నిష్కారుణునకు" "దీనురాలి యొద్దనుండి"

విదూ: విప్పెదనుండు. చదువుదువుగాని (అట్లుచేసి) అయ్యో! మిత్రుఁడా! రత్నములులేవి రతనాల బరణివలె నిందకూరములే లేవేమి?

రాజు: పయిసేగు వ్రాసినతీరు చూడఁగనే జాలిపుట్టి హృదయము జాలువాఱుచున్నది. (ఆలోచించి) ఓయీ! యిది తాళపత్రసంపుటము. (విమర్శించి) సంధి బంధమును జక్కఁగాఁ జూచితివేని లేఖ కనఁబడఁగలదు-రహస్యరక్షణముకయి కామతంత్రి మెప్పుగును కొంచెముగానే సూచింపఁ బడుచుండును.

విదూ. (అట్లుచేసి చూచి సంతోషముతో) ఓహో! యేమి నీబుద్ధి విభవము! రోహిణీ వల్లభుఁడని మృగలాంఛనుని వేఱే వర్ణింపవలయునా?

రాజు: (నట్టుతోఁ జదువుచున్నాఁడు.)

"గీ. అమరుఁ బరువంబు సకలాంగకములయందుఁ,
నతురు నొకవింత ప్రాగల్భ్యమందుఁ గనులఁ,
జూచి యెవ్వని హృదయంబుఁ జూఱఁగొననో"

(సవితర్కముగాఁ బరికించి)

మ. తలకట్టుల్ విడిపోయెఁ గేల్వడఁకుటన్,
దగ్గెం బ్రిభల్ చెమ్మటన్;
గలిగించున్ మదికిం బ్రతీతియివియే
కాఁబోఁలు నంచాకృతిన్,
బలుకంబడ్డదె పల్కినట్లుగపడున్
వైచిత్రిచే ఖండవా
క్కుల లేఖాక్షరముల్ మృగాక్షిహృదయ
క్షోభం బెఱింగించెడున్.

విదూ: ఏమి? ముద్దుగఁ బెఱఁగెడి మొలకయరఁటి యేనుఁగు తొండము బారిఁ బడుచుండఁగాఁ జూచి యూరకుండ దగునా? రమ్ము వెంబడింతము.

రాజు మిత్రుఁడా! యీరెండును దప్పిపోవుట లేదుసుమీ.- సముద్రుఁడు చంద్రికళ ననువర్తించుటయు, నీవు నా చిత్తవృత్తి ననుసరించుటయు-

విదూ: (కౌఁగిలించుకొని చేతితోఁ జూపించుచు) ఇందుండి యీయిందువదన ,మాధవీలతామండపమును గూర్చి

హెచ్చినది ఇదిగో స్పష్ట పరిస్ఫురణీపతిం బదపంక్తి
కనంబడుచున్నది కనుక మెల్లగా ముందుకుంబోయి
పరికింతము. (అట్లుచేయుచున్నారు.)

మృగాం. (లతాగృహముసందు వెన్నెలసోకుట నభినయించి)

గీ. విరహపరితాపభరముం జేగుచున్న
నంటకుర చంద్రి' ల్ప్రెల కింటి తేని
పరగ యిచ్చోట నునుకత్తి బోవంగలవు
స్నిగ్ధపవనుండరంబు ను నీకరములు.

(ఇట్లు తెరమువెనుకరాజులు పలికి యేప్పుచున్నది.)

రాజు. (విదూషకు నితో) కిన్నలపంక్తువు గావించుకొనుము.

చ. గిరిగహ్వరాంతరాళంబ దిరిగి,
క్రేవల నించుకయంతసేపు ని
ల్వరమంగనుండి, ఇప్పతుపలన్
లవతంగనుపట్టి, ధార్తలై
పిరియంగంబాటి, యారటము
పెల్లును వెల్లడిసేసి నైజభున్
గరిమను, గాల్వాలయ్యేడును
గామిని యశ్రువు లీక్రమంబునన్.

మరియు.

ఉ. మొక్కలువోవంగన్ మొనలు,
పూములుకుల్ విడనాడి, ముగ్ధపై

సక్కటికంబునూలి, వరు
　　　గాత్రముమైచె మరుండు గానిచో
గ్రక్కునఁగంటి తూము పెను
　　　గ్రింతల వెల్వడువారిపూరముల్
మిక్కిలియున్ భజించునె వ
　　　శిత్రియకాసనసారణీతులన్. 26

(విదూషకుని చేయూఁతఁగొని వెంతఁజేసి యనురాగ-
ముతోను, అనుసయముతోను)

గీ. నాతియంగకములు ననుఁగూర్చి లేఁదమ్మి
తూఁడులట్లు నలిగి వాడె నకట!
యతివఁ గూర్చి యేను నట్లయితిని మద
నుండు చండశాసనుండు తలఁప.

కాఁబట్టి సమసుఖదుఃఖభాజనుఁ డగు నీ జనుఁడు నీ
యనుగ్రహముకొఱకు దోసిలియొగ్గి వేచియున్న
వాఁడు.

మృగాం. (సాభిలాషముగాను ససాధ్వసముగను రాజుం జూచి
తనలో) ఏమిది! మబ్బులేనివాన! ముత్తెపుఁజిప్పలులేని
ముత్యాలపంట! ఉమ్మెత్తికొమ్మ తియ్యమామిడి యయి
నట్లును, ఇత్తడి పుత్తడియయినట్లును, పనికిమాలిన
యీ నాశరీరము మహారాజసందర్శనముచే వెలలేని

గిగాఁ జేయఁబడినది. (పెడమొగముగా విచక్షణాతో)
చెలీ! యితఁడేసుమీ! ఆమహారాజు విద్యాధరమల్ల
దేవుఁడు! ఇతఁడేసుమీ శ్రీ సరస్వతులకును, మదన
సుందరికిని వల్లభుఁడు. ఇతనికేసుమీ శ్రీయును,
సరస్వతియును, మదనసుందరియును, వల్లభురాండ్రు.

విచక్షణ చదువును.

రాజు విచక్షణా! చెప్పవలసినక్రమమిది "ఇతఁడేసుమీ
మృగాంకావళి వల్లభుఁడు. ఇతనికేసుమీ మృగాంకా
వళి వల్లభురాలు" అని, (దోసిలిపట్టి నాయికతో)

వ. చెలువరో నల్లగల్వలకు
సిగ్గొదవంగడగంటఁ జూపవే!
తెలతెలఁబోవు విద్రుమము
తీయని మోవిస్ఫురింపఁ జేయవే!
తళుకుఁ బసిండికింగసటు
దాకొనునెఱిగి యింతనింపవే!
పొలుచు ద్విచంద్రమై నభము
ముద్దుమొగం బొకయింత యెత్తవే.

మృగాం. (తనలో) భగవతీ! త్రిపురామాదేవీ! శశాంకభూషితు
రాలవై శతయామవుగమ్ము.

రాజు: మిత్రుఁడా! యీలతాంగికి హారలతావిరహమింక గలి గించుటతగదు. చిత్రశిఖండిజామములేక ంద ను ప్రగస దిక్కు ప్రకాశింపదుగదా! (తనకంఠముననుండి హార మునుదీసి నాయికకంఠమునందు నైచుచున్నాఁడు)

విదూ: ఉచితసమాగమ మెవ్వరికిని సంతసపదు గుండు నియుత్యాల సుబ్బసరములుచాల్వాడి సుంగిజనమును, ఎక్కువ అలంకారములచే వఱలుచుండెడి సుకవివిద్యల వాగ్గుంభ నమును, ఇవియన్నియు రంజకములుగానే యుండును.

[తెరలో]

లతామండపాదులయిన కేళిసదనములను విడిచి పెట్టుఁడు ప్రక్కతలుపులుమూసి గడియలు వేయుఁడు. రాత్రి కావలికయి నియమింపఁబడిన కంచుకిజనములు వారివారికేర్పాటయిన స్థానములయందు వెలుపల నిలిచియుండఁ గట్టడసేయుఁడు. ఇదిగో పట్టపగలు లాగున వారవిలాసినులుపట్టిన చేతిదివ్వెలు వెలుఁగు చుండ, దేవిగారు సిద్ధనరేంద్రుని యౌషధప్రభావ ముచే వేలకొలఁది విరగుత్తులతో విజ్జృంభించుచున్న మాధవీలతామండపమును జూడవచ్చుచున్నారు.

విదూ: (భయముతో) భర్తగారు ప్రియసఖిని విడుతురుగాక!

రాజు నాకు ఆశాభంగముఁ గలిగింపదేని విడువవలసినదని
హృదయమును బ్రార్థించెదను.

విదూ. వయస్యా! శ్వాంతముగా విడిచివేయుము విడువవేని
పావురపుఁ బిట్టలవలెఁ బంజరములోఁ జిక్కుపడఁ
గలము

(తెల మొకనిక్కుగా నిటునటువ్రాగి యుండి ఇ
నిష్క్రమించుచున్నారు.)

(తెరలో)

శ్రీమత్కస్తూరవర్షమహారాజుగారికి సుప్రభాతము

ఇప్పుడు

గీ. వెండిగుండువోలె వెల్లనై శశి గ్రుంకు
బుడగ లట్లు చుక్క లడఁగుఁ బలుకఁ
బాయుదివెలు తెల్లగోరఁటల్ ఒలెఁ, దూయ
పరుణ మగుఁ జకోరి యక్షు లట్లు.

[తరువాత మేలుకని విదూషకుఁడును, సుప్త రాలయి బ్రాహ్మ ణియుఁ బ్రివేశించుచున్నారు.]

విదూ: అవునే! పిల్లవాండ్ర తల్లీ! లేవవేమే సంధ్యావందనము చేసికోవలెను. తెలెన్ను తెల్లవాఱ నచ్చుచున్నది. అదిగో విను మహారాజుగారి వైతాళికుఁడు కస్తూర చంద్రుఁడు భోగావళిం బాడుచున్నాఁడు. (విమర్శించి) ఏమిదీ? రాత్రియంతయు దేవిగారితో మంతనమాడుచు మేలుకొని ఒడలిక నొందినదగుటచేఁ గాఁబోలు దీని

ప్ర, ద్వి శకవం

ఇప్పటికిని నిష్ప్రయోజకము వదలకున్నది. కానీ మెలఁకువ
వచ్చెనేని పక్షకంకణము కట్టుకొని యుండెదను. సుఖసు
ప్తుని లేపఁగూడదని పెద్దలు పలుకుచున్నారు.

[బ్రాహ్మణి కలవరించుచున్నది.]

బ్రాహ్మణి: దేవిగారు భర్తగారితో విచక్షణాముఖమున విన్న
వించినారు. ఏమని? "ఉజ్జయినీపతియైన మృగాంక
వర్మను జూడఁ గోరి యాతని సోదరి మృగాంకావళి
యను సుందరి యుంగరముగా వచ్చియున్నది. అక్కన్ని
యను పెండ్లియాడువాఁడు నేలయేలు చక్రవర్తి కాఁగలఁడని
జ్యోతిష్కులు తెలిపియున్నారు గనుక, నీవే యను
కూలుఁడైన వరుని జూచి నీవు పుట్టువు నిచ్చి
పెండ్లి చేయవలసినదని మా మేనమామ శ్రీచంద్ర
వర్మయు, మాయత్త హారలతాదేవియు వార్తఁ జెప్పఁ
బంచినారు. ఇక్కలికిమిన్నకు మీకన్న యోగ్యుఁ
డగు వరుఁడు వేఱొక్కఁడు గానరాఁడు. ఏకావళి
నలంకరించునది పద్మరాగమణి యొక్కటియే కనుకఁ
దప్పక యార్యపుత్రుఁడు పరిణయము కావలయు
ననియు, నాత్మవశ్యురాలయిన లక్ష్మి నన్యహస్తగతు
రాలిం జేయఁదగదనియు దేవి దేవరతో విన్నవించు
చున్నది. ఇదేమి దేవి సవతి పోరు దెచ్చి పట్టుకొను



చున్నది? అని శంకింపఁ బనిలేదు. (మహావంశజాతలైన పతివ్రతల) కెవ్వనిను ప్రియము ప్రియము కాని వేఱొకటి గాదు. అదియునుఁ గాక అక్యాతమైన ... విలాసవతిని, అవంతీశ్వర సుతను కేళిమతిని జాలంధ రేశ్వరకుమారికను లీలావతిని, కేరళరాజ తనయను పత్రలేఖను, ... పెండ్లి చేసియున్నదా ... బెండ్లిలగ్గ" ... మహా రాజందులకియ్యకొనెను కనుక నాఁటి మేఖలావృత్తాం తమునకుఁ బ్రతిక్రియగా బూటకపుఁ బెండ్లిచేసి మహా రాజును మోసపుచ్చవచ్చును. మృగాంకవర్మకుఁ గోపము వచ్చినయెడల నతనికిఁ గువలయమాలను బెండ్లి చేసి సమాధానము చెప్పవచ్చును

విదూ: (నవ్వి) సరేలే. ఇందెవ్వరు మోసపోవుదురో చూచె దము గాని (ఆలోచించి) ముందీ ముసలి పిలిచే పాలని గంజిఁ దాగించవలెను. ఆవెనుక కువలయ మాల సంగతి చెప్పనక్కఱలేదు అమ్మాయి కమ్మాయి నంటఁగట్టినప్పుడాముద్దుగుమ్మపని పెద్ద

1942 March occured
మృగాంకవర్మ

వైహాసికా! (పైకిఁ జూచి) అబ్బో యెంతవేళ
యైనది! బ్రాహ్మణిని లేపెదను ఓసీ! యింటిదానా!
లే. లే. దేవగారు రమ్మనుచున్నారు.

బ్రాహ్మ (మేల్కొనుట నభినయించి లేచి) అబ్బో! వేకువజాము
నడచుచున్నది (వాగని జూచి) ఏమండోయి మృగ
తృష్ణికాదేవి యల్లుఁడుగారు! మీరీపాటికి ప్రభువారి
ప్రక్కను జేరుండి ఇంక నేను దేవగారి వెంట నుండె
దను. (ఇద్దఱు నిట్లనుచు నడచి నిష్క్రమించు
చున్నారు) ✓ 7.1 43

ఇది ప్రవేశకము చతుర్థాంకము

[తరువాత రాజును విదూషకుఁడును బ్రవేశించుచున్నారు.]

రాజు: (మదనాతపముల పీడ నభినయించి) సఖుఁడా! ఇప్పుడు
గ్రీష్మసమయము శైశవదశ నతిక్రమించినది సుమీ! 07

గీ. వేగుజాముల నోదవు సంభోగవాంఛ
కురుడు లయి గట్టిపడెడుఁ గొబ్బరుల నీళ్లు
లార ముగ్గెడుఁబండిబొంతరఁటిపండ్లు
తగ దినాంత భోగ్యమగు నిదాఘవేళ.

మఱియు

మత్తకోకిల.

మంచిగందము మల్లెపూలు హిమద్రవార్ద్రి మృదూత్తరీ
యాంచలంబులు తమ్మిదూఁడల యంగదంబులు లోనుగన్

omit

మించుఁబోండ్లకు గ్రీష్మవేళను మించుగా నొదవన్ నృత్యుం
బించ గాణునిఁ గ్రమ్మఁగింపఁగ మంత్రతంత్రము చేటికన్.

విదూ. అవును. ఈగ్రీష్మఋతువు పరాఁబ్రోటి బట్టతలల
చాండ్రి మీఁద నిప్పుకలు గురియును.

రాజు: (నవ్వలేకనవ్వి) పయిని నెత్తిపరాఁచుచున్నది క్రిందను
కాళ్లు గాలుచున్నవి. అయినను నేఁడు రాజవల్లభ లసూ
ర్యంపశ్య లయి యున్నారు సఖా.

ఉ. పీనుల విందు సేసెడును
పిన్నసగోష్ఠి మనోహరంబుగా
నానఁగనఁ గోర్కె పుష్ప శశి
రాంబు కిరంబితవాసగేహసం
తాను హిమోపమంబులు మృ
గాక్షుల సిబ్బెపు గబ్బిగుబ్బలున్
పీనికిఁ జైనిఁ గెంజిగురు
పిన్ని ప్రసాదమహోన్నె మొప్పగున్.

మిత్రుఁడా! పెద్దలి ట్లనుచుండగా వినుచుందుము సుమీ!

గీ. చక్కెర యనంట్లు వలపారు జాజిపత్రి
దిరిసెనపుఁ బూలు కురువేరు స్ఫురదశోక
పల్లవంబులు గందంబుఁ దొల్లి గ్రీష్మ
మొసఁగెఁ గాలినమదనున కుడు కడంగ.

(తాళఁజాలమి నభినయించి)

గీ. ఏక కాలక్రియలు గాన నివ్వి రెండు
నరయ శిశిరోపచార యోగ్యములు గావు
భీష్మముగ నెండ గాయు నీగ్రీష్మమొకటి
ప్రియజనంబుల నెడఁబాయు పీడ యొకటి.

(తెరలో)

ఇదిగోఁ దూఁగుటుయ్యేల లెక్క చక్కని యడుగు దమ్ముల ముందుకుఁ జాగించుచుఁ బిఱిందికిఁ గుంచుచు మించు వేడుకల నూఁగులాడు చెలికత్తెలు చేతులఁ ఒట్టి యెండవాకిళఁ జీకాకు గొలుపు కాలియందె యలఁ జీలసందులు సడలించి యెడలించు చున్నారు. సరయ్యోద్దగఁ గలసి యూఁగుజతకత్తియల కేలుఁగవ లత్తమిలి యొత్తుకొనఁ బొత్తుసెడి కడలనుండి సడలి యురలెడి పయిఁడిమువ్వల గుదులు గల మొలనూలెడ గలుగనంపఁ బడుచున్నది. బడుగునడుమున నుంత సడలు అవిక కష్పున నొప్పుమీఱు గబ్బిగుబ్బల మీఁది వలిపెంపు వల్లెవాటూర్ధ్వ ప్రసారితంబు లగు కరాగ్రంబుల కర్షణంబునఁ దొలఁగింపం బడుచున్నది.

రాజు: (చెలికత్తెలతోడి డోలికా విహారమును దలఁచి విదూషకునితో)

సఖుఁడా!

గీ. మదనసంతప్తమైన యీ మధురవాణి
యెదను నిను నిల్పి చెలులతో నెనసియింపు
గులుక డోలావిహారంబు సలుపునేని
వీఁక గెలుపూను విలుపూనుఁ గాక మరుఁడు.

విదూ. పాణిగ్రహణపూర్వకముగా నికాత్మార్పణము చేయుటకుఁ బ్రేరపడుచున్నదని విచక్షణ నిన్నసాయంకాలమే కాదా నీతోఁ జెప్పినది?

రాజు. అవును. అప్పుడామె యీప్రకారముగాఁ గూడఁ జెప్పినది.

గీ. పూగమును బెనగొనుఁ గాక నాగవల్లి
కలువరాయనితో రేయి కలయుఁగాక
నిన్ను బొందెడుఁ గాక యీసీరజాక్షి
వీఁక గెలుపూను విలుపూనుఁ గాక మరుఁడు.

8

విదూ. అవునుగదా? ఇంక సంశయ మెందుకు?

రాజు: సంశయములేదు. (తటుకునఁ జూచి) మిత్రుఁడా! ఇదిగో చూడు! నాలవపాదమును బూర్తిచేసి నాఁటి పద్యమును గానుకగా నుంచినది!

విదూ. ఏదీ! వీనుల విందుగ విందు నాపద్యము నొక్కమాఱు చదువుమీ;

రాజు. (చదువుచున్నాఁడు.)

గీ. "అమరుఁ బరువంబు సకలాంగకములయందు
సమరు నొకవింత ప్రాగల్భ్యమందుఁ గనులఁ,
జూచి యెవ్వని హృదయంబుఁ జూఱగొనెనొ
మనసు పడియెదు మరల నా జనునిఁ జూడ."

మఱియు —

గీ. తనదు మెడనుండి తిగిచియెగ్గానిఁ దొలుత
నాదు మెడవైచె నాతి స్వప్నంబునందు,
నేది తత్కుచ సీమనే నిశితి నవల,
నదియె కానుక యయ్యెను హారమిందు.

విదూ. (స్మరణము నభినయించి) ఇదిగో నొక్క రహస్య మడిగెదనుగాని చెప్పెదవా?

రాజు: చెప్పకేమి?

విదూ. మృగాంకావళీకువలయమాలలకు నెంత యంతరము?

రాజు. ఊరకుండు. పరకళత్రప్రసంగములు బాగుండవు.

విదూ. మీరాజులయిండ్ల వ్యవహారములు నాకుఁదెలియవు కాని మాబోఁటి పల్లెటిదిక్కువాండ్రు "ఎక్కడను దిక్కులేనప్పు డక్కమగఁడేదిక్కని చెప్పుకొనుట కలదు లెండి. కా నున్న సవతులగుటచే మృగాంకావళీ కువ

లయమాల లక్కసెలెం డ్రెగుదురు గనుక, అదిగి
నాను వేశ్యముఖ మెంతయంతరము!

రాజు. సీత్కారపాండిత్యము కొనియాడ దగినదిగానున్నది.
కాని మృగాంకావళి కి నలయమాలల కెంతయంత
రము!

విదూ: సరే! బాగున్నది అన్నమాటయే యనుటవల్ల నా
కేమి సమాధానము చెప్పినట్లు?

రాజు. అటయిన నీకు నాతియొకర్పష్టాంతమును జెప్పెదను. ఘన
సారముసకును అగరు సారముసకు నెంత యంతరమో.

విదూ ఇంకను జక్కగా దెలిసినది కాదు.

రాజు. తెలిసి కొనుము.

ద్విపద.

పసమీాజ సంపెంగ పసనిగ్గుచాయ
లెసగు మిత్రుడ! లాట నృపవరాత్మజకు,
గజికి జొంపపు గరగరికల్ పొసంగు
మెఱుగు జామనిచాయ మేని కుంతలికి;
నవరత్నమయభూషణము లదితాల్చు,
ధవళముక్తాదామతతి సిరిపొల్చు,
నిరువురు నీరీతి నించువిల్తునికి
నలమరలేని విహారధామములె;

వైన సలావణ్య పణ్యాంగనైన లాటి
మేదినికెవ్వియుఁ బుడమిని లేవు సాటి. ॥

సఖుఁడా! యెక్కడిమాట? నిజముగా నాకు దేవి పెండ్లి
చేయునా?

విదూ: కూర్చుండఁబెట్టి వడ్డించుచుండఁగా భోజనమునకుఁ
బిల్చెదరాయని యడిగెద వేమి? (ఎదుటఁ జూపించుచు)
వారుగో! తత్సంబంధిని చేటికలు వచ్చుచున్నారు.

రాజు: ఎవరి సంబంధినులు?

విదూ: దేవి (సంబంధినులు)

రాజు: (సవ్రీడ) అటయినరమ్ము. చిత్రశాలికం బ్రవేశింతము.
(అట్లు చేయుచున్నారు.)

[తరువాత పేటికలు చేతఁబట్టుకొని చేటికలు పరిక్రమించి
ప్రవేశించుచున్నారు.]

ఒకతె: చెలీ! తరంగికా! యిప్పుడు మహారాజు నెక్కడఁ
జూతుము?

ఇంకొకతె: చెలీ; విచక్షణా! యెక్కడనా? చేరువగుచున్న
పెండ్లి వేడుకల సందడి యెక్కడ నెక్కువగనుండునో

మఱియొకతె: ఒసీ! విచక్షణా! తరంగిక యభిప్రాయమేమి? వేల
కొలఁది దేవేరులను బెండ్లియాడిన మహారాజునకుఁ
బెండ్లి వేడుకనఁగా నేపాటిది?

వేశ్రోక్త్తే. ప్రియసఖి! విచక్షణా! కామతంత్రము నెఱుఁగని దానివలె మాటాడెదవేమి? "ప్రేమగామకుల్ నూతనప్రియులుగారె" అని వినియుండవా?

తరంగిక: (ముందుచూచి) వీరుగో! భర్తగారు! ప్రభాత పూర్ణిమాచంద్రుఁడుంబలె వెల్లఁబాఱికృశించినవారై, శనైశ్చరుఁడునుంబోలె నార్యచారాయణుండుతమ్ము వెంబడింపనిదిగో! నీచిత్రశాలికాద్వారమునఁ గానఁబడుచున్నారు. (అందఱును చేరఁబోయి జయము! భర్తగారికి జయము! "లగ్నము సమీపించుచున్నది. ఈవస్త్రాభరణములచే నలంకరించుకొని వివాహవేది నధిష్ఠింపవలయును." అని దేవిగారు మనవిచేయు చున్నారు.

రాజు: సరే దేవిసెల విచ్చినట్లే.

విదూ: (తన్నుఁ జూచుకొని) అయితే పెండ్లికొమరునివయిపు వారికి విడిది, భోజనము వీని మాట యేమిచెప్పినారు?

చేటికలు: మీకు భోజనమునకుఁ గావలసినవన్నియు వడ్డించెదము.

విదూ: ఏవేవి?

చేటికలు: అశోకదోహదాలు, హారచూడాభరణాలు.

విదూ: (దండకాష్ఠమునెత్తి) ఆఁ! బానిసకూఁతులారా! మహారాజుగారి ప్రియవయస్యుఁడను పింగళికాబ్రాహ్మణికి

చతుర్థాంకము

వల్లభుఁడను స్వసూత్రార్థపాదములను జక్కఁగా నధ్యయనము చేసినవాఁడను. మహాబ్రాహ్మణుఁడను. అటువంటి నన్నుఁగూడ నధిక్షేపించుచున్నారే? ఇదిగో మీలాటిచేటీజనుల చిత్తవృత్తివలెనే కుటిలమైన యీ దండకాష్ఠముతో మీమొగముఁజూచిన మిండగాండ్రకు రోఁతపుట్టునట్లుగా జేసెదను.

తరం: అయ్యా! కోపపడకు! కోపపడకు! చనువుచేతఁ నీతో దేవిగారి విలాసినులు కొంచె మెకసక్కెమాడు చున్నారు.

మఱియొకతె. ఎకసక్కెములుచాలును. చారాయణయ్య వారు దుర్వాసుఁడు,

తరం: ఇప్పుడే సువాసుఁడు కాఁగలడు. ముందు వివాహోచితము నడుపుదము. సులక్షణా! హారయష్టి! కలకంఠి! వసంతలతా! మంగళికా! కామకేళీ! మృగాంకలేఖా! వకుళావళీ! పరభృతికా! విచక్షణా! కల్పలతా! రసికశిఖామణియైన మహారాజునకు కంకణముగట్టి కళ్యాణదీక్ష యొసఁగుఁడు.

[అందఱును రక్తాంబర కుంకుమ కంకణ కుసుమాదికమును దెచ్చి యందిచ్చుచున్నారు]

రాజు: (ధరించుచున్నాఁడు.]

విదూ: (మిగిలిన చందనములోనగుదానింగొని పూసికొను చున్నాఁడు.)

విచ: ఏమేయూరకున్నారు' ఇప్పటి వేడుకలే వేడుకలు.

Annotation

మీరందఱును గూడి యాడుఁడు. పాడుఁడు.

విదూ. వయస్యా! వీరినడుమను నేనుగూడ ఆడెదను. పాడెదను.

రాజు' నీయిచ్ఛ వచ్చినట్లు చేయుము.

[విదూషకునితో నందఱును ఆడుచుఁ బాడుచున్నారు.]

[తెరలో]

ఏమే! ఓవిచక్షణా! ఓచేటికలారా! యేలయాలస్యము చేయుచున్నారు? మహారాజుగారిని వివాహమండపమునఁ బ్రవేశపెట్టుఁడు. పరివారముతోగూడ దేవి వచ్చియున్నది.

తరం: ఇటు. ఇటు. మహారాజా!

(అందరు నిటు నటు నడచుచున్నారు.)

(తరువాత దేవియు, పెండ్లికూతుర్వేషముతో మృగాంకావళియు, నదేతీరుగా కువలయమాలయు బ్రవేశించుచున్నారు.)

దేవి: (పెడమొగముగా) వత్సా! కువలయమాలా! నీ మగని కమరిన యాడువేషమును జూచితివే?

కువ: (తలవంచుకొన్నదియై నవ్వుచున్నది.)

రాజు: (తనలో)

క. పగ లగుదును దాపంబునఁ
బొగులుటచే, విదియుఁ జంద్రముఖి యగుటను రే
యగు; నీఁగ మానఁడిమిని నె
త్తగఁబడు నీ యట్టి తెరయుఁ దగు సంజయనన్.

దేవి: ఆర్యపుత్రా! తెరదిగిచి (దీని మొగమును) జూచితి రేని భవనగర్భమునఁ జంద్రబింబ ముదయింపఁగలదు.

రాజు: (కూర్చుండి యట్లు చేసి తనలో)

క. తమ కులపతి చంద్రుఁడు కాం
త ముఖముచే నోటు వడఁ గనలి కువలయ మ
క్షిమిష నిరువ్రీక్క లయిన
ట్లమరుం దను ముక్కుఁదూల మరి కట్టంగన్.

దేవి: బిడ్డా! మృగాంకావళీ! తారాదర్శనము చేయుము. పర పుగ విరిగల్వ రేకులను విస్తరింపుము.

మృగాం. (సిగ్గుచే నిటు నటు కన్నులను బఱపి తడవుగఁబయికిఁ జూచుచున్నది.)

రాజు: (తనలో)

మ. ఇలు నిండించుచు ముత్తియంపుసరులన్
హేలాగతిన్, దిక్కులన్
మొలకెత్తించుచుఁ గేతకీదళములన్
వ్యోమావకాశంబునన్

గలుగం జేయుచు దుగ్ధముగ్ధమును రా
 కాచంద్రికాపూరమున్
జలజాతేక్షణ వీక్షణంబులు విలాస
 ప్రోక్షణంబుల్ దగున్.

విదూ: (జనాంతికముగా) ఈకువలయమాల నిన్నుఁ దన తెలి
 యోరగంటిచూపుకోపులచే దిగఁ దార్పుచున్నట్లు
 చూచుచున్నది.

రాజు: అవును.

 ఉ. వాలికలై ప్రణాళికల
 భంగి నెసంగు నపాంగ రేఖలన్
 జాలువు వారుచున్, శఫర
 జాలము ఫాలము నేలఁ జాలుచున్
 జాలుచుఁ బుష్పబాణునికిఁ
 సర్వధనం బొసఁగన్, మృగాక్షియు
 ద్వేలకటాక్షమాలికల
 పెంపు నుతింపఁగ నద్వితీయవా.

 ఏమిప్రయోజనము? ఈమె పరకళత్రమే కదా?

విదూ: స్నేహాగతిచే ఈమె నీకళత్రమే యగును.

దేవి. (జనాంతికముగా కువలయమాలతో) మహారాజుగారిచే
 బుస్తెగట్టించుకొనుచున్న నీమగనింజూతుము. (ప్రికా

శముగా) ఆర్యపుత్రా! అగ్నిహోత్రమునకుఁ *బ్రద
క్షిణము చేసి లాజహోమము చేయుఁడు.

రాజు (పరిణయమయి కూర్చున్నాఁడు.)

ప్రతిహారి (ప్రవేశించి) దేవా! దేవిగారిమేనమామ యగు
చంద్రవర్మగారి యొద్దనుండి వచ్చిన రాయబారితోఁ
గూడ శ్రీభాగురాయణుండు ద్వారముకడ వేచి
యున్నవాఁడు.

రాజు: (దేవివంకఁ జూచుచున్నాఁడు.)

దేవి త్వరితముగాఁ బ్రవేశపెట్టుము.

ప్రతీ. చిత్తము (నిష్క్రమించుచున్నది.)

[తరువాత భాగురాయణుఁడును, దూతయుఁ బ్రవేశించు
చున్నారు.]

ఉభయులు. త్రిలింగాధిపతులైన దేవరకు జయము. జయము.

భాగు. ఇతఁడు లాటాధిపతిదూత.

రాజు. కూర్చుండుము. చంద్రవర్మకు కుశలమా?

దూత. దేవానుగ్రహముచేత.

దేవి: మాయత్త హారలతాదేవికి కుశలమా?

దూత: మఱియేమి? [illegible]

* ఇట్లే 20వ పుటలో 3వ పంక్తియందు సవరించుకొని చదువు
కొనవలయును.

దేవి: మా యత్తమామలు మమ్మును దలఁతురా?

దూత. మిమ్మును దలఁపకుండు రేని తమ్మునే తలఁపరు. (దేవి నిట్టూర్చి) మాతుల పుత్రోత్పత్తిచే మీయదృష్ట మేపారుచున్నది. (అందఱును హర్షము నభినయించు చున్నారు.) మాప్రభువుగారు నన్నిట్లు చెప్పఁ బంచినారు.

క. "కొడుకులు లేక మృగాంకా
వలియే కొడు కనుచుఁ జెప్పఁబడె మును నాచేఁ
గొడుకను మిషనయ్యెడకది
మిడుకక రప్పింపఁ బడియె మీ సచివునిచే."

శా. "నా వంశంబు ప్రకాశ మొందఁగలిగెన్
నాకిప్డు పుత్రుండిఁకన్
నీ వీబాలను సాధుశీలను గళా
విజ్ఞాతఁ గేళీరతన్
దైవజ్ఞోదిత చక్రవర్తి గృహిణీ
స్థానిన్ మృగాంకావళిన్
శ్రీచెంపారెడి యొక్క భూవిభునకున్
శీఘ్రంబ యీయందగున్."

భాగు: (తనలో) నీతివృక్షము నల్లుకొనిన నా బుద్ధిలత యిప్పటికి ఫలించినది.

విదూ: (చేయి పయికెత్తి) ఓహో! రాయబారి! ఇచ్చుటయుఁ బుచ్చుకొనుటయు రెండును అయినవి. చూడుము ప్రియ యస్యుని యొక్కయు మృగాంకావళియొక్కయు ముంజేత నలంకారముగా తోగరుదారముతోఁ గట్టఁబడిన పెండ్లికంకణము నీకుఁ గనఁబడుట లేదా? (అందఱును విస్మయము నొందుచున్నారు.)

దేవి: (జనాంతికముగా) చూడుము! దైవదుర్విలసితము! "నవ్వులన్నియుఁ బువ్వులై నివ్వటిల్లె" నన్నట్లు నేను నవ్వులాట కుపక్రమించినది తుదకు సత్యముగాఁ బరిణమించినది! కానీ! యిప్పుడిట్లుగానీ! (ప్రకాశముగా) అయ్యా! మామగారు సందేశ మంపనక్కఱ లేకయే నేను దీనికిఁ బెండ్లి చేసితిని.

దూత: దేవి! మీవంటివారి బుద్ధివిశేషము యాదృచ్ఛికముగానైనను మంచి ప్రయోజనమునే యనుసరించునుగాని వ్యర్థపోనేరదు.

విదూ: (జనాంతికముగా) మిత్రుఁడా! దేవి పశ్చాత్తాపములోఁ బడినది.

రాజు: కాని దైవమనుకూలుఁ డైనప్పు డందఱకు మేలే కలుగును.

దేవి: (జనాంతికముగా) మనము కానకపోతిమి గాని, మనము చేసిన పొరఁబాటు పేరుభయులును గలిసి చేయుచున్న యాలోచనకు సహాయకారి యైనది.

మేఖల. దేవితోలుతఁ గనఁబఱచిన యౌదార్యసంపత్తి నిప్పు డును బ్రకటింపఁదగును. జలము గతించిన వెనుక సేతుబంధ మేల? సూత్రధారణమయిన వెనుక నక్షత్ర పరీక్ష యెందుకు?

విదూ: ఓ అమాత్యచూడామణీ! భాగురాయణా! అభినవ చాణక్యుఁడవయ్యా నీవు. ఈకువలయమాలనుగూడఁ బ్రియవయస్యుఁడు ధరింపవచ్చును. అందుకు స్మృతి ప్రమాణము కావలసినయెడల నిదిగో వినుండి.

క. "సతియయి సుతుడయి సేవక
తతియయి మఱియితరులగుచు ధనహీనజనుల్
క్షితి నెవ్వని దరిఁ జేరుదు
రతని ధనమగుదురు వారలయ్యెగతులన్.

చూత. ఓహో! మహారాజునకు నర్మసచివుఁ డగుచారాయ ణుని స్మృతివైశారద్యము.

భాగు. చారాయణుఁడు చెప్పినది బాగున్నది. దేవీ! యింక నేమి? ఈకంకణములతోనే యీమెకుఁగూడఁ బెండ్లి చేయింపుము.

దేవి. మహామాత్యుఁడు చెప్పినట్లే కానిండు.

విదూ: (కువలయమాల హస్తమును బట్టుకొని రాజుహస్త మునసుంచి)

* శ్యాలభార్య యర్ధభార్య, యను ముతుకసామెత యున్నదిగాని, నీకుమాత్రము పూర్ణభార్యయే యైనది. (అందఱును నవ్వుచున్నారు.)

దేవి. (సిగ్గును ఆశ్చర్యము నొందుచున్నది.)

విదూ. (చేటికలతో) పెండ్లిమీఁదఁ బెండ్లి! ఆడరే! పాడరే! నేనును ఆడెదను పాడెదను. (అట్లు చేయుచున్నారు.)

మృగాం. (పెడమొగముగా హర్షముతో) కువలయమాలా! రావే నన్ను గాఁగిలించుకోవే. ఆర్యపుత్రుని చేపట్టి నాకు సవతివైతివి.

భాగు. (కుడికన్నదరుటను సూచించి జనాంతికముగా) కుడికన్నదరుచున్నది. ఇంతలోనే హర్షకారణ మింకొకటి యేమయియుండును?

* బంగాళీదేశమునందల్లుఁడత్తగారితో హాస్యమాడుట తప్పుగానట్టే, మహారాష్ట్రదేశమందు ముఖ్యముగాఁ బల్లెటిదిక్కులయందు పురుషునకు శ్యాలుని భార్యతో సరసమాడుట తప్పుగాదనితోఁచెడును. ఇక్కడ మృగాంకావళి రాజునకు భార్యయగుటచేతను, ఆమెకు లేని సోదరుఁడొకఁడు మృగాంకవర్మయని కల్పింపఁబడియుండుటచేతను, కువలయమాలను ఆమృగాంకవర్మకిచ్చి పెండ్లిచేయువలయునని దేవి సంకల్పించియుండుటచేతను, కువలయమాల రాజునకు శ్యాలభార్య (బావమఱఁది పెండ్లాము) వంటిది అయినదని తెలిసికొనవలెను.

ప్రతీహారి (ప్రవేశించి) దేవా! శ్రీవత్సుఁ డను సేనాపతియొద్ద నుండి లేఖఁగొనివచ్చి కురంగకుఁడు ద్వారముకడ వేచి యున్నాఁడు.

భాగు: ప్రవేశపెట్టుము.

ప్రతీ. (నిష్క్రమించుచున్నది.)

కురం (ప్రవేశించి ప్రణమిల్లి) జయము! జయము దేవా! (లేఖ నిచ్చుచున్నాఁడు.)

భాగు: (పుచ్చుకొని చదువుచున్నాఁడు.) స్వస్తిశ్రీ కర్ణాకర వర్ష మహారాజ!

శా. దేవా! దేవరదండనాథుఁడు వినీ
తిన్ నమ్రుఁడై యెంతయున్
శేవాతీర విరాజమాన *నృపురిన్
శ్రేయస్స్థితిన్ ధన్యుఁడై
శ్రీపత్సుండిదె సానురాగ ♦మురళీ
దృక్సేవ్య మానాంఘ్రిరా
జీవద్వంద్వసమర్పితాంజలియునై
సిద్ధిన్ నివేదించెడున్.

* ఇది యిప్పుడు నడిమి పరగణాలలో నర్మదాతీరమున నరసింహ పురి (Narsingpur) యను పేరఁబరగుచున్నది

♦ మురళ దేశస్త్రీలు.

కరచుళివంశ తిలకాయమాను లగు దేవర ప్రతాపవిశేషము
చేతను, మహామంత్రి భాగురాయణుని మతివైశద్యము
చేతను, నాబోఁటి మలఁతిబంట్ల యాజ్ఞానిర్వహణము
చేతను, ప్రాచీప్రతీచ్యుదీచీ దిక్కులంగల దండిమగ
లగు రాజులెల్లరు దండింపఁబడినారు. ఒక్కదక్షిణపు
దిక్కునంగల నేలయేలికలుమాత్రము నిలువంబడి
యున్నవారు. నిజవంశజునిచే నపహృతరాజ్యుఁడయి
దేవరను శరణుసొచ్చిన వీరపాలుఁడను కుంతలేశ్వరుని,
దేవరయానతిచొప్పున, ముందిడుకొని ♦ పయోష్ణీతీరము
మునఁ బాళెంబు దిగితిమి. అప్పుడు

సీ యుద్ధతంత్రమునందు బుద్ధిచాతుర్యంబు
    ప్రకటించు మేటికర్ణాటనృపతి
పంతంబు మెఱయంగఁ గుంతంబు చేఁబూని
        తలమీఱివచ్చు కుంతలవిభుండు
చండాసిదండప్రచండుఁ డౌ పాండ్యుఁడు
        సింహవిక్రమశాలి సింహళుండు

* ఈ కరచుళివంశ్యులకు హైహయులనియు, బేరుకలదు. వీరు
...క్షువింధ్యపర్వతములనడుమ నర్మదాతీరమున [జబ్బల్పూరునకు దిగు
వ, భీరాఘర్] [Bheraghar] యొక్కచుట్టుపట్లను మహిష్మతీపుర
...ము రాజధానిగాఁజేసి పాలించిరి

♦ ఇది వింధ్యమున, బుట్టుచున్నది దీనినే తపతియని కొంద
...ను, తపతి లోనికిం బ్రవహించు పూర్ణయని కొందఱును వాడుచున్నారు.

అరిదివిల్లాకుఁ డైన మురళభూవరుఁడు,
నీరంధ్రసారాన్వితుండాంధ్రవిభుఁడు.

గీ. మఱియుఁ దక్కఁగలుగు మహిపతుల్ కోంకణ
ప్రభృతులెల్లఁగూడి ప్రబలులగుచుఁ
దలపడంగను మనబలములుకును దద్బ
లములతోడఁ దుముల సమరమయ్యె."

రాజు: కర్ణాటులు నైసర్గికముగానే సమర కర్మమునందు సముద్భటులు.

భాగు. (చదువుచున్నాఁడు) "అంత

సీ. కొమ్మ టీనుఁగువట్టి కుప్పింగ బాణముల్
వాయునీతఁడు నాకుఁ బ్రియసుండు
ఈఁటెగుప్పించుకొనంగ నిసుమంత మిసిమింతుఁడును
గాని యితఁడు నాకును బ్రియుండు
మొండెమయ్యెఁ జెలంగి తాండవంబాడు
నీవైరివీరుఁడు నాకు వల్లభుండు
తనకంఠ ముత్తరించినను మోమునబొమల్
ముడివైచువీఁడు నాముద్దులాఁడు

గీ. అనుచునిరీతి నప్సరోవనరుహాక్షు
లాకసమునందు వరవరణాభిలాష
నాడుకొను ముచ్చటలనెల్ల నాలకింప
నట్టివారలుగలరె యయ్యవసరమున.

అతివిస్తరమెందుకు? వారలనోడించి వీరపాలుని స్వరాజ్యము
నం బ్రతిష్ఠించితిమి. కొదువవిశేషములు కురంగకుని
ముఖమువలనఁ దెలియఁదగును."

కురం: భర్తా! నాముఖము భేరీముఖమువలెఁ బలికించినఁ
బలుకఁగలదు.

రాజు. అక్కఱలేదు. లేఖవాహులకు లేఖలే ముఖములు.

భాగు: కాబట్టి యిప్పుడు

శా. గంగాపావనసైకతంబుదధి ప్రా
గ్భాగంబునన్, నర్మదా
సంగంబౌవనరాశి వారుణి, యమా
శం దామ్ర పర్ణీశుఁడున్ నది
సాంగక్షేపనటన్మహానటజటా
జాలచ్యుతశ్రీవియ
ద్గంగాసంగిపయఃపయోనిధి యుద ఉత్తరసముద్ర
గ్భాగంబునం గ్రాలు భూ
రంగంబేలెడుఁ జక్రవర్తియయి యీ
రాజన్యచంద్రుండహో.

(రాజువంకఁదిరిగి యంజలిపట్టి) ఇంకను దేవరకునేనెట్లు ప్రియ
ముపకరింపఁగలను?

రాజు: ఇంతకన్నఁ బ్రియమేమిగలదు?
దేవిప్రసన్నురాలుగను
దిద్దుకొనంబడెఁ; జేపడెన్ మృగాం

విద్ధసాలభంజిక

కాపలియానలం బడయ

నయ్యెను గుంతలియున్ భవన్మనీ

షాపిభవంబునొప్పను

సైనికి వగ్యని విక్రమంబునన్

భూపలయాధిపత్యమును

బొందితి నింకను నేమిగోరుదున్.

అయినను ఇట్లగుంగాక!

మ. హరుఁ డెందాకఁ బృథుప్రసన్నబకితం

బర్ధాంగముం దాల్చునో

హరి యెందాఁక భుజంబులన్ సిరికి గా

ఢాలింగమిం గోరునో

సరసీజాసనుఁ డెందాఁకఁ బ్రతిమల్

సాగించునో చేతులన్

ధరనందాఁక సుధీసుధామధురవా

క్పుణ్యమే పాగెడున్.

గద్యము ఇది శ్రీజనమంచి వంశపావనబ్రహ్మనధాని

తనూభవవిబుధవిధేయ వేంకట రామనామధే

యాంధ్రి కృతంబైన విద్ధసాలభంజిక

యను నాటికయందు సర్వమును

చతుర్థాంకము సంపూర్ణము.

శ్రీపరమేశ్వరార్పణమస్తు.

శ్రీనివాసప్రెస్, రాజమండ్రి.

12.1.1943

విద్ధసాలభంజిక — పద్యార్థాదికము



ప్రథమాంకము

1 తా—ఎవ్వఁడు కులగురుఁడై యబలలకు శృంగారకేళిరతుల నుపదే శించునో, ఎవఁడు చంద్రునియందు సంపూర్ణమైత్రి కలిగియుండునో, ఎవఁడు పూవు టమ్ములచేత నీశ్వరుని జయించెనో యట్టి మన్మథుండు రతిలీల యనెడి నాటికకు సూత్రధారుఁడై కొలువఁబడుఁగాక.

విశేషాంశములు—ప్రకృతనాటికయందు శృంగారరసము ప్రధానమనియు స్త్రీ ప్రాముఖ్యము కలదనియు దీనిచేత సూచితము

2 ఈశ్వరునిచూపుచేత భస్మీభూతుండయిన మన్మథుని మరలఁ జూపులచేతనే బ్రతికించి యాయీశ్వరుని జయించుటకు సమర్థలయిన స్త్రీలను స్తుతింతును

పురాణగాధ—పూర్వము మహేంద్ర ప్రేరితుండై మన్మథుఁడు తపస్సు చేయుచున్న యీశ్వరుని తపస్సమాధిని చెడఁగొట్టి పార్వతియం దనురాగము కలి గించుటకు యత్నింపఁగా నీశ్వరుఁడు మూఁడవకన్ను తెఱచి మన్మథుని భస్మీక రించెను.

అనఁగా జితేంద్రియుండయిన యీశ్వరునికిఁగూడ కామవికారము గలి గించునంతటి సౌందర్యము కలవారు స్త్రీలనియు వారిచూపులు మన్మథోద్రేకమును గలిగించుననియు భావము.

3 గోనాఁసుడు = పాము, కడెము = కడియము, గోత్రజరత = కులములోని ముసలిస్త్రీలు, అద్రి + ఈట్ + పుత్రి = (పర్వతములకు రాజగు హిమవంతుని కూఁతురు) పార్వతీదేవి, ఓముతన్ = రక్షించుఁగాక.

తా—వివాహసమయమున ఈశ్వరుఁడు ధరించిన పాములదండకడియము వలని భయముపోవుటకు (ఈశ్వర) వేరుముక్కయును, కంఠవిషభయము పోవుటకు మంచిమణులను హస్తమందు ధరించి, ఈశ్వరుని గణములగు భూతములవలని భయము తొలఁగుటకు వృద్ధవనితోపదిష్టమగు మంత్రమును పఠించుచు భీతయు, ప్రీతయు అగు పార్వతి మిమ్ము రక్షించుఁగాక. పాములు మొదలగువానివలన భయము, భర్తృప్రాప్తిచేత సంతోషముకలిగెనని భావము.

విశే—దేవి మొదలగువారివలన భయమందుచు నాయకప్రాప్తికి యత్నించు చున్న కథానాయికయగు మృగాంకావళియొక్క స్థితి యిందు గోచరించుచున్నది.

పార్వతి వివాహకాలమందు మణిభూషణాదులచే నలంకృతయయి వృద్ధవనిత లుప దేశించినరీతిగా భర్తయొద్ద వర్తించుచు ప్రథమసమాగమంబువలన భయమును, అను రూప భర్తృప్రాప్తివలన సంతోషమును పొందినదను విషయము వాస్తవికము. కవి పైరీతిగా చమత్కరించియున్నాఁడు.

5 తా—కర్ణరసాయనంబును గ్రోలుటకును, పండితులు మెచ్చునట్టి కవిత్వము చెప్పుటకును, రసనది యవ్వలియొడ్డు చేరుటకును, సంసారమనెడు వృక్షముయొక్క ఫలమును భుజించుటకును కోర్కెయున్నచో రాజశేఖరకవియొక్క సుధామధు రోక్తులను శ్రద్ధతో వినుఁడు అనఁగా రాజశేఖరుని కవిత్వము మిక్కిలి గొప్పదని భావము.

6 దొసఁగులు = ఆపదలు.

తా—పరిశుద్ధమయిన బుద్ధి కామధేనువువలె సర్వము నొసంగునని భావము.

9 వారుణిన్ = పడమటిదిక్కునందు (వరుణుఁడేలుదిక్కు) బాలబిడా......త్ = పిల్లికూనయొక్క కన్నులవంటి కాంతులు,

10 అల్క = కోపము, కపోతము = పావురము, సుకవి...ఘటించుచున్ = కవీశ్వరులకు ప్రతిభను గలిగించుచు తెల్లవాఱుజామున మనస్సు నిర్మలమై కవీశ్వ రులకుఁ జక్కని భావనాశక్తిని గలిగించునందురు కావుననే రాత్రియందు నాల్గవ జాము వేళ కవితచెప్పవలయునని చెప్పుదురు (రాత్రేర్యామః తురీయః కాలః- చతుర్థాత్ యామినీయామాత్ ప్రసాదమివచేతనా అని కవులు చెప్పియున్నారు)

సామజము = ఏనుఁగు (సామవేదమువలనఁ బుట్టినది) అనఁగా సామవేద మందు-గజశబ్దము ముందుగాఁ గాన్పించునని చెప్పవచ్చును.) శృంఖలా = గొలుసు.

11 కారువులు = వడ్రంగులు, సుషిర = రంధ్రముగల గుల్లస్తంభమయి యుండవచ్చును.

12 హరిణ + అంకు = లేడిచిహ్నముగాఁగల చంద్రుఁడు. ఆ స్త్రీముఖము చంద్రునికంటె నందమైనదని భావము. బ్రహ్మయొక్క సృష్టిక్రమము, పునరుక్తి దోషవిరహితము - బ్రహ్మ సృజించినవస్తువులలో నీమె యవయవములవంటి వస్తు వులు లేవని భావము

వి—పునరుక్తిదోషము - అర్థపునరుక్తి, శబ్దపునరుక్తి యని పునరుక్తి దోషము రెండువిధములు. ప్రయోజనాంతరము లేకయే చెప్పినశబ్దమునే చెప్పుట శబ్దపునరుక్తి. అట్లే చెప్పిన యర్థమునే మరలఁజెప్పుట యర్థపునరుక్తి.

13. పరివేషము = పరిధి (సూర్యచంద్రులచుట్టు గుండ్రముగానుండెడి గీఁత) నఖ.....ంబుతోన్ = నఖ = గోళ్లచేత, నిస్తుషీకృత = తిరస్కరింపఁబడిన - శరత్ + చంద్ర = శరత్కాలచంద్రునియొక్క, ప్రభా = కాంతిగల, అంగంబు తోన్ = శరీరముతో. ఆమె నఖకాంతులు చంద్రకాంతిని మించియున్నవని

రావము. లేక - నఖ = గోళ్లచేత, నిస్తుషీకృత = పైపొట్టు లేకుండా చేయఁబడిన వడ్లగింజపైపొట్టు గోటితో గిల్లినట్లు) శరత్కాలచంద్రుని కాంతివంటి కాంతిగల రీరముతో - అనఁగా చంద్రునిపైనున్న కళంకరూపంబయిన పొల్లును గోళ్లతో ల్లి తీసివేసినయడల కాంతి మఱింత హెచ్చగును అట్టి చంద్రకాంతితో నామె రీర కాంతి సమానమని భావము

15 అవదాతములు = స్వచ్ఛమయినవి, షాణ్మాసిక = ఆఱు మాసములకు వయారగునట్టివి దిక్ + కుడ్యములు = దిక్కులనెడి గోడలు

17 కంచుకుల్ = అంతఃపురమందుండువారు

18 దగ = దాహము.

20 లక్షింపుము = గుఱుతుచేయుము, శిరీషకలికా = దిరిశెనపూలతో, కల్పంబు = ఇంచుమించుగా సమానమయినది, కృష్ + పణుఁడు = దీనుని.

21 అలరులు = పూవులు, గ్రంధిగర్భములన్ = తీవలలోపలనే (పూలు పుట్టెడు ప్రదేశములు) - పంచమము = పంచమధ్వని (కోకిలధ్వని)

తా__మన్మథుని కాయుధభూతములయిన పూవులింకను పూయనేలేదు. చిగుళ్లుకూడ నంకురావస్థలోనే యున్నవి కోకిలధ్వనులుకూడ వాని కంఠముల యందే గురగురలాడుచున్నవిగాని బయలువెడలలేదు ఇట్టి స్థితిలో నింతకుముందు మూల పారవైచిన ధనుస్సును పైకిఁదీసి మన్మథుఁడు రెండుమూఁడు రోజులు అభ్యాసముచేసినయడల మూఁడులోకములను జయింపఁగలఁడు.

23 తేఁటులు = తుమ్మెదలు, కింశుకసుమంబు = పలాశపుష్పము. విశ్రాంతము = తొడిమె విరిగినది, బాహ్లికి = బాహ్లీకదేశస్త్రీలయొక్క, రదచ్ఛద = దంతపంక్తివలె - (బాహ్లీకదేశస్త్రీలయొక్క దంతములు నిరంతర తాంబూలచర్వణమువలన నెఱ్ఱవాఱియుండునందురు) కంకేళిక = వావిలి, గుళుచ్ఛములు = పూఁగుత్తులు, పాటలిన్ = పాటలివృక్షమున.

35 కలువచెలి = చంద్రుఁడు, కదళికాండము = అరటిచెట్టు మొదలు.

36 నేదగి = మొగిలి, దత్తకంబు = శంఖసమానము, కటారి = ఈటె (ఆయుధము)

42 ఎండబాధ సహింపలేక యేనుఁగు తామరాకనుభ్రమతోఁ దన చెవులనే నెత్తిపయిం గప్పుకొనుటకు యత్నించుచున్నది. నెమిలి పచ్చిగడ్డిపోగను భ్రమచే తన పంచమంబే తలదూర్చుచున్నది. పంది తామరతూడను భ్రాంతిచేతఁ దన కోరనే నాకుచున్నది ఎనుబోతు తన నీడనే బురదయనుకొని యందుఁ బొరలుటకు యత్నించుచున్నది

43 కేళాకుళి = సరస్సు.

తా—జలక్రీడ చేయుచున్న స్త్రీలయొక్క గొప్ప పిరుదులచేత సరస్సులోని నీరంతయు పొంగి గట్లపైకి వచ్చుచున్నదనియు, లోతగు వారి బొడ్డులలోదూరి మరల నీరు తగ్గుచున్నదనియు భావము అనగా వారి పిరుదులు పెద్దవనియు, బొడ్డులు లోతయినవనియు భావము

వ్యా— 1 కేళాసారి - 2 కేళసారి - 3 కేళాకళి - 4 కేళకళి

ద్వి తీ యాం క ము.

1 తా—అయిదుబాణములుగల మన్మథుని నీశ్వరుడు భస్మముచేయగా, బ్రహ్మ (విరించి) వెంటనే యనేకబాణములుగల వేఱొక మన్మథుని సృష్టించెనని తలంచెదను ఏలయన మొదటి పంచబాణుడే యయినచో నయిదు బాణముల తోడనే కొట్టెడివాడు. ఈమన్మథుడో సంకోచింపక మంచి వాడిగల బాణముల తో నా శరీర మంతయును తూట్లుపడునట్లు కొట్టుచున్నాడు అట్టి నా శరీరము పూచిన కడిమిచెట్టువలె నొప్పుచున్నది (మన్మథు డధికముగా బాధించుచున్నా డని భావము.)

2 తా—చంద్రుడు కరగి యమృతపు దిగుడుబావియయినయెడలను, ఆచం ద్రునిలోని కళంకము నల్ల కలువ పూవులయినయెడలను, అట్టి దిగుడుబావియందు స్నానమాడి యాకలువపూవులు మీదవైచికొన్నచో నొకవేళ యీమన్మథ తాప ము తగ్గునేమోయని తలంచుచున్నాను వేఱొకవిధముగా నీబాధ యుపశమింపదు. (మన్మథవేదన దుర్భరమని భావము.)

3 అలుపములు = అల్పములు, అలవునన్ = ఉపాయముతో

తా—మన్మథుడు తనవద్దనున్న కుసుమబాణములు అల్పములని యెంచి వాని నావలబెట్టి యీవాయవ్యాస్త్రమును స్వీకరించి యుండును అట్లుగానిచో ముత్యాలహారములవలె దీర్ఘములయిన యీనిట్టూర్పులు ఉత్తరీయపు వలెవాటు చెంగుల నెల్లెగురవైచును ? అనగా వేడినిట్టూర్పు లతిదీర్ఘముగా వచ్చుచున్నవని భావము.

4 జడప్రకృతి = మందబుద్ధి, జలప్రకృతి = మంచుగలవాడు.

తా—ఈమె ముఖము - తొడలు - నేత్రములు నిరుపమానములు ముఖ ముతో చంద్రుడు సమానుడనుటకు ఆతడు జడప్రకృతి అరటిచెట్లు తొడలతో సమానమనుటకు అవి యెప్పుడును చల్లగా నుండుటవలన వీలుకాదు. (ఏకాంత శైత్యాత్ కదళీవిశేషాః - తదూర్వోరుపమానబాహ్యాః అన్నాడు కాళిదాసు) నల్లకలువలు కన్నులతో సమానమనుటకు అవి పగలు ముడుచుకొని కాంతి విహీన ములుగ నుండును. కావున నేవియును సరిరావని భావము బ్రహ్మముగివేల్పు ముస లివృద్ధు "వృద్ధులబుద్ధులు సంచలింపవే" అన్నట్లు బ్రహ్మబుద్ధి మందబుద్ధి. కావున

నాయాగమ్యవస్తువుల యందొక్కొక దోషముకూడఁ గల్పించుచున్నది. కాని యవయవము లయందట్టి దోషము లేనందున, గమ్యవస్తువులను సయితము దోష సహితముగా సృష్టించెడి యలవాటుకల బ్రహ్మమాత్ర మీయువతిని సృష్టించి యుండఁడని తాత్పర్యము బ్రహ్మసృష్టికంటెఁగూడ నీమెసృష్టి విలక్షణమనుట వలన నీమె సౌందర్యము లోకోత్తరమని భావము సూర్యుఁడు వెన్నెలగాయుట యెట్లు అసంభవమో అట్లే బ్రహ్మ యీమెను సృజించుట యసంభవము.

8 చిత్రకంబు = బొట్టు

9 వలిపె = సన్నని - వలద + ఉదార + హారవల్లులు = కదలుచున్న చక్కని ముత్యాలహారములు. మేఘధిక్కారివేణీ బంధము = మేఘమును తిరస్కరించుచున్న జడ (మేఘముకంటె నల్లగు)

తా—పంక్తిగా పిందెగట్టు, వానిపైన ముత్యాలహారములు - అమీఁద జడయును సుందరముగాఁ దిరుగుచుండె యీఁడుగోడుగులు తిరుగుచున్నట్లు కానిపించుచున్నదని భావము.

10 తా—మన్మథుని యమ్ముల పాదివలె నామె చెవి విరాజిల్లుచున్నది అచెవియందు కమ్మలనెడి నల్లని తెలు ఎరుపెక్క కాదను సుందరముగాఁ జేసె నాయను ఇట్లు తాళిపత్రములోఁ నుండిన రత్నావగణములను ధరించినది. ఆ తాళిపత్రము కుంకుమరసముచె నెఱ్ఱనయియున్నది బంతియాట యందది జాతిజాతి పోవుచున్నది.

15 సహపాం......ప్రసంగంబులన్ = చిన్ననాటనుండియును (మన్నలో నాడుకొనునాటనుండియును) చెలికత్తెనగు నాతో చేయు ప్రసంగంబులందుకూడా.

తా—మన మిరువురమును బాల్యమిత్రులమగుటవలన నాయొద్ద నీవు దాచఁదగిన విషయము లేదు. నీ యభిప్రాయము తెలుపుమని భావము

16 [illegible]రము = బంగారము.

17 తా—గంధముతోఁ జందురుని తయారుచేసె కపోలముట్లుగా చేతితో మర్దించుచున్నది. మన్మథునిమీది కోపమున నాలని బాణములని పూవులను నలిపి వేయుచున్నది. నమస్కరింపఁదగదని మన్మథుని తిట్టుచున్నది. ఇంతకును కారణ మేమనఁగా విద్యాధరమల్లుని జూచినందువలనఁ గలిగిన వెఱ్ఱియే.

18 సంజిలి = మనోవ్యథ, జీవుఁడు = ప్రాణి, బృహస్పతి. క + ఉష్ణ = కొంచెము వెచ్చనయిన (గుణసంధి) (కవోష్ణ - మందోష్ణ - కదుష్ణ - అనియు రూపాంతరములు) కర = కిరణములనెడి, కాషాయ + అంబరంబుల = కాషాయవస్త్రములను - ఎఱ్ఱని యాకాశమును.

తా—సాయంకాలమయినది సూర్యకిరణముల కాంతి తగ్గినది. ఆకాశము

కొంచెము మెట్టువారినది. ఇది అసలువిషయము దీనిని కవి యిట్లు చమత్కరించు
చున్నాడు

ఒక ప్రాణి మరణింపఁగా సామాన్యముగా నందఱికిని నొకవిధమయిన వైరా
గ్యము కలుగును 1 పురాణవైరాగ్యము, 2 ప్రసూతివైరాగ్యము, 3 స్మశాన
వైరాగ్యము అని వైరాగ్యములు మూఁడువిధములు. అందులో నిది మూఁడవది
సర్వప్రాణులకును నెప్పుడైనను మరణము తప్పదు ఎంతకాల మెంతవైభవముగా
బ్రతికిన నేమిప్రయోజనంబని విరక్తినొంది సూర్యుండు సంసారసుఖములు వర్జించి
కాషాయవస్త్రములు ధరించి సంన్యాసము పుచ్చుకొన్నాడని భావము ఇది యొక
మార్గము ఎవ్వఁడు-అనఁగా బృహస్పతి అని కూడ నర్థము కలదు కాఁగా బృహ
స్పతి నవగ్రహములలో నొకఁడు అట్టివాఁ డస్తమింపఁగా మిత్రనాశముచేత విర
క్తుండై సూర్యుఁడు సంన్యాసము స్వీకరించెననియైనను జెప్పవచ్చును

మఱియును చిన్నచీఁకటిచేతఁ గొంచెము నల్లనగు లోకమంతయు పొగబాఱిన
పాతచిత్రపటమువలె నొప్పుచున్నది. అనఁగా సూర్యాస్తమయమయి కొంచెము
చీఁకటిపడినదని భావము.

20 సైరంధ్రులు = అంతఃపురపు కావలికత్తెలు (పరులయింట దాస్యము
చేయుచుండియు, స్వతంత్రులై శిల్పరచనచేయుచు జీవించు స్త్రీలు - (ద్రౌపదీ
ప్రభృతులు) కైసేయు = అలంకరించు, సంధివిగ్రహవిధులు = దౌత్యము (నాయి
కానాయక సంఘటనవిధమును)

మూఁ డ వ అం క ము.

5 తా—చిరకాలమునుండియును సంపూర్ణ ప్రేమాస్పదురాలయిన దేవికి
మృగాంకావళియందలి యనురాగము తెలిసినచో నామె సహింపదు. అట్లని దేవిని
విడనాడుటకూడ యుక్తముకాదు దేవి కోపించుననియు, నూతన నాయికయందలి
ప్రేమంబును వర్జింపరాదు. బుద్ధిచాతుర్యమువలన నిద్దఱికిని మనఃప్రీతి కలిగింపవల
యును. "తుల్యో అనేకత్ర దక్షిణః" అను లక్షణముచొప్పున నిద్దఱు నాయికల
యందును సమానానురాగము గలిగియున్నట్లు చెప్పఁబడినందున. ఇచ్చట రాజు
దక్షిణనాయకుఁడగుచున్నాఁడు. ఇందువలన నతని నేర్పుకూడ వ్యక్తముకాఁగలదు.

6 పిడికిలింపఁదగిన = గుప్పెడుతో పుచ్చుకొనుటకు సాధ్యమయిన (మిక్కిలి
దట్టమయిన) పెంజీకటి = పెద్దచీఁకటి, నొసలిబంటి = ముఖమంతటియెత్తు.

తా—గాఢాంధకారము పిడికిలితోఁ బట్టుకొనుటకు వీలగునట్లు కలది, అట్టి
చీఁకటిలోఁ బ్రపంచమంతయుఁ గాలినడకతోఁ దిరిగివచ్చుటకు వీలగునట్లు తోఁచు
చున్నది. ఆకాశము తలకుఁదగులుచున్నట్లు కాన్పించుచున్నది. అనఁగా గాఢాంధ
కారమం తేమియును గానరాకున్నదని భావము.

వ్యా—నీ సలి + బటి సంమాణ్యాలదు బంటు తాణుద్ధు ... యము

చెర్వ్య = కవిప్, ప్రిటికి + ఇంద్ర + ఖడి = ఇంద్రనీలమాణిక్యము, విపుల జఘనలు = పెద్ద పిరుదులుగల స్త్రీలు.

వి శే—ఈపద్యమందు ప్రియులయొద్దకు క్రీడించుటకై పోవు స్త్రీల యలంకారపద్ధతి నిరూపింపఁబడినది. రేయి సమయమునఁ గాంతుల నభిసరించు స్త్రీలు ఇతరులకుఁ గానుపింపకుండుటకై నల్లని వేషము ధరింపవలయుననియు - వెన్నెలయందు తెల్లనివేషము ధరింపవలయుననియుఁ జెప్పఁబడియుండుటచేత నిపద్యమందు నెమిలి పింఛము, హస్తిదంతపుదంతములు, ఇంద్రనీలమణిహారములు కస్తూరితోఁ జేయఁబడిన మకరికాద పత్రభంగములు, నిగరయింపు స్వర్ణకంకణవలయదండలు, నీలికోక - మొదలగు నల్లవస్తువులే చెప్పఁబడినవి. వెన్నెలయందైనచో "మల్లికా మాలభారిణ్యా సర్వాంగీణార్ద్రచందనా, క్షౌమవత్యా నదృశ్యాంతే జ్యోత్స్నాయా మభిసారికా" అన్నట్లు తెల్లనివేషము వేసికొనవలెను. కావుననే బిల్హణ మూర్తిగారు వసుచరిత్రయందిట్లు చెప్పియున్నాఁడు "నాతిఘనంబు ప్రియాభిసరణంబొనరింపఁదలంచెదీవు చంద్రాతపసాంద్రవీథులఁ జాంకటాహమునిండఁ బెట్టిన తెల్లపట్టు గూడ రమణి వలెనే నొకి నన్నెగాఁగ ముక్తాఫలభూషణంబులు దాల్చి మలయజము గంధసారమున్" "కాంతార్థినలుయాయాతి సంకేతం సాభిసారికా" అను లక్షణము చెప్పినట్లు నిందు వర్ణింపఁబడిన నాయికలు - అభిసారికలనెడి నాయికా ప్రభేదమునకుఁ జెందియున్నారు.

8 తా—బాగుగా కాగిన పాలవలె స్వచ్ఛమైన కిరణములయొక్క స్పర్శ చేతనే చంద్రుఁడు సముద్రమును పొంగఁజేయునో, (చేతితో చక్కిలిగింతపెట్టి నవ్వినట్లుగా (చంద్రుఁడు సముద్రుఁడు తండ్రి కొడుకులు కాదు - అందుకని) చంద్రోదయము కాఁగానే సముద్రముపొంగుట సహజము కదా!

మూఁడులోకములనెడి మేడ కెవఁడు సున్నపుఁబూఁత పూసె యగునో—అనఁగా మేడలకు సున్నము వేసినచో నెట్లు తెల్లగానుండునో యట్లే చంద్రుని కాంతి మూఁడులోకంబులను తెల్లగాఁ జేయుచున్నదని భావము

సిద్ధౌషధమువలెనే యువ్వని కాంతి శృంగారమనెడి తీగయందు చిగుళ్ళు బుట్టించునో, అనఁగా చంద్రుఁడుదయింపఁగానే యెట్టివారలకైనను శృంగారరసో దయ మదయించునని భావము. సిద్ధులు మణిమంత్రాదుల సామర్థ్యమువలన నెండి చెట్లను తీగెలను పూయించుట, అకాలమందు పుష్పాదుల నుత్పాదించుట ప్రసిద్ధము (ఈవిషయము ఈనాటికయందే- 818 - పేజీలో తెరలోనుండి పలుకఁబడిన వాక్యములందు వ్యక్తముకాఁగలదు - రత్నావళ్యాది నాటికలందుఁగూడఁగలదు)—అయినుగాక చంద్రుండోషధులకు నాయకుఁడు గనుక వాని కాంతివలన తీగెలు చిగుర్చుట కూడ స్వాభావికమే.

డు. అనఁగా సంగు పెన్నెలయందు స్త్రీ పురుషులు సుఖముగాఁ గ్రీడింతురని భావము

పూర్వోక్తగుణ యుక్తుఁడును కుంకుమబొట్టుగల మానినీముఖముతో సమాన కాంతియుక్తుండును, చక్రవాక మిథునములకు వియోగమును గూర్చువాఁడును (రాత్రివేళ చక్రవాక పక్షులు జంటయెడఁ బాయునందురు) సాంద్రతరకీర్తియౌ నగు యామినిచక్రవర్తి (రాత్రి యేలువాఁడు) ప్రకాశించుచున్నాడు

10. నివ్వరి = ధాన్యవిశేషము - కేతకము = మొగలిపూవు, బిసము = తామర తూడు, ధారాంబు = నీటిధార.

చంద్రికిరణములయొక్క క్రమాభివృద్ధి యిందు బాగుగా వర్ణితము.

11 సురదంతావళము = ఐరావతము - జోక = సమానము - ప్రాలంబము = మెడయందుండి క్రిందికి తిన్నగా వ్రేలాడు (ముత్యాల) హారము

13 తా—ఓయీ! చంద్రుఁడా! నీవు పుట్టినచోటు పాలసముద్రము - లక్ష్మీకౌస్తుభమణులు తోఁబుట్టువులు, నీ కిరణములు అమృతమయములు నీ మిత్రులు నల్లకలువలు (ఇక్కడ అబ్జపదము కలువను బోధించును) విరోధము స్త్రీ ముఖ పద్మములతోడ - ఈవిధముగా నన్నియును నీయందు చల్లఁదనమును గలిగించు గుణములే కలవు. అట్టి నీవు నాయందు అగ్నిజ్వాలలను ప్రసరింపఁజేయుచున్నావో తెలియకున్నది - ఇదిగాక నీవు సామాన్యుండవు గావు - సర్వజ్ఞ చూడామణివి - సర్వవిషయముల నెఱింగినవారిలో నుత్తమోత్తముండవు కూడాను - (ఈశ్వరుని శిరమున మణివలెఁ బ్రకాశించువాఁడవు)—ఇట్టి నీవు నన్ను బాధించుట యుక్తము కాదు.

19. పాఁపజాతి = పాముల తెగ - క్షారజలము = ఉప్పునీరు.

26. తా—మన్మథుఁడు తన పుష్పబాణములు మొక్కపోవుటచేత వానిని విడచిపెట్టి యీ ముగ్ధపైన దయమాలి వారుణాస్త్రమును ప్రయోగించెనో యుండును అట్లు కానిచో కన్నులనెడి తూమురంధ్రములనుండి బయలువెడలుచున్న నీటి ప్రవాహములు వళిత్రయము (పొట్టమీఁది మూఁడుముడతలు) అనెడి అడవి యందలి కాలువసామ్యము నెట్లు పొందఁగలదు? వారుణాస్త్ర ప్రయోగముచేత నే యిట్లు నీరు కాలువలై పారుచున్నదని భావము - అనఁగా మన్మథతాపము సహింపలేక యామె సంతతధారగా నేడ్చుచున్నదని యభిప్రాయము.

28. కపటు = మాలిన్యము (మురికి) ద్విచంద్రము = రెండు చంద్రులు కలది - అసలు చంద్రుఁడొకటి మృగాంకావళి ముఖచంద్రుఁడొకటి.

చతుర్థాంకము.

4 కగంబితి = కూడుకొన్న, వారుణీ రసంబు = కల్లు సిబ్బెము = శరీరమందుఁ బుట్టెడి యొకవిధమగు జాడ (కోస)

8 పూగము = పోక చెట్టు

10 తిగిచి = లాగి.

11 గరగరికలు = నిర్మలత్వములు

తా—మృగాంకావళి శరీరము బంగారువలెఁ బచ్చనైనది. కువలయమాల శరీరము పచ్చగడ్డివలె నల్లనైనది మృగాంకావళి నవరత్నభూషణములు ధరించును. కువలయమాల ముత్యాలహారములు ధరించును. ఇట్లు భిన్నరూపములు కలవారయ్యును నందగత్తెలేయగుదురు కాని సౌందర్యమునందు మృగాంకావళితో సమానమగు స్త్రీలు లేరని చెప్పనగును (అందుచేతనే మృగాంకావళి ప్రధాననాయికయగుట)

15 ప్రణాళిక = నీరుపోవుదారి (మరగొమ్మ) శఫరము = చేప.

21 తా—యుద్ధమునఁజచ్చిన వీరులను వరించుటకై యుబలాటపడుచున్న యప్సరసలయొక్క మాటల నందఱును వినియున్నారు.

22 యమ + ఆశ = యమునిదిక్కు (దక్షిణము)

తా—గంగానదియొక్క యిసుకతిన్నె చేత నొప్పారు సముద్రముగల తూర్పుదిక్కునందును, నర్మదానదితోఁగూడిన సముద్రముగల పడమటిదిక్కునందును తామ్రపర్ణినదితోఁగూడిన సముద్రముగల దక్షిణదిక్కునందును, అంగవిక్షేపములతోఁ నటించుచున్న యీశ్వరునియొక్క జటాజూటమునుండి జాఱిపడిన గంగానదితోఁ గూడిన సముద్రముగల యుత్తరదిక్కునందును గల భూభాగమంతయు నీరాజు పాలించుచున్నాఁడు. విద్యాధరమల్లుఁడు సర్వప్రపంచప్రభువని భావము.

23 కుంతలి = (కుంతలదేశరాజపుత్రి) కువలయమాల. మనీషా = బుద్ధి విశేషము.

24. పృథు......ంబు = విశాలమయిన స్తనముతోఁగూడిన, అర్ధ + అంగంబు = సగము శరీరము (పార్వతిని-ఈశ్వరుఁడు అర్ధనారీశ్వరుఁడు కదా!)

తా—ఈశ్వరుం డెంతకాలము పార్వతిని తన శరీరమందు ధరించునో విష్ణుఁడు వక్షమునం దెంతకాలము లక్ష్మిని ధరించునో, బ్రహ్మ యెంతవఱకు సృష్టిచేయుచుండునో, అంతకాల మీకావ్యము లోకమున స్థిరముగానుండుఁగాక.

ఆచంద్రతారార్కంగా వుండాలని సామాన్యంగా అంటారు ఈకవిగారికి అంతటి తో తృప్తికలగలేదు త్రిమూర్తులమీదికే దూకేడు

సామాన్యంగా నాటకాల్లో "గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు" అన్నట్లుగా భరతవాక్యం (నాటకం చివరపద్యం) వుండడం తరుచు కనపడుతుంది. ఇది చాలా విలక్షణం. భవభూతికూడా ఇట్లే అన్నట్లు జ్ఞాపకం

విద్ధసాలభంజిక

కథాసంగ్రహము

త్రిలింగ దేశాధీశ్వరుండగు విద్యాధర మల్లదేవుఁడను నొక రాజు కలఁడు. అతనికి భాగురాయణుఁడను నొక మంత్రికలఁడు. స్వామిహితార్థియయిన యీమంత్రి మృగాంకావళిని పెండ్లియాడిన రాజుసార్వభౌముఁడు కాఁగలఁడను జ్యోతిషవాక్యమును నమ్మి లాటదేశాధిపతి యగు చంద్రవర్మ తనకుఁగొడుకులు లేకపోవుట చేతఁ గూఁతురగు మృగాంకావళికే మగవేషము వేసి కుమారుఁడని పెంచుచుండగాఁ గప్పము కట్టువఱకును నీమెను జామీనుఁగా దెచ్చి రాజగృహమందుంచెను. అంతఃపురములోని వారందఱును నీమెను బురుషునిగానే భావించుచుండిరి. రాజుభార్యయగు దేవి మగవేషముతో నున్న యీమెకు మరల స్త్రీవేషము వేసి చెలికత్తెలతోఁ బాటుగాఁ జూచుచుండెను. ఈవిధముగా మృగాంకావళిని రాజాంతఃపురమునకు దెచ్చి భాగురాయణుఁడు విచక్షణయను నొక చెలికత్తె కిందలి నిజమును దెలిపి యీ కన్యకను రాజుచూచి ప్రేమించునట్లు చేయవలయునని యందులకుఁ దగిన యేర్పాటు చేయించెను. మంత్రి చెప్పిన చొప్పున విచక్షణ యొక్కనాఁడు మృగాంకావళిని దోడుకొనివచ్చి గోడలోని సందుతో త్రిపలగుండఁ బడకటింటఁ బ్రవేశపెట్టి యందు మహారాజుగారామెనఁ జూచి స్వప్నమని భ్రమనొందునట్లు చేసెను. మఱియును నీ వాసభవన

యందు మన్మదుఁడు వెలసియున్నాఁడు. నీ వాతనిని సందర్శించి మెడలోని హారమును గానుకగా నొసంగి పూజించినచో నీకును నట్టికాంతుఁడు లభించునని మృగాంకావలికిఁజెప్పి నమ్మించి యటులు కావించెను.

రాజు మృగాంకావళి వృత్తాంతమునంతను స్వప్నవృత్తాంతముగా భావించి స్వప్నదృష్టయయిన మృగాంకావళి యం దనురక్తుండై యావిషయమును ప్రియసచివుండగు చారాయణునికిఁ దెలిపెను. రాజు విదూషకయుక్తుఁడై మకరందోద్యానమందుఁ బ్రవేశించి యందలి వసంతర్తు రామణీయకమును వర్ణించుచుండెను. ఇంతలో నందియల చప్పుడు విన నయ్యెను. నిరుపమానంబగు కాంతిపుంజము కానపించెను. దానిని దెలిసికొనుటకిరువురును కేళపర్వతము నొద్దకుఁ బోయిరి. అచ్చట గర్భభవనమందు స్ఫటికంపు రాతగోడయందు మంత్రిచేత వ్రాయింపఁబడిన చిత్రకళాకౌశలమును చూచుచుండిరి అందు స్వహస్తలిఖితయగు మృగాంకావళీచిత్రమున జూచి రాజు మఱింత విహ్వాలుఁడయ్యెను. సాలభంజికయందుఁ గూడ నామె రూపము కానవయ్యెను. మృగాంకావళి రాజు మెడలోవేసిన హారమును రాజు మరల నా సాలభంజిక మెడలోవైచెను. ఇంతలో మధ్యాహ్న సమయము కాఁగా రాజ విదూషకులు దేవీగృహంబునకుఁజనిరి.

ఇది యిట్లుండఁగా కుంతల దేశాధీశ్వరుండగు చండమహాసేనుఁడను రాజు రాజ్యభ్రష్టుండై కువలయమాల యను పేరుగల తన కూఁతునువెంటఁబెట్టుకొని విద్యాధరమల్లదేవుని రాజ్యమునకు వచ్చెను ఒకనాఁడా కువలయమాల నర్మదానదిలో స్నానమాడి వచ్చుచుండఁగా విద్యాధరమల్లదేవుఁడుచూచి ప్రేమించెను. రాజ భార్యయగు దేవి యీ సంగతి తెలిసికొని కువలయమాలను మృగాంకవర్మకిచ్చి పెండ్లి చేయవలయునని యత్నించుచుండెను. (మృగాంకావళియే మృగాంకవర్మ) రాజు తెలియక మృగాంక వర్మను స్త్రీయని భ్రమపడి యామెయందనురక్తుఁడయ్యెనని దేవి

తలంచి యాతనిని బరిహాసించుటకై విదూషకున కసత్యవివాహమును జేయసంకల్పించి చేటున కాఁడ వేషమువేసి యంబరమాల యను పేరుతో విదూషకునకుం బెండ్లిచేసెను తుద కందలి సత్యము నెఱింగి విదూషకుఁడు క్రుద్ధుఁడయ్యెను.

రాజు విదూషకునితోఁగూడి భాగురాయణ నిర్మితమయిన రత్నవతియను మండపమునకుఁ బోయెను. అపుడచట మృగాంకావళి బంతియాడుచుండెను. ఆమెనుజూచుటకు వీరిరువురును నచ్చటికిఁ బోయిరి. ఆమె యటనుండి వెడలిపోయెను. రా జామె ననుసరించుచుండఁగా నచ్చట నొక మన్మథలేఖ గోచరమయ్యెను. ఇంతిలో నేపథ్యమునుండి మృగాంకావళి విరహపీడితయగుటయు, నామె ననునయించుటయు మొదలగు వాక్యములు వినఁబడెను అంతలో సాయంకాలముకాఁగా రాజ విదూషకులు సంధ్యోపాసనమునకుఁ బోయిరి.

తరువాత నసత్యవివాహక్రుద్ధుఁడగు విదూషకు నోదార్చుటకును దేవిని బరిభవించుటకును, మేఖలకు శాస్తిచేయుటకు రాజు కపటతంత్రము నొకదానిని బన్నెను. సులక్షణయను నొక చెలికత్తెను రహస్యముగాఁ బిలిచి సాయంకాలమందు జీకటిపడిన తరువాత పొగడచెట్టుమీఁద నెక్కి యుద్యానవీధి నొంటరిగబోవుచున్న మేఖలను గూర్చి ముక్కుమాటలుగా "ఓసీమేఖలా! నీ వీ వైశాఖపూర్ణిమనాఁడే ప్రదోషవేళయందు మరణించెదవు" అని యామెచే జెప్పించెను. అందులకు మేఖల దుఃఖించి ప్రార్థింపఁగా గాంధర్వవేద విచక్షణుండగు బ్రాహ్మణుని బాగుగఁ బూజించి యాతని కాళ్ళసందున నిఱికికొన్నచో బ్రదుకఁగలవని కూడ జెప్పించెను. ఈవిధముగా మేఖలకుఁ బరాభవము జేయుటవలన దేవి మిక్కిలి కోపించి ప్రతిక్రియ చేయుటకు యత్నించుచుండెను.

రాజు విదూషక ద్వితీయుఁడై యుద్యానవనమునకుబోయి యచ్చట విరహపీడితయైన మృగాంకావళిని గాంచెను. నాయికానాయకులిరువురును మిగుల సంతసించిరి. రాజు మృగాంకావళి

హాస్యమును బట్టించు సంలాపము లాడుచుండెను. ఇంతలో దేవి సిద్ధనరేంద్రుని యుపహాసపరిభావముచేత వేలకొలది విరిగుత్తులతోఁ బ్రకాశించుచున్న మాధవీలతా మండపంబునకు వచ్చుచుండుట తెలిసికొని యిరువురును నటనుండి వెడలిపోయిరి.

దేవి రాజును పరాభవించుటకై మృగాంకావళిని రాజుకుఁ బెండ్లిచేయుటకు సంకల్పించెను. ఆవిధముగా రాజునకును మృగాంకావళికిని పెండ్లి కావించెను. మృగాంకావళి పురుషుఁడని దేవి యాశయము. ఇంతలో లాటదేశాధిపతి యొద్దనుండి యొక భటుఁడు వచ్చి మృగాంకవర్మ మృగాంకావళి యని చెప్పెను. దేవి మిక్కిలి తెల్లఁబోయెను. పరిహాసమునకుఁ జేసిన పరిణయము యథార్థమై పోయెను. ఇఁకఁ జేయునది లేకపోయెను. కువలయమాలను గూడ రాజునకే పెండ్లిచేసిరి. భాగురాయణుఁడు తన సంకల్పము నెఱవేఱినందులకు సంతసించెను. సర్వ రాజ్యమును రాజునకు హస్తగత మయినట్లు యుద్ధమునకుఁ బోయిన సేనాపతి వర్తమాన మంపెను. రాజు మహానందము నొందెను. రాజు మృగాంకావళిని, కువలయమాలను బెండ్లియాడి తక్కిన కాంతలనుగూడ సమాన ప్రేమంబున నాదరించుచు సుఖముగఁ గాలము గడపుచుండెను.

1. ప్రశ్నము—విద్ధసాలభంజిక కావ్యప్రపంచమందే తెగకు సంబంధించినదో నిరూపింపుము.

ఉత్తరము—దృశ్యకావ్యములు - శ్రవ్యకావ్యములు అని కావ్యములు రెండువిధములు - రంగస్థలమందు నటులచేఁ బ్రదర్శింపఁబడునపుడు చూచి యానందింపఁదగినవి దృశ్యములు. చదివి యానందింపఁదగినవి శ్రవ్యములు - అన్ని విషయములయందును దృశ్యశ్రవ్యకావ్యములు తుల్యములుగానే యుండును. దృశ్యకావ్యములయందుఁ బ్రదర్శనయోగ్యత యధికముగా నుండును. దృశ్యకావ్యములకే రూపకములని నామాంతరము కలదు. ఇవి పది విధములు. 1 నాటకము, 2 ప్రకరణము,

3 భాణము, 4 ప్రహసనము, 5 డిమము, 6 వ్యాయోగము, 7 సమవాకారము, 8 వీధి, 9 అంకము, 10 ఈహామృగము, ఇవిగాక - డోంబి, శ్రీగదితము మొదలగునవికూడ గొన్ని యుపరూపకములు కలవు. నాటిక - త్రోటకము - మొదలగు సంకీర్ణరూపకములు కూడ నున్నవి. కథ - నాయకుడు - రసము అను నీమూటివలనను రూపకభేద మేర్పడును. ప్రకృతము మన విద్ధసాలభంజిక నాటిక యగుచున్నది.

2. ప్రశ్నము—నాటికాలక్షణమును నిరూపించి విద్ధసాల భంజికయందు సమన్వయింపుము.

ఉత్తరము—నాటికయందలి కథ కల్పితము కావలెను. [illegible] ప్రాముఖ్య మిందుఁ గానగును. అంకములు నాలుగు నాయకుఁడు పురాణాది ప్రసిద్ధుఁడు, ధీరలలితుఁడు కావలెను. మఱియు నతఁడు దిగంతవ్యాప్తయశస్కుఁడు, ప్రతాపవంతుఁడు, ధర్మకామార్థతత్పరుఁడు, మహాకులనత్వాది గుణయుక్తుఁడు కావలెను. శృంగారము ప్రధానరసము. తక్కిన రసము లంగ ములు. మఱియు నిందుఁ గథానాయకునకు నృపవంశ సంజాతయు ప్రగల్భయు, గంభీరయు, అభిమానవంతురాలును నగు పెద్దభార్య దేవి యనునది యుండవలెను. ప్రకృతి కథయందలి నాయికా నాయకుల కామె యనుగ్రహము వలననే యెట్లో సంగమము వర్ణితముకావలెను. ఇదిగాక [illegible] కథానాయిక పెద్దభార్య తో సమానమయిన యాభిజాత్యాది గుణసంపన్న కావలెను. ముగ్ధయయి యుండవలెను. ఈమె యంతఃపురంమున దేదో యొక కారణముచేత వసించుచుండవలెను. లేక సంగీత వ్యాపృతయైనఁ గావచ్చును. ఈమెయందు నవావస్థముగు ననురాగము వర్ణితము కావలెను. నాయకుఁడు పెద్దభార్యకు భయపడుచు నీమె యందను రక్తుఁడగుచుండును. నాయికా నాయకులశృంగారము విఘ్నాంతరిత మగుచుండవలెను.

సమన్వయము — విద్ధసాలభంజికల కథాభాగము భాం తాదులయందుఁ గానుపింపకుండుటచేతఁ గవి కల్పితమని చెప్ప వచ్చును. ఇందలి ప్రధాన ఫలమగు నాయికానాయక సమాగ మము దేవి హస్తగతమగుటవలన స్త్రీ ప్రాముఖ్యము స్పష్టము. లేక పురుష పాత్రములకంటె స్త్రీపాత్రము లధికముగా నుండుట వలనఁగూడ దీనికి స్త్రీప్రాయత వ్యక్తము. అంకములు నాలుగు. నాయకుఁడగు విద్యాధరమల్లదేవుఁడు పురాణగాథలయందుఁ బ్రసి ద్ధుఁడయి యుండవచ్చును (ఈ విషయము కొంచెము పరిశీలింప వలసియున్నది) నిశ్చింతుఁడు - కళాసక్తుఁడు, సుఖాభిలాషి - మృదుస్వభావము కలవాఁడు, ధీరలలితనాయకుఁడు. ప్రకృతమున రాజు రాజకార్యములను మంత్రిమీఁదను బెట్టి నిశ్చింతుఁడై యనేక విలాసినీ పరివృతుండై శృంగారరస మాస్వాదించుచుం డియు తృప్తిపడక మృగాంకావళిఁ గూడినను, కువలయమాలఁ గోరుటకును యత్నించుట యిందులకు నిదర్శనము. మహాకులీనత్వాది నాయక సామాన్యలక్షణము కూడ నీతనియందు సమన్వయించుచున్నది. ఇందు దేవి యను రాజు పెద్దభార్య కలదు. మృగాంకావళియందు రాజనురక్తుఁడయినట్లు దేవి తెలిసికొనియున్నది. కాని మృగాం కావళి స్త్రీ కాదనియు, పురుషుఁడనియు నామె యభిప్రాయ మగుటవలన కువలయమాలను రాజు పెండ్లిచేసికొనకుండునట్లు చేయుటకే యత్నించినది. కాని నాయికానాయక ప్రేమంబునకు భిన్నము నాపాదించుటకు యత్నింపలేదు. తుదకు నవ్వులాటలకు దేవి యొనరించిన నాయికానాయక వివాహమే నిజమయ్యెను. రత్నావళ్యాది నాటికలకంటె నిందు విషయమున భేదము కాన నగును. ఎట్లైనను నాయికానాయక సమాగమము దేవీమూలం బున జరుగుట స్పష్టము. మఱియు నిందలి నాయికయగు మృగాం కావళి ముగ్ధయగుచున్నది. ఉదయించుచున్న యౌవనముకలిగి లజ్జచేత కామము నణంచుచున్న స్త్రీ ముగ్ధయనఁబడును. మృగాం కావళి రాజానురక్తయయ్యును సిగ్గుచేత స్వయముగా రాజప్రాప్తికి

యుత్సాంపక చెలికి త్రైలమూలమున రాజును బొందుటవలనఁ గూడ నీమె ముగ్ధయని తెలియుచున్నది భాగురాయణమంత్రి యీమెను రాజునకుఁ బెండ్లిచేయుట కంతఃపురమందుఁ జేర్చుట కూడఁగలదు. శృంగారరసమిందుఁ జక్కగ వర్ణితము తక్కిన లక్షణములు కూడ సమన్వయించుచున్నవి. కాఁగా నిందు నాటికాలక్షణము చాల వఱకు సరిపడఁగలదు. మఱియును మృగాంకవర్మను స్త్రీభ్రాంతి చేత రాజు ప్రేమించుచున్నాఁడని భావించి రాజును బరిహసించుటకై విదూషకున కసత్యవివాహము కల్పించుట, మేఖలను రాజు పరిభవించినప్పుడు కోపించుట, మరల రాజునకుఁ బరాభవము చేయుటకై మృగాంకావళీ రాజ వివాహముకల్పించుట మొదలగు కార్యములవలన దేవియొక్క ప్రాగల్భ్యము, అభిమానము, ముంగోపము మొదలగు విషయములు తెలియుచున్నవి

3. ప్రశ్నము—శృంగార రసస్వరూపము వివరించి యిందు సమన్వయింపుము.

ఉత్తరము—విభావము - అనుభావము - సాత్త్వికభావము వ్యభిచారిభావము అను వానివలన రసము పుట్టును. రసోత్పాద కారణము విభావ మనఁబడును - కటాక్ష, భ్రూవిక్షేపాదులగు కార్యములను భావములు. పరగత సుఖదుఃఖ భావనచేత భావితాంతఃకరణత సత్త్వము. దానివలనఁ బుట్టునవి సాత్త్వికభావములు. స్థాయిభావమందుఁ బుట్టుచు నశించుచు నుండునని వ్యభిచారి భావములు. 1 శృంగారము, 2 హాస్యము, 3 కరుణము, 4 రౌద్రము, 5 వీరము, 6 భయానకము, 7 బీభత్సము, 8 అద్భుతము, 9 శాంతము, అని రసములు తొమ్మిదివిధములు. వీనికి వరుసగా, 1 రతి, 2 హాసము, 3 శోకము, 4 క్రోధము, 5 ఉత్సాహము, 6 భయము, 7 జుగుప్స, 8 విస్మయము, 9 శమము స్థాయిభావములు. స్థాయిభావ మనఁగా స్థిరముగా నుండునది. సజాతీయవిజాతీయ భావములచేతఁ దిరస్కృతముకాక రస నిష్పత్తిపర్యంతము ననువర్తించునది స్థాయిభావ మనఁబడును.

విభావము—ఆలంబన విభావము - ఉద్దీపన విభావము అని రెండురకములు. శృంగారరసమునకు, నాయికానాయకులు ఆలంబన విభావము. ఆలంబన గుణము, ఆలంబనచేష్ట, ఆలంబన అలంకారము, మలయానిల చంద్రాదులు అని ఉద్దీపన విభావము నాలుగువిధములు. ప్రకృతము మన నాటికయందు నాయకుఁడగు రాజునకు స్వప్నదృష్టయగు మృగాంకావళి యందలి రతి స్థాయి భావము. దేవి భయాదులవలన సంతరితము కాక చిత్రదర్శనాదులవలనఁ గ్రమ పరిపోషితమై తుదకు దేవీమూలమునఁ బరిపోషము నొందుటచేతను నితర రసములకంటెఁ బ్రధానస్థానమలంకరించుటచేతను నన్నియంకములందును వర్ణిత మగుటచేతను శృంగారరసము ప్రధాన మనుటకు సందియములేదు. అసత్యవివాహముచేత విదూషకుని బరాభవించిన పట్టునను, మేఖలను వంచించినచోటను హాస్యరసము, నాలుగవ యంకమునందు సేనానాయకుని విజయవర్ణన సందర్భమున అద్భుత రసము, ప్రధాన రసపోషకములై యెంతయు రామణీయకమును గలిగించుచున్నవి. తక్కిన రసములుకూడ నాయా సందర్భములందు స్వల్పముగ వర్ణితములు.

4. ప్రశ్నము—విద్ధసాలభంజిక యను పేరునందలి యాంచితిని విమర్శించునది.

ఉత్తరము—"నాటికాసట్టకాదీనాం నాయికాభిర్విశేషణమ్" అను దానినిబట్టి నాటిక యొక్కయు సట్టకముయొక్కయును పేరులు నాయిక పేరుతో నుండవలయును. కావునఁ రత్నావళీ నాటికకు నందలి నాయిక పేరు పెట్టఁబడినది. కర్పూరమంజరియను సట్టకమునకుఁగూడ నట్లే నాయికపేరు పెట్టబడినది మన విద్ధసాల భంజికయందుఁగూడ నట్లే పేరుపెట్టబడి యుండవచ్చును. ముందుగా "విద్ధసాలభంజిక" అను దానిలోని యర్థము బరిశీలింపవలసియున్నది. విద్ధ + సాలభంజిక = చిత్రింపబడిన కొయ్యబొమ్మ యని దీనియర్థము. భాగురాయణుఁడ

స్ఫటికశిలా ఘటితమయిన యొక గోడను గట్టించి దానిమీద ననేక చిత్రములను చిత్రింపించెను. అందీ సాలభంజిక యొకటి స్ఫటికభిత్తిక లోపలనుండి మృగాంకావళి యీసాలభంజిక యం దుఁ బ్రతిబింబించెను. రాజది చూచి స్వప్నమందు మృగాంకా వళి తన మెడలో వైచిన హారమును నీ సాలభంజిక మెడలో వేసెను. మృగాంకావళికిని రాజునకును బరస్పర దర్శనమునకును, బరస్పర ప్రేమోపహారమునకు సాలభంజిక హేతువగుటచేతను నీ సాలభంజికా దర్శనము రాజ ప్రేమాభివృద్ధికిఁ గారణ మగు టచేతను కవి దీనికిఁ బ్రాధాన్యమిచ్చి విద్ధసాలభంజిక యని పేరు పెట్టి యుండును. ఇది నాయిక పేరు కాకున్నను నాయికగా ననుమానింపఁబడుటచేత నీ పేరు సార్థకమే యనవచ్చును.

కావుననే "కలలోఁ గానఁబడినదియు, ఉయ్యెల యెక్కి యూగినదియు, విద్ధసాలభంజికారూపమున వెలసినదియు, కం దుకకేళి సల్పినదియు, కావ్యబంధమును గల్పించినదియు, నిమ్మది తయే సుమీ?" అను విదూషక వాక్యము సుసంగతమగుచున్నది. దిఙ్నాగాచార్య కృతమయిన కుందమాల నాటమునకుకూడ నీ విధముగా పేరు పెట్టఁబడినది. కుందమాల అనుపేరు వినఁగానే యొక నాయిక యను భ్రాంతి కలుగక మానదు. కాని యట్లు కాదు. ఉత్తర రామచరిత్రమే యందును వర్ణితము. రామ పరిత్య క్తయగు సత గంగానదిని గాంచి నేను సుఖ ప్రసవనైతి నేని నీకు నిత్యము నొక కుందమాల (మల్లెపూలదండ) కానుకగా సమర్పింతునని చెప్పి యటు లొనరించెను. రాముఁడా దండను జూచి సీత బ్రతికియున్నదని తలంచెను. ఈ యంశమునకుఁ బ్రాము ఖ్యమిచ్చి కవికుందమాలయని పేరు పెట్టెను. అట్లే మన విద్ధసాల భంజిక పేరుకూడఁ దగినదే యున్నదని చెప్పవచ్చును.

౫. ప్రశ్నము—విదూషక లక్షణము చెప్పి యిందాతనికిఁగల ప్రాముఖ్యమును నిరూపింపుము.

ఉత్తరము—కథానాయకునకు నాయికను గూర్చుటకు, 1 పీఠమర్దుఁడు, 2 విటుఁడు, 3 చేటుఁడు 4 విదూషకుఁడు అను నలుగురు సహాయులుందురు. వారిలో విదూషకుఁడు ఆకారముచేతను, వేషముచేతను, మాటలచేతను నవ్వుపుట్టించువాఁడై యెప్పుడును నాయకునితో సంచరించుచు బ్రాహ్మణుఁ డయ్యును కులోచిత కర్మములు విడనాడి రాజాంతఃపుర మందే భోజనాదు లొనరించుచు స్వేచ్ఛగా సంచరించువాఁడు. శృంగార రస ప్రధానములగు రూపకములందు ముఖ్యముగా విదూషకుఁ డుండును. ప్రకృతమున నిందలి విదూషక పాత్రమునకుఁ గల యుపయోగమును విచారింతము.

ఇందలి విదూషకుని పేరు చారాయణుఁడు. ఈతఁడు రాజుతో నెప్పుడును ననుసరించుచుండుట స్పష్టము. ఈతని ప్రతి వాక్యమువలనను నవ్వుపుట్టునని చెప్పవచ్చును. విశేషించి యసత్య వివాహసందర్భమందును మేఖలా పరిరక్షణ సమయమందును నీతని హాస్య ప్రియత బాగుగఁ దెలియఁగలదు. నాయకుని హృదయమందుఁగల యభిప్రాయములను వెలిబుచ్చుటకును వినోదము నొందుటకును నీ విదూషకుఁడు బాగుగ నుపయోగించును. విరహపీడితుండయి తన్మయత్వము నొందిన నాయకున కీతఁడు ప్రకృత కార్యవిధానమును దెలుపుచుండును. మొత్తముమీఁద విదూషకుఁడు నాయకునకు నాయికానుకూలనమం దుపయోగపడ వలసిన యావశ్యకత లేకపోవుటచేత నట్టిపద్ధతి కానరాదు. కాల క్షేపమునకును, హాస్యప్రియతకును బాగుగ నుపకరించుచున్నాడు. ఇదిగాక నాయకుఁడును, దేవియును బరస్పరము వంచనము చేసికొనుటకుఁగూడ నీతఁడు సాధనమగుచున్నాఁడు, హాస్యరస స్ఫూరికిమాత్రమే యిందు విదూషకుఁడు ముఖ్యముగా నుపకరించుచున్నాఁడని చెప్పనొప్పును.

6. ప్రశ్నము—ఇందు విచక్షణ యను చేటికిఁగల ప్రాముఖ్యమును నిరూపింపుము.

ఉత్తరము—విద్ధసాలభంజికయందు విచక్షణయను నొక చేటి కలదు ఇందలి కథ యంతయు నీమె మూలముననే నెఱవేఱినదని చెప్పవచ్చును. మంత్రియగు భాగురాయణుఁడు మృగాంకావళిని దెచ్చి యంతఃపురమం దుంచెను. ఆమెను రాజు చూచినఁగాని ప్రేమకలుగదు. అందులకయి యీమె కుపాయం బులు చెప్పెను. మంత్రిచెప్పినరీతిగా నీమె జాగరూకతతో మృగాంకావళిని గోడలోని సందుత్రోవనుండి పడకటింటఁ బ్రవేశ పెట్టి యందు మహారాజుగా గామెను జూచి స్వప్నమని భ్రమ నొందునట్లు చేసెను. తరువాత మృగాంకావళిని నమ్మించి "యీ వాసభవన మందుఁ బూవిలుతుఁడు వెలసియున్నాఁడు. నీ వాతని దర్శించి నీ మెడలోని హారమును గానుకగా నిచ్చి బూజించినచో నీ కట్టి భర్త లభించునని చెప్పి యట్లు చేయించెను. మఱియు నూ యెల యెక్కి యూఁగుచున్న మృగాంకావళిని రాజునకుఁ జూపిం చెను. కేళీకైలాసములోని పటికపురాతి గోడలపయి మృగాంకా వళి రూపము నామెచేతనే వ్రాయించి రాజునకుఁ జూపించెను సారంగముల ద్వారమున స్తంభమునందుఁ బ్రవేశపెట్టి మృగాంకా వళిచేత రాజుగారు వినునట్లు పలుకులు పలికించెను. పాటలు పాడించెను. ఇంకను రాజుగుణముల నభివర్ణించి యాతనియందు నాయిక యనురక్తయగునటు లొనరించెను. విరహపీడితయగు నాయికను శీతలోపచారములచేత శాంతపఱిచి, నిసృష్టార్థదూతీ తంత్రము నడపుటకు యత్నించెను. నాయకు ననునయించుటకుఁ గొన్ని పద్యములుకూడ రచించెను. తుదకు నాయికకును నాయకు నకును సమాగమంబును గూడఁ గల్పించెను. కావున భాగురా యణ మంత్రియత్నము లీమెవలననే సఫలములగుటవలన నీమె యిందెంతయు బ్రాధాన్యమును వహించుచున్నదని చెప్పవలయును. నాయికలయొద్ద నాయక సమాగమమును గూర్చుటకు సహాయ మొనరించుటకు 1 దాసి, 2 సఖి, 3 కారువు, 4 ధాత్రేయి, 5 ప్రాతివేశిని, 6 లింగిని, 7 శిల్పిని, అనువా రుందురు విచక్షణ

సఖియగు చున్నది. రహస్య రక్షణము, కార్యదీక్ష, దూరాలోచనము, రాజభక్తి, ప్రేమము, పాండిత్యము, కవితాశక్తి, ఉపకారబుద్ధి, యుక్తివైచిత్ర్యము మొదలగు గుణములుకూడఁ గలవు. రత్నావళి నాటికలోని సుసంగతవలెను, శాకుంతలములోని యనసూయా ప్రియంవదల వలెను నీమె యెంతయు శ్లాఘ్యయు, ప్రధానయు నగుచున్నది.

7. ప్రశ్నము—నిసృష్టార్థదూతీ తంత్రమున నెట్టిదో వివరించి యిందు సమన్వయింపుము.

ఉత్తరము—నాయకుని యొక్కగాని, నాయికయొక్కగాని యనురాగమును దెలిసికొని తన బుద్ధిపాటవముచేత సమయానుకూలమగు రీతిని బ్రవర్తించి నాయికానాయకులకు సమాగమంబును గూర్చునది నిసృష్టార్థదూతి యనఁబడును. నిసృష్టః + అర్థః + యయా + సా = నిసృష్టార్థా, సాచ సా దూతీచ నిసృష్టార్థ దూతీ. ఎవతెచేత సందర్భానుకూలమగు రీతిని నర్థ కల్పనము చేయబడునో యది.

ప్రకృతమున విచక్షణయను చేటి నిసృష్టార్థదూతి యగుచున్నది. ఈమె మృగాంకావళి రాజునం దనురక్తయయినట్లు తెలిసికొనినది. రాజీమెయం దనురాగము కలిగియున్న సంగతి తెలియదు. నాయిక విరహబాధచేత మిక్కిలి కృశించుచుండెను. అపుడీ విచక్షణ నాయిక నోదార్చి నాయికావస్థను దెలుపుటకు రాజునొద్దఁ జదువుటకు "చందనకర్దమోల్లిఖితు" "......తెకతెక నుడుకు నంగముల"...అను రెండు పద్యములుకూడ రచించెను. మన్మథలేఖ వ్రాయించినదికూడ విచక్షణయే యని చెప్పవలయును. కావుననే తృతీయాంకమునందు "చెలి! మృగాంకావళీ! నా దూతీత్వము ఫలించినది" అని విచక్షణ చెప్పుకొనుట సమంజసముగా నున్నది. కాఁగా విచక్షణ సామాన్య దూతిక గాక నిసృష్టార్థ దూతి యగుటయు నామె యందలి విశేషమును దెలుపుచున్నది.

ప్ర. ౧౧. ప్ర|శ్నము—విద్ధసాలభంజికకు మూల మెద్ది? అద్దానిని రచించిన కవికాలాదికమును సంగ్రహముగఁ దెలుపునది.

ఉత్తరము—సంస్కృత భాషలోని విద్ధసాలభంజిక కిది యాంధ్రానువాదము. రాజశేఖరుఁడను ప్రాచీన కవిశిఖామణి దీనిని సంస్కృతమున రచించెను. ఈతఁడు క్రీస్తుశకము 875-925 ప్రాంతములం దుండెను. ఈతఁడు యాయావరవంశీయుఁడు. సురానందుని సంతతివాఁడు అకాలజలదకవి మునిమనుమని కొడుకు. శీలవతీదర్దురకుల పుత్రుఁడు. ఈతఁడు క్షత్రియుఁడని కొందఱును, బ్రాహ్మణుఁడని కొందఱును తలంచుచున్నారు. క్షత్రియకన్యయయిన యవంతిసుందరి యీతనిభార్య. ఈకవి పెక్కుగ్రంథములను రచించెను. కాని యిప్పుడు కొన్ని మాత్రమే లభ్యములగుచున్నవి. (1) కావ్యమీమాంస, (2) కర్పూరమంజరి, (3) విద్ధసాలభంజిక, (4) బాలరామాయణము, (5) బాలభారతము. ఇతని రూపకములలో కర్పూరమంజరి మొదటిది. ఇది ప్రాకృతభాషలో వ్రాయఁబడిన సట్టకము. ప్రవేశక విష్కంభములులేక అంకములకు బదులు నాలుగు జవనికాంతరములు కలది సట్టక మనఁబడును. ఇది యీతని భార్యయయిన యవంతి సుందరియొక్క సంతోషమునకు వ్రాయఁబడినదఁట సంస్కృత వాక్కులు పురుషులవంటివి, కఠినములు. ప్రాకృత వాక్కులు స్త్రీలవంటివి, సుకుమారములు అని యీతని యభిప్రాయము. దేశభాషలలో వ్రాయఁబడిన రూపకములలో నిదియె మొదటిది. బాలరామాయణము పదియంకముల నాటకము. ఇందు రామాయణ కథయంతయు సంగ్రహముగ వర్ణింపఁబడినది. బాలభారతములో భారతకథయంతయు వర్ణితమయి యుండును. రెండంకములు మాత్రమే ప్రస్తుతముపలభ్య మగుచున్నవి. విద్ధసాలభంజిక నాలుగంకముల నాటిక. ఇందు నాయకుఁడు కేరళభూపాలుఁడగు విద్యాధరమల్లదేవుఁడు. నాయిక లాటరాజగు చంద్రవర్మకూఁతురు మృగాంకావళి. వీరి పరిణయమిందు చక్కఁగా వర్ణిం

పెంబడలేదు. ఇందు శృంగారరసము ముఖ్యము, ప్రధానము.
"పాతుంశ్రోత్రరసాయనంచ." అను ప్రస్తావనలోని శ్లోకమే యిందులకు నిదర్శనము. ఈతఁడు మిక్కిలి శృంగారప్రియుఁడు. ఈవిషయము విద్ధసాలభంజిక ప్రారంభమందుఁ జేసిన మన్మథస్తుతి, స్త్రీస్తుతివలన విశదమగుచున్నది. రసభావ వస్తువర్ణనములందు రాజశేఖరునకు స్వతంత్రుఁడు. రాజశేఖరుఁడు తన బాలరామాయణమందు తాను భవభూతి యపరావతారమని వర్ణించుకొనియుండుటచేత నతనికి భవభూతి యందలి గౌరవము విదితము కాఁగలదు. కావుననే యీవిద్ధసాలభంజికయందు భవభూతి భావములు వాక్యములు కూడఁ గొన్ని కానవగును. రత్నావళి శాకుంతలము మొదలగువానిలోని ఛాయలుకూడ నచ్చటచ్చటఁ గొన్ని కలవు. ఈతని కావ్యమీమాంస అలంకారగ్రంథము. మొత్తముమీఁద రాజశేఖరకవి ప్రసిద్ధుఁడుని సమర్థుఁడునని చెప్పవచ్చును.

9. ప్రశ్నము— విద్ధసాలభంజికయం దితర రూపముల పోలికలున్నచోఁ జూపుము.

ఉత్తరము— ఈ నాటిక శ్రీహర్షకృత మయిన రత్నావళికి నకలనవచ్చును. అందు యౌగంధరాయణుఁడను మంత్రి సిద్ధాదేశవిశ్వాసమువలన రత్నావళిని వత్సరాజునకుఁ బెండ్లిచేయుటకు యత్నించి కృతకృత్యుఁడయ్యెను. ఇందు భాగురాయణుఁడు మృగాంకావళిని విద్యాధరమల్లదేవునకుఁ బెండ్లిచేయుటకు సంకల్పించి కృతార్థుడయ్యెను. యౌగంధరాయణుని ప్రయత్నములు భాగురాయణుప్రయత్నములు సమానములు. వత్సరాజు పెద్దభార్యయగు వాసవదత్త రత్నావళితో రాజు కలియకుండుటకనేక విఘ్నములు కల్పించి తుదకుఁ దప్పనిసరిగా రాజునకు పెండ్లిఁ జేసెను. ఇందు దేవి మృగాంకావళి స్త్రీయాదనియు, పురుషుఁడనియు నభిప్రాయ ముండుటవలన నాయికానాయక సమాగమంబునకు విఘ్నము లాపాదింపలేదు. ఎందుకు పరిహాసమునకు నాయికా

యంశమే విలక్షణముగానున్నది. రత్నావళియందు విదూషకుఁడు నాయికానాయక సమాగమంబునకుఁ జాల నుపకరించియున్నాఁడు ఇందటులులేదు. తుదకు నాయకునకు సర్వసర్వంసహాధిపత్యము సిద్ధించుట రెంటను సమానము. వేయేల, సర్వవిషయము లందును విద్ధసాలభంజిక రత్నావళికి నకలనవచ్చును. కాని రత్నావళియే సర్వవిషయములందును దీనికంటె నుత్తమమయినదని నాయూహ. ఇందలి కల్పనములు నీరసములుగను, గ్రామ్యములుగనుగాననగును. రత్నావళిలోని ప్రతికల్పనము మిగుల రంజకమని చెప్పవచ్చును కొందఱికివియే యుక్తములుగఁ దోఁపవచ్చును 'భిన్నరుచిర్హిలోకః' ఇఁక భావానసరణములు చూతము.

(విద్ధ) ఆ నా నేత్రామృతవర్తి యెక్కడ - (ఉత్తర) ఇయ మమృతవర్తిర్నయనయోః (ఈమె నేత్రములకమృతవర్తి) (విద్ధ) మాయత్తమామలు మమ్ముఁ దలతురా ? మాయత్త హారలతా దేవికిఁ గుశలమా? (ఉత్తర) (విద్ధ) "సిరుల నొసఁగు దొసఁగు లడచు- (1 అం - ౭ - ప) (ఉత్తర)" కామాన్ సూతే విప్రకర్ష త్యలక్ష్మీమ్... ..ధేనుం ధీరాః సూనృతాం వాచ మాహుః.

ఇట్లే మఱికొన్నికూడఁ గాననగును. పరిశీలించునది.

10. ప్రశ్నము—విష్కంభ ప్రవేశకాదుల స్వరూపము నిరూపించి మీనాటికయందు సమన్వయింపుము.

ఉత్తరము—రూపకములలోని కథ కొంత సరసమయినది. కొంత నీరసమయినది యుండును. సరసమగు కథను అంకముల మూలమున రంగస్థలమందుఁ బ్రదర్శింతురు. నీరసకథాభాగ మును, 1 విష్కంభము, 2 చూళిక, 3 అంకాస్యము, 4 అంకావ తారము, 5 ప్రవేశకము అను నైదుపద్ధతులతో సూచింతురు. అందు

విష్కంభము — వృత్తవర్తిష్యమాణకథాంగములను మధ్యమ పాత్రములచేఁ జెప్పించుట. విద్ధసాలభంజికయందు ప్రథమాంక ప్రారంభమందు భాగురాయణ శిష్యుండగు హరదాసుఁడు మధ్యమపాత్ర. ఈలఁడు భాగురాయణుఁడు. లాటపతి కూఁతురగు మృగాంకావళిని మిషతోఁ దెచ్చుట, శయనాగారము నిర్మించుట, మొదలగు జరిగిన కథను, మహారాజుగారు ప్రభాతమందె మేలుకొనియున్నారనియు, రత్నస్తంభాది నిర్మాతలకు ధనమిప్పించుట యను జరుగఁబోవు కథను జెప్పుటవల్ల నిది విష్కంభమగుచున్నది రాజపాత్ర ప్రవేశముకూడ దీనివలన సూచితము.

2. చూలిక — తెరలోనుండి యర్థము సూచించుట. విద్ధసాలభంజికయందు తెరలో అని యెగ్గు పెచ్చుట నుండునో యదియంతయు చూలిక కుదాహరణము.

ప్రవేశకము — నీచపాత్రములచేత భూతభవిష్యద్ వృత్తాంతములు తెలియఁజేయుట ఇది మొదటియంకమునకు మొదట నుండరాదు. విష్కంభము మొదటనుండవలయును.

ద్వితీయాంక ప్రారంభమందు నిది కలదు. కురంగిక, తరంగిక యను చేటికలు నీచపాత్రములు. రాజు కువలయమాలను బ్రేమించుట, దేవి సపత్నీమాత్సర్యము తొలఁగించుకొనుటకు కువలయమాలను మృగాంకవర్మకు బెండ్లిచేయ యత్నించుట, మొదలగు భూతకథయు, అసత్యపుఁ బెండ్లి నెపమున చారాయణుని వంచింపఁబోవుట అను భవిష్యత్కథయు వీరిచేత సూచితములు—కావున నిది ప్రవేశకము. మఱియును తృతీయాంకము మొదట సులక్షణ, విచక్షణ, యను చేటికలు నీచపాత్రములు. ఇందు భాగురాయణ ప్రేరితయయి విచక్షణ మృగాంకావళిని రాజునకుఁ జూపించుట, రాజీమెయం దనురక్తుఁడగుట, మృగాంకావళియు రాజు విరహపీడితయగుట యను వృత్తకథయు, విదూషకునకు దేవి కావించిన పరాభవమునకుఁ బ్రతిక్రియగా మేఖ

లను మోసగింపఁబోవుట యను భవిష్యత్కథయు సూచితములు. కావున నిదియును ప్రవేశక మగుచున్నది.

చతుర్థాంక ప్రారంభమందును, విదూషక భార్యల ప్రసంగ మందును ప్రవేశకము కలదు. అందు చంద్రవర్మగారి సందేశము చొప్పున మృగాంకావళిని రాజునకుఁ బెండ్లిచేయు నెపమున రాజును దేవి పరాభవింప యత్నించుట, రా జందుల కంగీకరించుట తత్ప్రయత్నము కథితము.

N B —అంకాస్య, అంకావతారముల స్వరూపాదు లనావశ్యకములు

11. ప్రశ్నము— ప్రస్తావన స్వరూపమును వివరించి యీ నాటికయందు సమన్వయింపుము.

ఉత్తరము— పూర్వరంగ మొనర్చి సూత్రధారుఁడు నిష్క్రమించిన తరువాత మఱియొక సూత్రధారుఁడు ప్రవేశించి కథనుగాని, బీజమునుగాని, ప్రారంభమునుగాని, పాత్రమునుగాని సూచింపవలెను. మఱియు నీ సూత్రధారుఁడు చక్కని పద్యములతో సామాజికులను రంజింపఁజేసి ఋతువర్ణనము చేయవలెను. ప్రస్తావనకే స్థాపనఅనియు, ఆముఖమనియు పేరులు కలవు. దీనికి 1 కథోద్ఘాతము 2 ప్రవృత్తకము 3 ప్రయోగాతిశయము అని మూఁడంగములు కలవు. వీనిలో సూత్రధారేతి వృత్తమునకు సమమయిన వాక్యములుగాని, అర్థమునుగాని స్వీకరించి రంగస్థలమునందుఁ బాత్రము ప్రవేశించుట కథోద్ఘాత మనంబడును. ప్రస్తుతకాలవర్ణన సమాక్షిప్త పాత్రప్రవేశము ప్రవృత్తకము అదుగో, ఇదుగో అను సూత్రధార వాక్యసూచితమగు పాత్రప్రవేశము ప్రయోగాతిశయము.

విద్ధసాలభంజికయందు—నేపథ్యమందుఁ బాడబడిన పద్యములనుబట్టి వసంతర్తు వర్ణనమువలన రాజు కువలయమాలాను రక్తుఁడగుట, మృగాంకావళి వృత్తాంతము సూచిత మగుచున్నది. కావున నిది ప్రవృత్తకమని చెప్పవలయును. ఇందలి ప్రస్తావ

నాకరిమము తక్కిన రూపకములందు కంటెం గొంచెము విలక్షణ ముగా నున్నది.

సూత్రధార నటి సంభాషణముగాని, సూత్రధార మారిష సంభాషణము గాని, సూత్రధార విదూషక సంభాషణముకాని యుండవలెననియు, వారిమాటలు ప్రస్తుత కథాంశమున కను రూపముగ నుండవలెననియు నియమముకలదు. ఇందుం గేవలము సూత్రధారుండే కలండు. తెరలోని వాక్యములనుబట్టియే యిందలి కథ సూచితము. ఈ కవికి తెరలోనుండి విషయము ప్రకాశనము విశేషసంమత మయినట్లు తోంచుచున్నది. సూత్రధారుండే హరదాస వేషముతో రంగమునం బ్రవేశించుచున్నాండు కాన ప్రయోగాతిశయమనియుం జెప్పనగును. "అటయిన నేనుగూడ ......వేషము సిద్ధపఱచెదను." అను వాక్య మిందుల కుదాహరణము.

12. ప్రశ్నము—నాందీస్వరూప సమన్వయములను విశదీకరించునది.

ఉత్తరము—రూపక ప్రదర్శనమునకు ముందుగా రంగ విఘ్నోపశాంతికొఱకు నటకులుచేయు మంగళాచరణము పూర్వ రంగమనంబడును. దీనికిం బెక్కు అంగములు కలవు. అందు నాంది ప్రధానమయినది. దేవద్విజ నృపాదుల యాశీర్వచన రూపమయినది నాంది యనంబడును. దీనిచేత దేవతలు సంతోషింతురు. కాన దీనికి నాందియని పేరువచ్చినది. (నందంతి + అనయా + దేవాః + ఇతి=నాందీ) (నందీ దేవతా అస్యేతి నాందీ) యను రీతిని నందికేశ్వరుండు దేవతగాం గలది నాందియని చెప్పుదురు నాందియందు నెనిమిది పదములుకాని పండ్రెండు పదములుకాని, పదునెనిమిది పదములుకాని యుండవలయును. పద్యపాదము పదమని కొందఱును, సుబంత తిజంతములు పదమని కొందఱుసు, వాక్యము పదమని కొందఱును జెప్పుదురు. ఇందు

మూఁడు పద్యము లుండుటచేత పద్యపాదము పదమను మతము చొప్పున పండ్రెండు పదముల నాందియని చెప్పవచ్చును. ఈ నాందీ పద్యములందుఁ గథాంశము సూచితము కావలెను.

విద్ధసాలభంజికయందు శృంగారరసము ప్రధాన మగుట వలనఁ దద్రసాధిదేవతయగు మన్మథుఁడు మొదటిపద్యమున స్తుతింపఁబడి యున్నాఁడు. దీనివలన విచక్షణ చెప్పినమాటలు నమ్మి మృగాంకావళి స్ఫటికపు గోడయందుఁ బ్రతిబింబించిన రాజునుగాంచి మన్మథుండని భ్రమపడి యాతని మెడలోఁ దన మెడలోని హారమును వేయుట యను విషయము వ్యక్తమగుచున్నది. రెండవ పద్యమందు స్త్రీలు స్తుతింపఁబడిరి. దీనివలన నిందలి స్త్రీప్రాముఖ్యము, రాజుయొక్క యనేక భార్యాత్వము వ్యక్తముకాఁగలదు. మూఁడవ పద్యమందు వివాహదీక్షితయగు పార్వతి స్తుతింపఁబడినది. దీనివలనఁ గథానాయికయగు మృగాంకావళి, ఆమె దేవికి వెఱచుట, విచక్షణసహాయమున రాజును బొందుట ప్రధానప్రయోజనంబగు నాయికానాయక సమాగమము మొదలగు నంశములు సూచితములు.

13. ప్రశ్నము— ఆకాశభాషితాదుల స్వరూపమును వివరించి యీ నాటికయందు సమన్వయింపుము.

ఉత్తరము—నాట్యధర్మమును బట్టి రంగస్థలమందుఁ బ్రదర్శింపవలసిన వస్తువు మూఁడువిధములు. 1 సర్వ శ్రావ్యము-అందఱు వినదగినది. అందఱనఁగా ప్రేక్షకులు, రంగస్థలములోని పాత్రములు. 2 నియత శ్రావ్యము. నటులు కొందఱు మాత్రమే వినఁదగినది. 3 అశ్రావ్యము, రంగస్థలములోని పాత్రము లెవ్వరును వినరానిది. సర్వశ్రావ్యమునకు ప్రకాశమని యుండును. అశ్రావ్యమునకు స్వగతమని కాని, తనలో అని కాని యుండును. నియత శ్రావ్యము రెండువిధములు. 1 జనాంతికము. 2 అపవారితము. రంగస్థలమందుండు పాత్రములలో కొందఱు వినకుండ

కము చతుర్థాంకమందు విదూషకుఁడు (జనాంతికముగా) "ఈకుహా లయమాల నిన్నుఁదన తెలి యోరగంటిచూపు కోవులఁచఁదగఁ [illegible] ద్రావుచున్నట్లు చూచుచున్నది" అనువాక్యముచేత దేవి మున్నా గువారు వినకుండ రాజుతో మాట్లాడుట యిందుల కుదాహ రణము.*

ఒకనితో నింకొకరు వెనుకకుఁ దిరిగి రహస్యముగ మాట్లా డుట అపవారితము. ఇది మన నాటికయందుఁ గానరాదు. ఇది గాక ఆకాశ భాషితముకూడఁగలదు. పాత్రము లేకయే ఏమను చున్నావు? ఇటులా? అని యనుచు నెవ్వఁడో చెప్పుచున్న యం శమును వినుచున్నట్లుగా నటించుట యాకాశ భాషితము. సూత్ర ధారుఁడు (ఆకాశమందు) "చెలికాఁడా! సోమదత్తా! ఏమంటివి? ..ఆకాలజలదుని ముమ్మను మనిగుణగణమేల కొనియాడఁ బడు చుండ లేదనియా?" ఇత్యాదులిందుల కుదాహరణములు. ఆశ్రావ్యమునకుఁ బెక్కు లుదాహరణములు కలవు. తనలో అని యున్నచోటులన్నియు నిందుల కుదాహరణములే యగు చున్నవి.

14. ప్రశ్నము— ఇందలి నాయికయొక్క గుణశీలమును విమర్శింపుము.

ఉత్తరము — విద్ధసాలభంజికయందుఁ గథానాయిక నయిన మృగాంకావళి గొప్ప రాజవంశమందు జన్మించినది. సౌందర్యపయోనిధి. మృగాంకావళి యను పేరునుబట్టి యీామె యనేక చంద్రుల కాంతివంటి [illegible]తి కలదని తెలియఁచున్నది. కావుననే "పాత్రికాకాగ్రి సమీపమందుఁ బరికింపఁదోఁచు..... (1-అం-31 పద్యము) విదూ- "అవును-అది మృగాంకావళియే. ఎక్కు చంద్రునిస కింత కాంతి సంపత యుండదు." (3. అం-15

---

*ఈ సందర్భమున నింకను గలవు, గమనింపవలెను.

[illegible] వాక్యము) అను వాక్యము సంగతి సూచి
చున్నది. అనేక భార్యలు కలవాఁడయ్యు రాజు వారినెల్ల విడచి
యీమెనే కామించియుండుటయు నిందులకుఁ దార్కాణము.
ఈమెను బెండ్లియాడినవాఁడు సర్వసామ్రాజ్యాధిపతి యగునని
చెప్పుటవలన నీమెయొక్క శుభలక్షణములు వ్యక్తము కాఁగలవు.
ఈమె తన రూపమును తాను జిత్రించుకొనుటవలనఁ జిత్రకళా
నైపుణ్యము కలదనియు "అమరుఁ బరువంబు సకలాంగకముల
యందు" అను పద్యమును రచించుటవలనఁ గవితాపాటవము
కలదనియు సంధి విగ్రహసూచకమగు మన్మథలేఖ వ్రాయుట
వలన యుక్తిప్రావీణ్యము, రహస్యగోపనశక్తి కలదియనియుఁ
జెప్పవచ్చును. విచక్షణ మాటలు నమ్మి స్ఫటికభిత్తియందుఁ
బ్రతిబింబించిన రాజు మెడలో హారము వేయుటయు, విరహపీడిత
యయ్యును స్వయముగా రాజును బొందఁజాలక యుండుటయు
నీమె ముగ్ధయని తెలుపుచున్నవి. మఱియు నీమె కందుక క్రీడ
యందును, డోలారోహణాదులయందును బ్రావీణ్యము కలద
నియుఁ దెలియుచున్నది. వేయేల, యీకాంత సర్వసద్గుణరాశియై
కథానాయిక యగుట యెంతయు ముదావహము.

15 ప్రశ్నము—ఈ క్రింది పాత్రముల శీలమును జిత్రింపుము.
1. దేవి 2. భాగురాయణుఁడు.

ఉత్తరము—దేవి— ఈమె యుత్తమ క్షత్రియ వంశ
సంజాత. రాజునకుఁ బట్టమహిషి. వినోద ప్రియురాలు. భర్త
యెద్ద మిక్కిలి చనువుగలది. అభిమానవంతురాలు. మంచి
ప్రాగల్భ్యము కలది. తన మేనమామయగు చంద్రవర్మ కూఁతు
రుకు మగవేషము వేసి కుమారుఁడని చెప్పికొనుటచేత నీమె నిజ
మని నమ్మి తన యుత్సాహము తీర్చుకొనుటకై యీమెకు మరల
స్త్రీవేషము వేసి పెంచుచుండెను. రా జీమెయం దనురక్తుం డగుట
యెఱిఁగి యాతనిఁ బరాభవించుటకై విటున కాఁడువేషము వేసి

విదూషకునకుం బొట్టిచేసెను. దానికి ప్రతిక్రియగా రాజు మే-
ఖలను పరాభవింపఁగా నందులకీమె నాగ్రహాయత్తచిత్తయయ్యెను.
ఇందువలన నీమె యభిమానము ముంగోపము వ్యక్తము. మేఖలా
పరాభవమునకు ప్రతిక్రియగా రాజునకు వివాహకల్పనముచేసి
యాతని మోసపుచ్చ నెంచుట, యీమెకు భర్తయొద్దఁగల చనవు
వును సూచించును. మృగాంకావళిని మగవాఁడని నమ్మించి,
రాజును వంచింపఁబోయి తాను వంచితురాలగుట యీమె దూర
దృష్టిలేమిని సూచించుచున్నది. తాను దలంచుకొన్న కార్యము
నకు విపరీతఫలము సిద్ధించుటచేత ముందు కొంత కలఁతఁజెందెను.
చేయునది లేకపోవుటచేతఁ దుదకు మృగాంకావళిని రాజున
భార్యగా నొనరించెను కువలయమాలనుకూడ నటులే యొన
రించెను. ఇందువలన నీమె సద్భావము వ్యక్తము కాఁగలదు.
కువలయమాలయందు రాజనురక్తుఁడయినట్లు తెలిసికొని సపత్నీ
మాత్సర్యముచేత రాజున కామె యలభ్యయగునట్లు చేయుట
కీమె యత్నింపఁగా దైవసంకల్పముచేత మృగాంకావళి, కువలయ
మాల యిరువురుగూడ నీమెకు సవతులైరి. సర్వవిధములచేతను
నీమె యుత్తమురాలనుటకు సందియము లేదు.

2. భాగురాయణుఁడు— ఈతఁడు విద్యాధర మల్లదేవుని
మంత్రి. చక్కని రాజనీతి కలవాఁడు. లాటదేశాధిపతియగు
చండవర్మ కప్పము చెల్లింపవలసియుండఁగ, నద్దానిని జెల్లించు
నంతవఱకును మగవేషముతోనున్న యాతని కూఁతురును దెచ్చి
తన కోటలోనుంచెను మృగాంకావళిని బెండ్లియాడినవాఁడు
సార్వభౌముఁడగునని జ్యోతిషవేత్తలవలన నెఱిఁగి యీ మిష
చేత నామెను దెచ్చెను. రాజునకును, నీమెకును ప్రేమ కలిగించు
టకు ననేకములగు నుపాయములు చేసెను.

1. సుపర స్తంభ సంచారమగు శయనాగారమును నిర్మిం
పించెను.

2. అసిస్వాననియమ రమణీయకమగు పతినాల చవికెను రచి యింపించెను.

3. విచక్షణయను చేటిద్వారా మృగాంకావళి రూపమును స్ఫటికభిత్తికయం దామెచేతనే చిత్రింపించెను.

4. కందుకక్రీడ, డోలాకోహాశాదులు మృగాంకావళిచేత జేయించెను.

5. తన శిష్యునకు హరదాసవేషము వేసి యాతని మూలమున విచక్షణకుఁ దగిన యుపాయములను జెప్పించెను. ఇంకను ననేకములయిన యుపాయములను బన్నెను. రత్నావళీ నాటికలోని యౌగంధరాయణున కితఁడు సర్వవిధముల సమానుఁడు. కేవలము శృంగారరసాశక్తుండయి రాజు రాజ్యభారమంతయు నతనియందే యుంచుట, యా రాజకీయములను చక్కఁగ నిర్వర్తించుట, యీతని నీతికి నిదర్శనము. సర్వసామ్రాజ్యాధిపత్యము రాజునకు వచ్చుటకుఁగూడ నీతని సామర్థ్యమే కారణమనవచ్చును. ఇట్టి సమర్థులగు మంత్రుల మూలముననేకదా రాజ్యములు సుస్థిరము లగుచున్నవి.

16. ప్రశ్నము— ఇందలి కథానాయకుని గుణశీలములను జిత్రింపుము.

ఉత్తరము—విద్ధసాలభంజికలో నాయకుఁడు విద్యాధర మల్లదేవుఁడు. ఉత్తమ క్షత్రియవంశ సంభూతుఁడు. మహాకులీన త్వాది నాయక గుణసంపన్నుఁడు. ఇతనికి త్రిలింగదేశాధీశ్వరుఁడు అను పేరు కూడఁ గలదు. ఇతఁడు కేరళదేశమును పాలించిన వాఁడు. ఈ రాజునకు "కరచుళివంగతిలకాయమానః" అను బిరుదము కూడఁ గలదు. ఈ కరచుళివంశ్యులకు హైహాయులనియుఁ బేరు కలదు. వీరు ఋక్ష వింధ్యపర్వతముల నడుమను నర్మదాతీరమున మాహిష్మతీపురమును రాజధానిగాఁ జేసికొని పాలించిరి ఈతఁడు కేవలము శృంగారప్రియుఁడు. కావుననే మగధాధిపతి కూఁతురు అనంగలేఖ, మాళవరాజ తనూజ రత్నా

వళి, పాంచాల రాజపుత్రి పిలాసవతి, అవంతీశ్వరసుత కేళిమతి, జాలంధరేశ్వర కుమారి లీలావతి, కేరళరాజతనయ పత్రలేఖ, మొదలగు పెక్కుమంది భార్య లున్నను పట్టమహిషి యున్ననను దవివితీఅక కువలయమాలను గామించుట మృగాంకలేఖను బేర్కొ మించి యామెకై పరితపించుట కలిగినది. ఇట్లు నాయికాంరా, సక్తుండయ్యును పెద్దభార్యయగు దేవియందు మాత్రము సంపూర్ణానురాగము కలవాఁడయి యామెకుఁ గోపమురాకుండ నామె యిష్టానుసారముగానే ప్రవర్తించు చుండువాఁడు. ఇందువలన నీతఁ డందఱు నాయికలయందును సమానప్రేమ గలవాఁడగుట వలన దక్షిణనాయకుఁ డనవచ్చును. ఎత్తునకుఁ బయియెత్తువేసి కార్యము నాగించుకొనుటయం దీతఁడు సమర్థుఁడు. కావుననే విదూషక పరాభవంబునకుఁ బ్రతిక్రియగా మేఖలాపరాభవంబును గల్పించెను దేవికి రహస్యముగ విప్రియమొనర్చుటవలన నొక ప్పుడీతఁడు ధృష్టుఁడుకూడ నగుచున్నాడు. ఈతఁడు సచివాయత్త సిద్ధియగుటవలనఁ బరాక్రమాది గుణవిశేషములు వర్ణిత ములగుట కవకాశము లేకపోయెను. ఈతనిఁజూచి మృగాం కావళి మన్మథుఁడని భ్రమపడుట యీతని సౌందర్యమునకు దార్ష్టాణము. మృగాంకావళి రచించిన మన్మథలేఖలోని గూఢభావంబును గనిపెట్టుటవలన నీతని వైదగ్ధ్యము విదితము. ఇంకను బాండిత్యా మలుకూడ నాయా సందర్భములందుఁ దెలియగలవు. కామకళా కౌశలమునందీతఁ డద్వితీయుఁడని చెప్పవచ్చును. ఇట్టి సద్గుణ సంపన్నుండగు నీతఁడు ప్రధాననాయకుఁ డగుటవలన నీ నాటిక యెంతయుఁ బ్రశంసనీయ మగుచున్నది.

17. ప్రశ్నము— "విద్ధసాలభంజికలోని వస్తూపక్షేపము పాడఁబడుచున్నది" పై పాటలవలన నెట్లు వస్తూపక్షేపము తెలి యుచున్నదో వివరింపుము.

ఉత్తరము—తెరలోపలనుండి రెండు ఉత్సాహావృత్తములు పాడఁబడినవి. అందు వసంతఋతువున కంగముగా భృంగవృత్తాం

యము వర్తిలెను. తుమ్మెద నీరసమయిన మల్లెతీగెయందంతకు పూర్వము తాను బొందిన మకరందాస్వాద సుఖముం దలంచు కొని యెట్లు విడతునాయని సందేహించుచుండియును మకరంద రసనిర్భరయయిన చూత లతయందు వసించుచు మిక్కిలి సుఖము నొందుచుండెనని యీ పద్యములభావము. దీనివలన విద్యాధర మల్లదేవుఁడు పెద్దభార్యయగు దేవియందుఁ జిరకాలమునుండియు శృంగార రసానుభవమునుగాంచి నూతన ప్రియత్వమువలన కువల యమాలను మృగాంకావళిని ప్రేమించి వారలను బొందుటకు దేవివలన భయశంకలను, దేవికి కోపమురాకుండునట్లు ప్రవర్తిం చుచు నామెయనుగీకారమును ననుసరించియే మృగాంకావళీ కువ లయమాలలను బొందుటయు ననునిందలి కథాభాగ మంతయు నిందు ధ్వనితమగుచున్నందున నిట్లు చెప్పబడినది.

18. ప్రశ్నము — కథాభాగంబునకు రామణీయకమును గలిగించు రెండు మూడు కల్పనములను బేర్కొని వానివలనఁ గలుగు ప్రయోజనంబును విశదీకరించునది

ఉత్తరము—విద్ధసాలభంజికయందుఁ గథకు వన్నెదెచ్చు కల్పనములు కొన్నిగలవు. వానిలో 1 చారాయణుని వివాహ కల్పనము. 2 చిత్రికళా కౌశలము. 3 మేఖలా పరాభవవృత్తాం తము ముఖ్యమయినవి.

1. లాటేశ్వరుండగు చంద్రవర్మ కూతురు మృగాంకావళి కుమారుండని యామె తండ్రి వ్యవహరించుకొనుటచేత బాహ్య వేషమునుబట్టి దేవికూడ నిక్కముగా మగవాఁడనియే నమ్మెను. కాని, యాఁడువేషము వేసి తన చెలికత్తెలతోఁ బాటు చూచు కొనుచుండెను. రాజు తెలియక యామెయం దనురక్తుఁడయ్యె నని యెంచి దేవి యాతనిఁ బరిభవించుటకు చారాయణుని కసత్య వివాహము కల్పించెను ఈ విషయము "అయ్యా! చారా యణా! నేను బంధులుఁడను దేవిగారి సేవకుఁడను, నన్నుఁ బెండ్లా డెదవేమి? పురుషుడు పురుషుని, స్త్రీ స్త్రీని బెండ్లాడు వైపరీత్యము

ద్వీపాంతరములయందును వినలేదు" అను చేటుని వాక్యము వలన విదితమగుచున్నది. దీనివలన శృంగారము బాగుగా బోషితమగుచున్నది. మఱియుఁ గథయం దొకానొక హాస్య ప్రాయమగు చమత్కారముకూడఁ గలుగుచున్నది. దీనికిఁ బ్రతిక్రియగానే మేఖలా పరాభవ వృత్తాంతము కల్పితము. దానివలన దేవీ ప్రయత్నములు నిష్ఫలములగుట, రాజు విజయము నొందుట మొదలగు విషయములు విదితములు. ఈ కల్పనాద్వయము వలనను నాటికి యొక్క శృంగార ప్రాయత బాగుగఁ బోషింపఁ బడుచున్నది. చిత్రకళా కౌశలమును గూర్చి విచారింతము. మంత్రి భాగురాయణుఁడు రాజునకు మృగాంకావళి యందుఁ బ్రేమ యుదయించుటకై స్ఫటిక శిలాభిత్తిక యందీ చిత్రరచన చేయించెను. ఇందు రాజు నాయికనుజూచి విశేషానురక్తుఁడగుట సంభవించినది. కావున నీ కల్పన మావశ్యకమనవచ్చును. ఇట్లే మఱికొన్నింటి ప్రయోజనంబు కూడ నూహించునది.

19. ప్రశ్నము— విద్ధసాలభంజి కాంధ్రీకరణ విషయమున మీ యభిప్రాయము తెలుపునది.

ఉత్తరము—దీనిని సుప్రసిద్ధులగు జనమంచి వెంకటరామ శాస్త్రిగారు మూలములోని భావములు చెడకుండఁ జక్కని భాషతో మృదుమధురముగ నాంధ్రీకరించియున్నారు. వీరు మనోరమ యను పత్రిక నొకదానిని స్థాపించి దానియం దనేక గ్రంథములు ప్రకటించియున్నారు. ప్రాచీనకవుల పోకడలు చాలఁగలవు. మహాక్కర మొదలగు పద్యావిశేషములుకూడ రచించుటవలన వీరికిఁ గవితయందుఁ జాల ప్రావీణ్యము కలదని తెలియుచున్నది. రాజశేఖర కవి కృతికిఁ దగినట్లు వీరి యాంధ్రీకరణ మున్నదని చెప్పవచ్చును. సందర్భోచితమగు భాషయు, రసోచితమగు రచనయుఁగల్గి యెంతయు సహృదయరంజకముగ నున్నది. అచ్చటచ్చటఁ గొన్ని రేఫశకటరేఫమైత్రి మొదలగు

లక్షణవిరోధము లున్నను మొత్తముమీఁద నిర్దుష్ట మయినదనియే చెప్పనొప్పును.

20 ప్రశ్నము—బంధులు లన నెవరు ? వివరింపుము.

ఉత్తరము—"పరగృహలలితాః పరాన్న పుష్టాః । పరపురుషైః జనితాః పరాంగనాసు । పరధననిరతాః గుణేష్వవాచ్యాః గజకలభా ఇవబంధులా లలామః॥ అను శ్లోకము చొప్పున పరుల యిండ్లయందు వసించుచుఁ బరులయన్నముఁదిని బ్రదుకుచుండువారును పరస్త్రీలయందుఁ బరపురుషులచేఁత బుట్టింపఁబడినవారును బరధనాశక్తులును, దుర్గుణసంపన్నులు నయి యేనుఁగుపిల్లలవలె స్వేచ్ఛగా సంచరించువారు బంధులు లనఁబడుదురు.

(విద్ధసాలభంజికా ద్వితీయాంకమందు బంధులుఁడగు చేటునకే స్త్రీవేషము వేసి విదూషకుని పరిభవించినది. ఇట్టివాఁడు కనుకనే యిందులకు సిద్ధపడెను.)

21. ప్రశ్నము— "లేఖమాత్రమే కాదు, మన్మథసంబంధమయిన సంధి విగ్రహ వ్యవహారముకూడ నున్నది" ఇందలి సంధి విగ్రహ వ్యవహార మెట్టిదో వివరింపుము?

ఉత్తరము— మృగాంకావళి రాజునం దనురక్తయయి యాతని కొక మన్మథలేఖ వ్రాసెను. అందు "అమరు బరువంబు సకలాంగకములయందు..... " అను పద్యము వ్రాయఁబడినది. మఱియును లేఁత తాటియాకుమీఁద చందనాంకితములగు స్తనములను ముద్రించి తామరతూటి దారముచేఁ గట్టి యా లేఖను రాజునొద్దకుఁ బంపఁ దలఁచెను. లేఖయం దేమియు వ్రాయలేదు. రహస్యము బయలుపడునేమో యని యట్లు వ్రాయలేదు. సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధము, సమాశ్రయము అను నివి షడ్గుణములు. రాజకీయములం దివి యుపయోగింపఁబడును. అట్లే రహస్యగోపనమున కిట్టి పద్ధతి యాశ్రయింపఁబడినది. లేఁత తాటియాకువలన నాయిక శరీరమార్దవము

వ్యక్తము. నమస్కారముకొఱకై ముద్ర వేయబడినది. స్తనముల జందనముపూయుట తామరతూటి దారముతోఁ గట్టుట ఈ పీనివలన నాయిక మదనపీడిత యగుట, తాపశాంతికొఱకుఁ జందన మృణాలాదు లుపయోగింపఁబడుట వ్యక్తము. సన్నఁ తామరతూడుతోఁ గట్టుటవలన విరహకృశత్వము విదితముకాఁగా, నీయది రహస్యగోపనంబు కొఱకుఁ జేయఁబడిన యనంగలేఖ యని చెప్పబడుచున్నది. గుట్టుగా భావగర్భితముగాఁ జేయఁబడు సంఘటనమే సంధివిగ్రహాది వ్యవహారమనఁబడును.

కొన్ని ప్రశ్నములు

ఈ క్రింది యంశములనుగూడ విద్యార్థులు తెలిసికొని యుండుట యావశ్యకము.

1. ఇందలి ప్రకరణవాక్యములను సందర్భ సమన్వయపూర్వకముగా సంగ్రహింపవలెను.

2. సంఘాచారాదులను దెలిసికొనవలెను.

3. "కర్పూరద్వీపమునుండి వచ్చిన విషవైద్యుని ప్రభావము వలన మాధవీలతామండపము బాగుగాఁ బూయుట." దీనివలన గథకుగల యుపయోగంబును దెలిసికొనవలెను.

4. "ప్రేమఁ గాముకుల్ నూతనప్రియులుగారె" ఈ యంశము నాయకునియం దెంతవఱకు సమన్వయించునో పరిశీలింపవలెను.

5. అశోకదోహదాలు— హారచూడాభరణాలు. ఇందలి భావమును దెలిసికొనుడు.

(సమా)—అకాలమునందుఁ జెట్లు పూయుటకు గొన్ని దోహదములు (యెరువులు) గ్రంథములందుఁ జెప్పఁబడినవి. ఇందు అశోకవృక్షమునకు కాలితన్నులు దోహదము-ఈశ్వరుఁడు తన శిరంబున నర్ధచంద్రు నాభరణముగా నుంచుకొనెను. కావున అర్ధచంద్రప్రయోగాలన్నమాట—కాఁగా కాలితన్నులు, మెడఁ బెట్టి గెంటుటలు, అని యర్థము లభ్యమగుచున్నది.

౭౯. వృక్షదోహదములను దెలుపు శ్లోకమున కర్థము తెలిసి కొనుఁడు.

శ్లో॥ స్త్రీణాం స్పర్శాత్ ప్రియంగుః వికసతి వకుళః సీధుగండూషసేవాత్ । పాదాఘాతా దశోకః తిలకకురవకౌ వీక్షణాలింగనాభ్యామ్మందారో నర్మవాక్యాత్ పటు మృదుహసనాత్ చంపకో వక్త్రవాతాత్ । చూతో గీతాత్ నమేరుః వికసతి చ పురో నర్తనాత్కర్ణికారః.

N. B.— ఈ దోహదప్రక్రియ యిపుడు పనికిరాదు